శ్రీవారికి డాక్టరు రంగా [illegible] గారికి
[illegible]
[illegible]
[illegible]

శ్రీ

అలమేలుమంగా పరిణయము

(పద్యకావ్యము)

మహాకవి

శ్రీ తూము రామచంద్రావనీపాలప్రణీతము

పరిష్కర్త

శిరోమణి ఆంధ్రవిద్వాన

కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి

తెలుఁగు పండితుఁడు.

సిటీ కళాశాల

హైదరాబాదు.

ప్రకాశకుఁడు

తూము రామకృష్ణారెడ్డి దేశముఖు

మానాజిపేట

మహబూబునగరము జి.

1949

 :: వెల రు. ౧—౦—౦




గ్రంథప్రకాశకులు:

తూము రామకృష్ణారెడ్డి దేశముఖ్;

నారాయణపేట.

తొలి పలుకు



ఈగ్రంథమును రచించినమహాకవి మహబూబునగరమండలములోని మానాజీపేటరాజులలో మేటి. ఇతఁడు సంస్కృతాంధ్రపాథోధిం దఱచి యీ కావ్యామృతమును వెలువఱిచెను. ఈకావ్యముఁ జదువఁ జదువ సహృదయులకుఁ బరమాహ్లాదము జనించును. ఈ కృతిదర్పణమునఁ గవీంద్రునిపాండితీరసజ్ఞతలు గోచరించును.

ఈతఁడు తూమువంశసంజాతుఁడు హ్మేపాలసగోత్రుఁడు. ఈ వంశములోని రాజులు యోగులు, శ్రుతివిద్యాపారంగతులు, పండితులై యున్నారని యిప్పటికిని బసిరగ్రామవాసులు చెప్పికొనుచుందురు. ఈ గ్రంథకర్త పండితకవీంద్రుఁడై పండితకవుల కనేకుల కాశ్రయ మిచ్చెను. ఇతఁడు శ్రీరామభక్తాగ్రేసరుఁడు. శ్రీరాముఁ డితనికిఁ గలలోఁ గాన్పించి యీ గ్రంథరచన కాజ్ఞ నిచ్చెనని కవి గ్రంథాదినిఁ జెప్పికొనినాఁడు. శ్రీరామచంద్రకరుణాకటాక్షలబ్ధకవితాధురంధరుఁడై యీతఁడు పోతనామాత్యునిఁ బోలి తనకావ్యమును శ్రీరామున కంకితమొనర్చి ధన్యుఁడయ్యెను. ఇందు లక్ష్మీవేంకటేశ్వరులప్రణయకలహము మొదలు అలమేలుమంగాపరిణయమువఱకు వర్ణింపఁబడినది. ఈగ్రంథకర్త మఱియు నీతని యక్కగారగు రామమ్మగారు భాగవతోత్తములై శ్రీరంగాదిపుణ్యక్షేత్రములు సేవించి వచ్చి తమగ్రామముకడనే యంజనగిరి యను చిన్నగుట్టపై శ్రీవెంకటేశ్వరస్వామియాలయము నిర్మించి స్వామినిఁ బ్రతిష్ఠించిరి.

ఉక్కలశ్రీరంగాచార్యులు గ్రంథకర్తకు గురువు. వారివలనే సంస్కృతాంధ్రము లభ్యసించి వారితోడ్పాటుచేసి కావ్యమును విరచించెను. కావ్యము మిగులఁ బ్రౌఢశైలిని విలసిల్లుచుఁ బ్రాచీనమహాకావ్యములను దలఁపించుచున్నది. ప్రతిపద్యము భక్తిరసభరితమై యున్నది. ఉదయాస్తమయాదివర్ణనములు చదువునపుడు కవికల్పనానైపుణి యచ్చెరువు

తెల్పును. శ్లేషాద్యలంకారములు పెక్కుతావుల గోచరించును. పండితైక భేద్యము లగుఘట్టము లిందుఁ జాల విలసిల్లినవి. వర్ణనాంశములు, కల్పనలు మనోహరములుగ నున్నవి. కవితాధార గంగాప్రవాహమువలె విరాజిల్లి యర్థపుష్టి వీడనిపదజాలముతో బంధుర మై నిరర్థకపదరహిత మై విరాజిల్లిన దీపవిత్రకావ్యము. పెద్దన, భట్టుమూర్తి, శ్రీనాథాదులపోకడ లికావ్యమునఁ బెక్కుతావుల గోచరించును.

నుచ్చునకు "చని చని కాంచె ముందట మనోరమణీరమణీయ కాంతియున్."

"కలకంఠనికరసత్కల కంఠరావముల్
కలకంఠి యొనరించు గాన మేమొ".

"స్తంబేరమస్తనంధయగండకండూతి
హరణనఖాగ్రహార్యక్షగణము"

"అలరె వసంత మంతట లతాంతశిలీముఖకుంతజాలకో
త్కలితవనాంతకాంతపరికల్పితకుంజనిశాంతకాముకీ
లలితరతాంతఘర్మసలిలప్రజసంతతవారణోజ్జ్వల
న్మలయసమీరకీరపికమాధుకరాదివిహారహృద్యమై"

"చరమసర్వంసహాధరశిఖాగ్రంబునఁ
బుష్పితకింశుకభూజ మనఁగ"


"ప్రాచీదిశాంగనాభాసురహస్తాబ్జ
కలితమాక్తికకందుకం బనంగ"

ఈమున్నగువర్ణనాభాగములు పరిశీలించుసహృదయులకిది ప్రౌఢబంధ మనియుఁ గల్పనాచాతురీబంధుర మనియుఁ దోఁపక మానదు. కవిత సలక్షణ మై నిర్దుష్ట మై యలరారినది.

క్రీ. శ. ౧౯వ శతాబ్ది తొలిభాగములోనివాఁడును, అసఫ్జాహీనవాబుల ప్రధానమంత్రిగాను నుండిన రాజాచందూలాల్ ఈకవి ప్రతిష్ఠించినవెంకటేశ్వరస్వామికి షహాపురము అనుగ్రామమును అగ్రహారముగా నీతనిపేర నిచ్చినట్లు భూదానపత్రము తెల్పుచున్నది. ఇది యితనికాలమున కాధారము. ఇతఁడు పరమోదారగుణోపేతుఁడు, పరయోగి, భాగవతోత్తముఁడు, పండితకవి, యని యిప్పటికిని బ్రఖ్యాతి గలదు.

ఈకవికి మనుమఁడు శ్రీరామచంద్రా రెడ్డి తనకు సంతతి లేనందున గ్రంథకర్తసోదరునిసంతతిలోనివాఁ డగు శ్రీరామకృష్ణా రెడ్డిని దత్తపుత్రునిగా స్వీకరించి తనరాజ్యమున కధిపతిగాఁ జేసెను. ఈదత్తపుత్రుఁ డీగ్రంథమునకుఁ బ్రకాశకుఁడు.

గ్రంథకర్త వంశవృక్షము




- అయ్యపురెడ్డి - భార్య - జానమ్మ
  - వెంకటరాయఁడు
  - బచ్చన్న - భార్య - నాంచారమ్మ
    - పెదరామరెడ్డి
    - చినరామరెడ్డి — (వెదిరె హనుమంతరెడ్డి పాపమ్మల కూఁతురుగు) భార్య - సంజమ్మ
      - రామమ్మ (ఈమె యాలయ గోపురనిర్మాణము చేయించెను)
      - రామనృపతి
        - వెంకటరెడ్డి
          - వెంకటనరసింహారెడ్డి
            - రామారెడ్డి
              - రంగారెడ్డి
              - వెంకటనరసింహారెడ్డి
            - లక్ష్మీనరసింహారెడ్డి
              - వెంకటరామరెడ్డి (మామిడిపల్లెగ్రామము)
                - రామకృష్ణారెడ్డి (దత్తు) (గ్రంథప్రకాశకుఁడు)
      - రామచంద్రారెడ్డి (గ్రంథకర్త)
        - పరశురామరెడ్డి
          - రామచంద్రారెడ్డి
            - రామకృష్ణారెడ్డి (గ్రంథప్రకాశకుఁడు)
    - సింగనృపతి

ఈపవిత్రమహాకావ్యమును శ్రీరామకృష్ణారెడ్డిగారు నాకడకుఁ దెచ్చి దీనిని సవరించి యచ్చు వేయింపుఁడని నన్ను గోరిరి. ఈగ్రంథ మామూలాగ్రము తాళపత్రములలో వ్రాయఁబడి యుండెను. అచ్చటచ్చటఁ దాళపత్రములు శిథిలములై యుండెను. వ్రాతలోఁ గూడఁ జాల తప్పులుండెను. అస్ఫుటములైన యక్షరములతోఁ గూడినయీ కావ్యమును జాగ్రత్తతోఁ బరిశీలించి పరిష్కరించి ముద్రణమున కిచ్చితిని. తెలంగాణములో నొకశతాబ్దికిఁ బూర్వ మవతరించిన యీ యుత్కృష్ట కావ్యమును బ్రకటింపఁ జేసి శ్రీరామకృష్ణారెడ్డిగారు తమపూర్వుల కీర్తిని దేశగౌరవమును బ్రకటించిన ధన్యజీవులు. ఆంధ్రులకృతజ్ఞతకుఁ బాత్రులు.

చ॥ కవికులతల్లజుండు తెలంగాణము నేలినరామచంద్రభూ
ధవుఁ డసమానమోక్షఫలదం బగుకావ్యపుపంట నిచ్చె; ద
త్ప్రవిమలభాగధేయము నపారముగా నిఖిలాంధ్రలోక స
త్కవులకు బంచినట్టిసముదారునిపున్నెము నెన్న శక్యమే?

—కప్పగంతుల లక్ష్మణశాస్త్రి.



ఓమ్

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాస్తుతి.

శా॥ శ్రీమద్భూమితనూభవాకుచలసత్సిందూరపంకాంకితో
ద్దామస్ఫీతభుజాంతరుండు, రవిసంతానాబ్ధిరాకాసుధా
ధాముం, డుజ్జ్వలసుందరుండు, నతభక్తవ్రాతమందారుఁ, డా
రామస్వామ్యధిపుం డస్మదీప్సితములన్ రంజిల్లఁగా నీవుతన్. ౧.

చ॥ తనకు విభుండు రాముఁ డనుధాతృవుఁ బోటు నిజం బటంచు నా
యనఘునిదోఃప్రతాపము దిగంతములన్ వెలయించుకోర్కెచేఁ
గనకమహీధ్రచాపఘనకార్ముకభంగ మొనర్చెఁ జాలు రా
ట్తనయ వరింతు నం చనిన ధాత్రిజనీకన్య మమ్ముఁ బ్రోవుతన్. ౨.

ఉ॥ అన్న దశాననుఁ గూల్చిటు సై జనకాజ్ఞ నెపంబుఁ జేసి యా
త్మోన్నతిఁ గాన కేగునపు డుజ్జ్వలపాదుకలాశ్రయించి తా
మన్నతతో సపర్యలు సనందనవృత్తినిఁ జేయుచున్న శాం
తు న్నతభక్తరక్షణవిధున్ భరతు న్నిరతంబుఁ గొల్చెదన్. ౩.

శా॥ శ్రీరామానుజమండలాంచితకరశ్రీశాలిఁ, గీర్తిచ్ఛటా
స్ఫారోదంచితలక్షణున్, దరణిపంక్తిప్రదిసిరాట్ప్రభిన్,
శ్రీరామానుజమండలాశ్రయలసచ్ఛృంగారగాత్రోజ్జ్వలున్,
శ్రీరామానుజుఁ దైవలక్ష్మణు నే సేవింతు నశ్రాంతమున్. ౪.

మ॥ లవణోదగ్రమహోగ్రవిగ్రహనిరమ్లానాటవీవిస్ఫుర
ద్దవవైశ్వానరసన్నిభుండు, నతసంతానైకసంతానభూ
భవసంకాశుఁడు, రామచంద్రపదసద్భక్తిప్రమోదాంతరం
గవిలాసుం డగులక్ష్మణావరజు సుజ్ఞానాంబుధిన్ గొల్చెదన్.

సీ॥ కనుఱెప్ప వేసినంతనె కంధి లంఘించి,
నిన్ను గాంచి సువార్త విన్నవించె;
ఘనబలాఢ్యత్వసంకలితుఁ డౌసుగ్రీవు
తోడ సఖ్యము నొనఁగూడఁ జేసెఁ;
బాకాభియాతిజిద్భీకరశక్తిపీ
డితుఁ డైనతమ్ముని బ్రతుకఁ జేసె,
సాంపరాయోదగ్రశర్వరీచరకోటిఁ
బెనుముష్టికోటులఁ బీఁచ మణఁచె;

తే॥గీ॥ ననుచు శ్రీరామభూమీంద్రుఁ డవనిజాత
తోడఁ జెప్పఁగ వినుచు సంతోషి యైన
యమితమతిమంతు, ఘనశాంతు, నతికృతాంతు,
నమలగుణవంతు, హనుమంతు నభినుతింతు.

కం॥ సుగ్రీవుఁడు, దళితారిచ
యాగ్రీవుఁడు, రావణాదియాతార్భ్యకృద్ధ్వా
సగ్రీవుఁడు, శ్రీరామై
కగ్రీవుఁడు మమ్ముఁ బ్రోచుఁ గారుణ్యమునన్.

కం॥ భీషణనైరిచమూవి
ద్వేషణు, హితబంధుమిత్రబృందావన సం

తోషణుఁ, ద్రయ్యంతార్థా
న్వేషణు గుణకలితహృద్విభీషణుఁ గొలుతున్. ౮

మ॥ దురితోదగ్రనిశాటకోటితిమిరధ్వాంతోగ్రగాంభీర్యానిల
ద్వరశౌర్యోన్నతశౌర్యధుర్యుఁడు, లసద్వాలాగ్రవిక్షిప్తదు
ర్భరపాథోదచయుండు, రామపదసద్భక్తిప్రమోదుండు, సా
హరివాహిన్యధిరాజు నంగదుని నే నాసక్తితోఁ గొల్చెదన్. ౯

మ॥ ఘనసంఛన్నకుహూనిశోపమలసద్గాత్రుండు, క్ష్వేళాట్టహా
సనిశాటాధిపకామినీనికరభాస్వద్భ్రూణనిర్భేదనుం,
డినవంశార్ణవసోమరామచరణాబ్జేందిందిరప్రాయుఁ, డ
య్యనఘుప్రాభవుఁ డచ్ఛభల్లపతి మా కైశ్వర్య మిచ్చున్ గృపన్. ౧౦

మ॥ తనఫాలాక్షి బృహన్మరీచిమహితద్రాఘిష్ఠకీలాళిచే
తను భక్తవ్రజకిల్బిషౌఘమును నిర్దగ్ధంబుఁ గావించి పా
వనులన్ జేసినకీర్తిభూతికలనన్ వర్ష్మంబు వ్యాపించెనో
యన దేహద్యుతి మించుశంకరుఁడు మా కైశ్వర్య మిచ్చున్ గృపన్. ౧౧

సీ॥ ఏమాత హైమాద్రిజామాత సామేన
సామేన లియ్యకొమై సంతసించె;
నేకాంత విభునిచే నేకాంత మగుమంత్ర
మంత్రార్థసారభూమంబుఁ దెలిసె;
నేతల్లి మహితసాధ్వీతల్లజం బని
సర్వసర్వంసహాస్తవముఁ గాంచె;
నేరామ సుమనోమనోరాము శ్రీరాము
సన్నామ మేప్రొద్దు సన్నుతించె;

తే॥గీ॥ నీరదశ్యామలగుణగేయ, మృడునిజాయ,
మహితమేచకరుచికాయ, మానసహాయ,
దళితరిపుమాయ, సతతకల్పితసునికాయ,
సర్వమంగళ మాకు నైశ్వర్య మొసఁగు. ౧౨.

ఉ॥ ఎన్నఁడు లేనివింత యిది యేమొకొ శౌరికి నాభిపద్మమం
దున్నతిఁ జిన్నిబాలుఁ డొకఁ డుద్భవ మందెను, వీనిఁ జూచినన్
గన్నులపండు వయ్యె నని కాండజవాసిని గారవింపఁగా
సన్నుతి కెక్కుకర్బురపిచండునిఁ గొల్చెద నిష్టసిద్ధికై. ౧౩.

ఉ॥ నేమముతోడఁ గొల్చెద వినిర్మలవిగ్రహనిర్జితాబ్ధిరు
ట్సామజ, సామజారి, సురసాలకిసాల, విశాలచంద్రికా,
హైమనగేంద్ర, చంద్ర, శర, హార, సరీసృపరాజ, హీర వా
గ్భామను మత్కవిత్వము విభాసుర మొందఁగఁ జేయ నిత్యమున్. ౧౪.

చ॥ జనకభుజద్వయాగ్రములఁ జక్కఁగ నిల్చి తదుత్తమాంగమం
దునఁ గలవాహినీవిమలతోయములన్ దనసీడఁ గాంచి నా
యనుజును మీఁదఁ బెట్టుకొనె నవ్వ యటంచును దల్లితోడఁ జె
ప్పిన నగి బుజ్జగింపఁగను బ్రేమఁ జెలంగుగణేశుఁ గొల్చెదన్. ౧౫.

గురుస్తుతి.

ఉ॥ శ్రీమహిళేశపాదసరసీరుహభక్తుఁడు శేషయార్యుఁడున్
రామషడక్షరీమనుపరాయణధుర్యునిఁ జేసి మిక్కిలిన్,
బ్రేమఁ గవిత్వమున్ భువినిఁ బెద్దలు మెచ్చ రచింపఁ జేసె న
న్నామహనీయమూర్తికిని సంజలి మోడ్చెద నిష్టసిద్ధికై. ౧౬.

సుకవి స్తుతి.

సీ॥ రాజితాదిమకావ్యరచనావిలాసభా
సురుఁ డైనప్రాచేతసుని నుతించి,
భారతామ్నాదిపౌరాణకల్పనా
సురుచిరుఁ డైనవ్యాసునిఁ దలంచి,
వేదాంతశాస్త్రసంవేది ఘంటాంశసం
జాతు దేశికవర్యు సరసు నెంచి,
లాలితనాటకాలంకారనైపుణ్య
ఘనుఁ డైనకాళిదాసునకు మ్రొక్కి,

తే॥గీ॥ శబ్దశాసన, శ్రీనాథ, శంభుదాస,
సోమ, భాస్కర, తిక్కనసోమయాజి
ముఖ్యసుకవీశసంతానములకు మోద
మొదవ సంజలిఁ గావించి మదిఁ దలంచి, ౧౭.

కుకవి నింద.

కం॥ దుర్దమకవితానిపుణక
వ్యర్దులఁ బోడఁ గాంచి పిదపఁ బరుషరసను ద్రా
దర్దురనిభకుకవుల కల
గర్దప్రియము మదీయకావ్యము చూడన్. ౧౮.

వ. ఇట్లస్మదీయాభీష్టదేవతావందనంబును, బురాతనకవిస్తోత్రంబును, దుష్కవినిరాకరణంబునుఁ గావించి యమందానందసందోహకందళిత బంధబంధురం బగునొక్కమహాప్రబంధంబు రచియింపం బూని యేతత్కృతి

కన్యకాలలామంబునకు నర్హపురుషోత్తమాన్వేషణంబుఁ గావించి పొడఁ గానక క్షణోన్మీలితాక్షియుగళుండ నై కూర్కుఁ గని యున్నసమయంబున. ౧౯.

భగవత్సాక్షాత్కారము.

సీ॥ తనగాత్రధారాళధారాధరముచెంతఁ
దటిదంకురచ్ఛాయతరుణి మెఱయఁ;
దనభుజార్గళకల్పతరువేష్ట్యమాన స
ద్వల్లీవిధంబు కోదండ మమరఁ;
దనయుత్తమాంగమందున నగాగ్రోదయ
మహితాబ్జహితుభాతి మౌళి దనరఁ;
దనదివ్యముఖమహోత్పలవైరిఁ జంద్రికాఽఽ
వళిరీతిఁ జిఱునవ్వు గులుకు చుండ,

తే॥గీ॥ మణిగణోజ్జ్వలకేయూరమకరకుండ
లాఽఽదిభూషణభూషితుఁ డైనరాజ
ముఖ్యుఁ డొక్కఁడు వేంచేసి మోద మెసఁగ
నెదుట నిలుచుండి కృపతోడ నిట్టు లనియె. ౨౦.

కం॥ స్థిరముగ నలమేల్మంగా
పరిణయము రచించి మాకు భాసురభక్తిన్,
జరణముల సమర్పించిన
నురుతరబహుభాగ్యసుఖము లొదవును నీకున్. ౨౧.

తే॥గీ॥ అనుచు నాసతి యిచ్చినయంతలోన
ధనము దొఱకిననిఱుపేదమనుజుకరణి

నలరి సీతాసమేతుఁ డయ్యనఘుఁ డౌటఁ
దెలిసి నుతియింపఁగా నేను దలఁచి యప్పుడు. ౨౨.

దండకము.

శ్రీమత్సుధాంభోధికన్యాంశసంజాతసీతాసతీదివ్యచేతస్సరోజాతమిత్రా! మహోద్దండచండోద్యదంహఃకదంబప్రవల్లీలవిత్రా! సుమిత్రాతనూజాదిసద్భ్రాతృవాత్సల్యసౌశీల్యనిత్యాభిరామా! రమాకామినీనాథ! తారేయభల్లూకరాడంజనానందనాద్యేకకీశాధిరాజన్యసంస్తూయమానప్రతాపోజ్జ్వలద్దీర్ఘబాహార్గళాత్యంతధామా! హిమాహార్యపుత్రీవరాత్యంతనైర్మల్యజాప్యనామా! హయగ్రీవరక్షశ్చరాధ్యక్షదుర్వారకాతిస్వశారీరసంహారపాఠీనరాజాత్మవతారా! లసత్క్షీరవారాశిమగ్నస్థిరాధారణోద్ధారధౌరేయఘోల్యాధిరాజావతారా! క్షమాయోషిదక్షీణకక్షాంతచామీకరాక్షప్రహృత్తార్క్ష్యగర్వాపహారోన్నతస్తబ్ధరోమావతారా! క్షితిస్వర్గపాతాళసంవాసకృచ్చేతసత్రాసదోర్వీర్యదుర్ధర్షహైరణ్యవక్షఃకవాటచ్ఛిదాదారణంభగంభీరకుంభస్నఖవ్రాతదీప్యన్నృహర్యక్షదివ్యావతారా! స్ఫురత్స్వర్నదీజన్మఖండలాంఘ్రైకపూర్ణత్రికృతభ్రాజితోదారదానాతివిఖ్యాతవైరోచనిద్యోతమానోత్తమాంగానుషంగానురంజన్మణీమంజుమంజీరసంజాతసంరావసమ్మోహసంప్రాప్తపృథ్వీనభస్స్వర్గసంశోభిపాదాబ్జకుబ్జావతారా! సదానందవందీగృహీతోద్యదుగ్రప్రతాపప్రలస్యత్సహస్రబాహూల్లసత్కార్తవీర్యస్థిరాచ్ఛేదనాత్యంతధారాసుధారాసముత్తుంగజృంభత్కుఠారోజ్జ్వలజ్జామదగ్న్యస్వరూపావతారా! సుసౌధాంగనాసాధ్వమోహాంధదుష్టదిక్పాలవిద్రావణాక్షుద్రనిర్నిద్రఘోరాగ్రనవ్యాయుధానీకకుంతేకదంబాంబలీమహోల్లాసనోద్దామరామావతారా! స్మృతోంస్ఫోటనాతిప్రహింసాహింసాప్రశంసాంసకంసాదిదుర్వంశవంశాటవీదావకీలాలకాలాయమానానుజానూనసాహాయ్యశోలస్మహోత్తాలతాలాంకముఖ్యావతారా! త్రిపూర్వార్ధమసాధ్వీపవిత్రత్వపవి

ధ్వంసనాజస్రరాద్ధాంతబుద్ధావతారా! కలిప్రేరితాఘౌఘకర్మవ్రజోపేతదుర్మా
నుషాధీశశుష్కావళీతూలఝంఝాసమీరత్కసత్కల్కిభవ్యావతారా! మన
స్సంభవానేకకోటీభ్రమానూనలావణ్యసమ్మోహనాకారలోకైకవీరా! మ
ణిస్ఫారకోటీరకేయూరహారా! సువర్ణాద్రిధీరా! బుధాళిందమందార! శ్రీరా
మచంద్రా! మదీయాపదుర్వీధరవ్రాతదేవేంద్ర! సత్కీర్తిసాంద్రా! నమస్తే;
నమస్తే, నమస్తే; నమః. ౨౩.

కం॥ ఆచంద్రార్కస్థాయిగ
నీచంచద్గ్రంథ మెసఁగ నినకులనాథా!
ప్రాచేతసుఁ డొనరించిన
నీచరితముకరణిఁ బ్రోవు నిశ్చలకృపతోన్. ౨౪.

మ॥ అని యీరీతి నుతించినంతనె కృపాయత్తైకచిత్తంబుతో
ఘనగర్జాయితబంధురధ్వనుల నుత్కంఠుండు నై సాదరం
బున నాచంద్రదినేంద్రతారకముగా మోదంబుతో నీకృతిన్
దనరన్ బ్రోచెద నంచుఁ బల్కి యతఁ డంతర్ధానుఁ డై నంతటన్. ౨౫.

వ॥ జాగరూకుండ నై లేచి నిలుచుండి యమందానందబాష్పాం
బుధారాసందోహదిగ్ధగాత్రుండ నై మదీయాప్తవిద్వద్బృందంబునను నేత
త్స్వప్నప్రభావంబు వివరించిన వార లత్యంతసంతుష్టాంతరంగు లై యి
ట్లనిరి. ౨౬.

కవివంశావతరణము.

ఉ॥ నీమహనీయపూర్వకృతనిర్మలపుణ్యవిశేష మెట్టిదో?
యే మని చెప్ప వచ్చు జగదీశ్వరుఁ డారఘురాముఁ డిట్లు సం

భీమహిమ నీకుఁ గల్గె నిఁక నేమిటఁ దక్కువ? కావ్య మిప్పుడే
ప్రేమ రచింపు శ్రేయము లభించు’’న టన్నది భాగ్యమే కదా! ౨౭.

చ॥ వినుము నరేంద్రచంద్ర! మును విప్రమనుష్యులు మీకులంబునన్
ఘనతరకీర్తిసంపదలు గల్గి ధరావలయంబు నేలుచున్
వినయము మీఱ దేవగణవిప్రపదాంబుజభక్తియుక్తులై
యనితరభోగభాగ్యమహిమాఢ్యు లనంగఁ జెలంగి రిద్ధరన్. ౨౮.

తే॥గీ॥ కాన భవదీయసంతతిక్రమము నెల్ల
వినుము వినిపించెదము నీకు విష్ణుమూర్తి
నిండుదుగ్ధాబ్ధిలోనఁ బరుండి సరుల
నొసరఁ గల్పించునిచ్ఛచే నొక్కనాఁడు. ౨౯.

కం॥ తనముఖమున భూదేవుల
నను వొందఁగ భుజములందు నచలాఢ్యులన్
ఘను లగు వైశ్యుల నూరుల
నొసరన్ గల్పించి యంబుజోదరుఁ డంతన్. ౩౦.

కం॥ నారదముఖసంయమిసన
ధీరులకును సంద లాసిదివ్యాసులకు
త్సారసములయందును భా
గీరథిశూద్రుల సృజించి కృప ని ట్లనియెన్. ౩౧.

చ॥ అమితదురంతకిల్బిషగణాఢ్యు దహింపఁగఁ జాలునట్టి యీ
సుమహితజహ్నునందనికి సోదరి ప్రీతిని కాన మీకు నై
గమముఁ బఠింపకున్న ఘనఘనప్రీతి భాస్వత్తు లోకము నైన మ
ద్విమలపదాబ్జభక్తి మది విస్మృతి నొందక యుండఁగాఁ దగున్. ౩౨.

చ॥ అనుచు వచించినంతనె మహాద్భుతహర్షసముద్రమగ్నులై,
యనఘయశోధురంధరులునైరి తదుజ్జ్వలవంశసంభవుల్
మనునిభకీర్తిమంతు లసమానగుణాఢ్యులు, వారిలోనఁ బెం
పొనరఁగఁ 'దూము'వంశమున నుద్భవమందెను 'నయ్య'నాఖ్యుఁడున్. 33.

సీ॥ లోచనశ్రవణరాడ్గోచరనై చికీ
దివ్యతేజస్స్ఫూర్తి ధిక్కరించి;
రాజరాజితమహాళి రాజహంసావళీ
ప్రథితకాంతిచ్ఛటల్ పరిహసించి,
కాండభృద్గంధర్వకాండ వేదండపాం
డిమరమ్యదీప్తిపోడిమి యడంచి,
హైమనభూభృత్సార్వభౌమసౌరద్రుమ
ప్రతిభావిభూతి తిరస్కరించి,
తే॥గీ॥ కాండభాండాంతరము నిండ నిండి వెండి
కొండపై పండ గొని చంద్రమండలంబు
బెండువడఁ గీర్తి వడసె నుద్దండమహిమ,
రిపుదళనహేతి 'యయ్యపురెడ్డి'నృపతి. 34.

శా॥ ఆరాజన్యుఁడు ధాత భారతినిఁ గల్యాణంబు నొనైనటిన్
నారీరత్నము 'జానమాంబికను' విన్నాణంబుగాఁ బెండ్లియై,
ధీరోదాత్తగుణోత్తరప్రథితవిస్తీర్ణప్రభావాఢ్యులౌ
మారాజకుమారయుగ్మమును సంపన్నంబుగాంచెన్ జగన్. 35.

కం॥ ఆయిద్దరిలో 'వెంకట
రాయుఁడు' జ్యేష్ఠుం డతండు రాడ్విసుతుండై,

శ్రేయోఽభివృద్ధిఁ గాంచెను;
నాయనయనుజుండు 'బచ్చ'నాఖ్యుం డలరన్. ౩౬.

సీ॥ కువలయాధిపుఁ బోటఁ గువలయాధిపుల ను
ద్దామయశోధురంధరత మించె,
గోపాలవరుఁ బోట గోపాలవరులను
వరబుధావనవైభవమున మించె;
భూమిభృద్ఘనుఁ బోట భూమిభృద్ఘనులను
హరిభక్తిపటుధైర్యగరిమ మించె;
ధారుణీశ్వరుఁ బోట ధారుణీశ్వరులను
క్షమ సర్వమంగళాఽఽసక్తి మించె;

తే॥గీ॥ ననుచుఁ బార్థివనివహంబు వినుతి సేయ
భూమిఁ బాలించుచును మహాభోగ మందె,
రాజమాత్రుండె యీ రాజరాజమౌళి
భవ్యగుణపాళి బచ్చభూపాలమౌళి. ౩౭.

శా॥ పంచేషుప్రతిమానరూపుఁ డగునా బచ్చాచలాఽధీశుఁడున్,
నాంచారమ్మను బెండ్లి యాడి విలసన్నాగారిశౌర్యోద్ధతో
దంచద్దోర్యుగవిక్రమప్రకటవిఖ్యాతప్రభావాఽఽఢ్యులన్
గాంచెన్ గాంచనశైలధీరు లగుప్రజ్ఞావంతులన్ ముగ్గురన్. ౩౮.

తే॥గీ॥ వారియందును 'పెదరామ' ధారుణీశుఁ
"డరిధరాఽధీశ వేదండవరచయాగ్ర
హరి" య టంచును బార్థివు లభినుతింప,
వసుధఁ బాలించెఁ బురుహూతవైభవమున. ౩౯.

ఉ॥ కూరిమి ముగ్గుసంఘుఁ గడగొట్టు,ధరాసతిపుత్రిబొట్టు, బల్
ధీరతఁ బైఁడిగట్టు,మహీధీరులపాలిటితేల్పుచెట్టు,శృం
గారమునన్ రతీశుతలకట్టు,మదోద్ధతశత్రుపాళికిన్
దీటనికుక్షికుట్టు,రవితేజుఁడు 'సింగ'నృపేంద్రుఁ డొప్పెమన్. ౪౦.

క॥ మూర్తిత్రితయమునందును
నార్తత్రాణుండు నైనహరిపోలిక స
త్కీర్తిధురంధరుఁ డరిసమ
వర్తియు నగు 'చిన్నరామ' పార్థివుఁ డెసఁగున్. ౪౧.

మ॥ కదనక్షోణిని శత్రుసేనల బలాత్కారంబునన్ మూర్ధముల్
చదియన్ మోది నృపాగ్రణుల్ పొగడఁగా క్ష్మాదేవి కాహారమున్
ముద మొందంగ నొసర్చి రాజ్యము మహాపూజ్యంబుగా నేలె నె
మ్మదిలో నించుక శంక లేక నృపసన్మాన్యుండు విఖ్యాతిగన్. ౪౨.

సీ॥ ద్విజవరచక్రనీడజపంక్తిమిత్రుండు,
విద్వచ్చకోరాళిసద్విధుండు,
హితనీలకంఠసంహతిమేఘబృందంబు,
దీనబుధవ్రాతదేవసురభి,
మార్గణపికజాలమహితవసంతంబు,
శరణాగతకురంగశాద్వలంబు,
విలసదాశ్రితకీరఫలయుక్తవనపాళి,
సామంతనిర్జరసమితివజ్రి,

తే॥గీ॥ యేతదుజ్జ్వలగుణమణిజాతములకు
బరిణె యన మించె ధరణిలోఁ దరణికరణిఁ

కరుణ నిండినవరుణునిశరణ మనఁగఁ
జిన్నరామావనీపాలశేఖరుండు. ౪౩.

తే॥గీ॥ 'నెదిరె' వంశాబ్ధిపరిపూర్ణవిధుఁ డనంగ
నంగభవభంగసేవాసుసంగతుండు
నైనహనుమంతరెడ్డిభార్యావతంస
'పాపమాంబకు' 'సంజమ్మ' ప్రభవ మందె. ౪౪.

ఉ॥ ఆమెను బెండ్లి యాడె విబుధాధిపజాలము మేలుమే లనన్
'దూము'కులోజ్జ్వలప్రథితదుగ్ధఝుషధ్వజపూర్ణరుక్సుధా
ధాముఁడు చిన్నరామవసుధావరుఁ డగ్నిలిఁ బద్మసూతి వా
గ్భామను బెండ్లి యాడుగతి భాసురలీల సుకీర్తిధుర్యుఁ డై. ౪౫.

సీ॥ సకలజనంబుల నొకరీతిఁ జూచిన
జలజవాసిని కొంత సాటి వచ్చు;
మగనిశరీరంబు సగము సేయక యున్న
సర్వమంగళ కొంత సమము వచ్చు;
బహుభాషిణి యటన్నప్రఖ్యాతి లేకున్న
భారతీసతి కొంత సాటి వచ్చు;
బహునాళ్లు ధవుఁ బాసి సహస్రునిపురి నుండ
కున్నఁ బౌలోమి నీఁ డెన్న వచ్చు

తే॥గీ॥ సర్వఁసమురాలు, పతిమనోత్సాహవిహీన,
మితముగా మాట లాడును, బతినిఁ బాసి
యుండఁ జాలదు క్షణ మైన సుగుణగణావ
లంబ యా'సంజమాంబ'తుల్యలు గలా రె. ౪౬.

శా॥ ఆశాస్వాంగిపుత్త్రియందుఁ దొలిచూ లబ్జంబునన్ విస్ఫుర
చ్ఛ్రీశాస్సంభవమాత పుట్టినగతిన్ జెల్వొంద 'రామమ్మ' వి
ఖ్యాతిన్ సంభవమందె;నామెవెనుకన్ గంజారిభృత్సత్కృపా
జాతుం డయ్యెను 'రామ'భూరమణుఁ డంచత్కీర్తివిఖ్యాతుఁడై. ౮౮.

సీ॥ "తిరుమల, శ్రీరంగ" దివ్యయాత్రలఁ జేసెఁ;
దరుతటాకాదిసంతతు లొనర్చె;
నాళువారాదుల నలరి ప్రతిష్ఠించె;
నిరతాన్నదానంబుఁ బరఁగఁ జేసె;
నగ్రజన్ముల 'కగ్రహారంబు' లిప్పించెఁ;
బతిభక్తిచే మహాప్రబల యయ్యెఁ;
ద్విజకోటిచేత సద్యాజనముల్ సేయించె;
హరిపదాంబుజభక్తి నిరతి మించెఁ;

తే॥గీ॥ బొసఁగ నత్తింటికిని దాను బుట్టినింటి
కమితసత్కీర్తి ఘటియించె నర్థిలోక
కోటిమందారతరువనవాటి, యైన
భవ్యగుణవల్లి 'రామమాంబా'మతల్లి. ౮౯.

॥ తార్క్ష్యకేతనపదోత్తమపద్మములభక్తి
యుంచినాఁ; డఘలతల్ ద్రెంచినాఁడు;
"తిరుమల, శ్రీరంగ" దివ్యదేశములు సే
వించినాఁ; డసుకీర్తిఁ బెంచినాఁడు;
హితసార్వభౌమసంతతిచేత మన్ననల్
గాంచినాఁ; డహితులఁ ద్రుంచినాఁడు;

ధరణీసురులపాలిసురమహీరుహ మనన్
మించినాఁ;డుర్విఁ బాలించినాఁడు;

తే॥గీ॥ మంచిరూపునఁ బంచేషు నొంచినాఁడు;
పంచమస్వరమున గాన మంచితముగ
విష్ణుసన్నిధిఁ బాడి మెప్పించినాఁడు;
ఎంచఁ దర మా నె? 'రామ'భూమీశుమహిమ. ౪౯.

సీ॥ కర్బ్బురదానసంకలితుఁ డాతండును;
గర్బ్బురదానసంకలితుఁ డితఁడు;
రాజశేఖరనుతప్రథితుఁ డాతండును;
రాజశేఖరనుతప్రథితుఁ డితఁడు;
శివధర్మవర్ధనశీలుఁ డాతండును;
శివధర్మవర్ధనశీలుఁ డితఁడు;
సలలితలక్షణసహితుఁ డాతండును,
సలలితలక్షణసహితుఁ డితఁడు,

తే॥గీ॥ భేద మింతైనఁ గలదే? యిర్వురన్న
సరసగుణములచే సదృశతయె కాక
దాశరథి యైన 'శ్రీరాము' పేరిటనికి
రసికుఁ డైనట్టియీ'భూమి''రాము'నకును. ౫౦.

కం॥ వారిద్దఱి కనుఁజూడ నై
ధారుణిసుతవిభుసకృప సుదయుఁ డైనన్
ద్వారముచే నుతిఁ గంటిని
సారగుణోదార! 'రామచంద్ర'నరేంద్రా! ౫౧.

ఉ॥ రాముని కర్పితంబుగ విరాజితదివ్యఘనీతరంగవి
భ్రామణభావుకోచ్ఛ్రయవిభాసురవాక్కుసుమప్రబంధ మన్
దామముఁ గూర్చి భక్తిపరతంత్రమనీషుఁడ వై యొసంగుమీ
యామహితాత్ముఁ డిచ్చును మహాద్భుతసంపద లిష్టసిద్ధి గాన్. ౫౨.

వ॥ అనిన నిటలతటఘటితాంజలిపుటుండ నై యిట్లంటి. ౫౩.

ఉ॥ చిల్కకుఁ దానె మాటజిగి జిల్కఁగ నేర్పిన ముద్దుముద్దులున్
గుల్కఁగఁ జిల్క వల్కిన నగున్, విబుధోక్తిలసత్సుధాకణం
బొల్కఁగ నారగించి ముద మొప్పఁగఁ గావ్యము నేను నట్టులే
పల్కెద గారవించుఁడి యపారకృపన్ నను విద్వదగ్రణుల్! ౫౪.

కం॥ అనినన్ విని మీవంశజు
లనయం బీరీతి సాత్వికామలమతులే
కనుకన్ నీ వావిధమున
వినయము గలవాఁడ వనఘ!విరచించు కృతిన్. ౫౫.

వ॥ అని యాన తిచ్చువిద్వదూభాసురవాక్సుధాధారాపూర
పూరితపారావారోత్తుంగరంగద్గంభీరాభంగతరంగజాల విశాలడోలిక
నుయ్యెల లూగి మహానందకందళితాంతరంగుండ నై వారలకు బహు
వారంబు సాష్టాంగనమస్కారంబు లాచరించి తదనుమతిఁ బ్రోత్సాహితుండనై,
౫౬.

కృతిసహాయకస్మృతి.

కం॥ భృంగజ్యాంచితయూపా-
భంగురపాండిత్యకావ్యభాసురగంగా

భంగస్ఫుర"దుక్కుల శ్రీ
రంగాచార్య" సహాయమునను రాజితమతినై ౫౭

కృతిపతి స్తుతి.

సీ॥ శ్రీధరాకన్యకాచిత్తమానసహంస!
హంసకులాబ్ధితారాధిరాజ!
రాజరాజవిమానరాజాంతరవిహార!
హారకిరీటకేయూరభరణ!
రణధైర్యధౌరేయచణదైత్యసంహార!
హారాయితాహిహస్తాబ్జపాద!
పాదపసప్తకభేదసదోత్సార!
సారంగదనుజవిశసనదక్ష!

తే॥ గీ॥ ధీరజనచిత్తసారసోదారసూర!
సూరసందనముఖకవిస్తోత్రమహిత!
హితనృపవారితసంతతావృతనికేత!
కేతనోజ్జ్వలసాకేతజాత! రామ! ౫౮

సీ॥ కనదనర్ఘానంతకల్యాణగుణధామ!
రఘుకులాంభోనిధిరమ్యసోమ!
శరనిధిముఖనతీసన్నుతప్రియనామ!
శతకోటిజలజాప్తసదృశధామ!
చటులవిభావరీచరవాహినీభీమ!
పటుశౌర్యనిర్జితపరశురామ!
పృథుతరప్రావృట్కృపీటధరశ్యామ!
నతజనవారితదుష్కృతవిరామ!

తే॥ గీ॥ యమితసౌందర్యవిజితసహస్రకామ!
మానినీకృతపాషాణమానిభామ!
భవ్యసాకేతపురవరదివ్యధామ!
రావణోదగ్రగోత్రసుత్రామ! రామ! ౫౯

షష్ఠ్యంతములు.

కం॥ ఏతాదృశగుణఖనికిని,
వాతాశనచక్రిరాజవరతల్పునకున్,
సీతాఽఽతతచేతఃకం-
జాతామలరామనామషట్చరణునకున్, ౬౦

కం॥ పాటచ్చరఖేటకరిపు
పాటనభుజశౌర్యధుర్యపార్థివపతికిన్,
హాటకమయశాటికిని, ని
శాఽటజటాజూటసన్నుతామలధనికిన్, ౬౧

కం॥ దర్వీకరగర్వోద్ధతి
సర్వాపణశౌర్యధుర్యనిపుణౌర్వ్యునకున్,
ఔర్వాంబకగీర్వల్లభ
పూర్వామరవైరిరాజపూజితనిధికిన్, ౬౨

కం॥ భగ్నేష్వాసధ్వంసా
సర్గళబాహాఽర్గళునకు, సంఖాదనరా
డ్వ్యగ్రామితదుర్దమతర
దుర్గర్వనిరాసశౌర్యదోస్సారునకున్, ౬౩

కం॥ రామునకున్, శతరవినిభ
ధామునకున్, నీలనీరదశ్యామునకున్,
సోమస్తుతనామునకున్,
హేమాంబరకలితదేహస్నృపసోమునకున్, ౬౪

కథా ప్రారంభము.

వ॥ అంకితంబుగా నాయొనర్పం బూనిన 'యలమేలుమంగాపరిణయం' బనుమహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. ౬౫

తే॥గీ॥ శౌనకాదితాపసలోకసార్వభౌమ
రాజి యొకనాఁడు నైమిశారణ్యమునను,
సత్త్రయాగంబు సలుపుచుఁ బత్త్రిరథుని
కథలు విను వేడ్కఁ సూతు మొగంబు సూచి, ౬౬

కం॥ సూతా! మేధాజితభవ
సూతా! హరిపాదభక్తిసురుచిరచిత్తో
పేతా! పటుకిల్బిషచయ
జేతా! భగవత్కథావిశేషసమేతా!, ౬౭

మ॥ మును నీ వబ్జసుదర్శనాంచితకరాంభోజాతుచారిత్రముల్
వినిపింపన్ విని సంతసించితిమి; యీవిశ్వంభరామధ్యమం
బున నేతత్కలియందు రాజవరులన్ బుణ్యాత్ము లెవ్వారలో?
వినఁగా వేడుక యయ్యె; వారిచరితల్ విన్పింపు విఖ్యాతిగన్. ౬౮

మ॥ అనుచున్ వేఁడిన, రోమహర్షణి మహోల్లాసాంతరంగుండు నై
వినతాజధ్వజుపాదపద్మములకున్ వేమాఱు స్వాంతంబునం

దు నమస్కారము లాచరించి మునిసందోహంబులన్ జూచి తా
వినయం బొప్పఁగ వారి కిట్టు లనియెన్ విభ్రాజితప్రౌఢిమన్. ౬౯

నారదుండు కైలాసంబున కేగుట

ఉ॥ రాజితరాజవాళిసురరాజముఖామరులున్ నుతింప వి
భ్రాజితకాద్రవేయచయరాడ్వలయాంగదహారయుక్తుఁ డై
రాజతశైలమందు నగరాజసుతార్ధశరీరుఁ డై పరి
వ్రాజకలోక మెల్లఁ గొలువన్ గొలువై యట నుండు నత్తఱిన్. ౭౦.

సీ॥ తర్జనీనిర్ఘాతతంత్రీవితానసం
జాతనారాయణశబ్ద మెసఁగ,
సకలాపగాపుణ్యజలపూర్ణసౌవర్ణ
నవరత్నయుతకమండలువు సెలఁగ,
దేహావదాతదీధితిచంద్రికావళి
విస్తృతధ్వాంతంబు విరియఁ జేయ,
సలలితకాషాయశాటీస్ఫురత్కాంతి
మిహిరరత్నమునకు మెఱుఁగొసంగ,

తే॥గీ॥ వీణ వాయించుచును మహావేగముగను
గగనముననుండి వేంచేసె గరళకంఠు
కొలువుకూటంబునకు మునుల్ గొలుచు చుండ
నారదుండు రుగ్జితశరన్నారదుండు ౭౧.

కం॥ వచ్చినసంయమిఁ గనుఁగొని
మచ్చికతో శంకరుండు మంజులఫణితిన్,

వచ్చితి వెచ్చటనుండియొ
చెచ్చెర నది దెల్పు మయ్య! చిత్తం బలరన్, ౨౨.

మ॥ అనినన్, నారదుఁ డబ్జమౌళికిని సాష్టాంగప్రణామంబు లిం
పెనయన్ జేసిన గారవించి, మఱి నీ విన్నాళ్లు లెం దుండితో?
వనజాతాసన కేశవుల్ మఱియుఁ దత్పుత్రుల్ సుఖం బుండిరే?
వినిపింపం దగు విష్టపంబుల మహావింతల్ గనుంగొంటివో? ౨౩.

నారదుండు పరమేశ్వరుని స్తుతించుట

వ॥ అనిన నారదుండు, ౨౪.

కం॥ శంబరధరధర! శుంభ
చ్ఛంబరధరకరసరోజ! శశ్వత్ఖధునీ
శంబరధర! గళరుగ్జిత
శంబరధర! దృక్శుచిహతశంబరమథనా! ౨౫.

కం॥ బుధభీప్రదత్రిపురాసుర
మథనోత్సవసమయశౌర్యమండితవిలస
ద్విధిశరధిశరధిశయసా
రథిశరధినిశాతబాణరథకృతవసుధా! ౨౬

సీ॥ అలికదృగ్భవలసద్ధవ్యవాహనవిద
గ్ధాంబుజాతాస్త్ర! జోహారు నీకు;
కమలరుడ్ద్విట్స్ఫురద్రమణీయభవ్యకో
టీరసంకలిత! జోహారు నీకు;
పవనభుక్పరివృఢప్రత్యగ్రలావణ్య
హారకేయూర! జోహారు నీకు;

హిమకుభృద్వృత్రిభిత్సుమహితకన్యామ
హాసతీభర్త!జోహారు నీకు;

తే॥గీ॥ సింధురాణ్మేఖలాహారశ్వేఖరాంగ
మాబ్జభవసాగరానంతహైమచేల
రథసుత్తుంగకోదండరథ్యనిచయ
సారథీషుధిజ్యేష!జోహారు నీకు. ౭౭.

చ॥ హర!ధరరాజచాపధర! హైమధరాధరరాజనందనీ
వర!పరవీరవారహర!వారణదైత్యనివారవీరశం
బర!కరశంబరోద్భవవిభాసుర!శంబరలోచనేట్ప్రియం
కర!శరభిన్నపూస్త్రితయకర్బుర!శంకర!నిన్ను గొల్చెదన్. ౭౭.

తే॥గీ॥ అనుచు నుతియించి యిటులు నన్నడుగ నేల?
కమలభవకేశవులు నీవె కావె? దేవ!
దేవదేవేశ!శంకర!దివ్యమూర్తి!
శివ!మహాదేవ!నే నేమి చెప్పఁగలను? ౭౮.

ఉ॥ ఐన మహానుభావ!విను మబ్జభవాండము నెల్ల నీకృపన్
నేను జరించి దైత్యహారు నీరజనాభు రమేశుఁ గేశవున్
దీనశరణ్యు నిత్యు ఘనతేజునిఁ జూడ వికుంఠధామమున్
గానము సేయుచున్ జనితిఁ గాని యతం డట లేఁడు శంకరా! ౭౯.

కం॥ ఇచ్చట లేఁ డచ్యుతుఁ డని
యచ్చట నే జనుల నడుగ నంతట వా "రా
ముచ్చట యేమో!హరి తా
నెచ్చటి కేగెనొ!యెఱుంగ మే" మని రీశా! ౮౦.

సీ॥ గరుడవిష్వక్సేనకాద్రవేయాధిరా
జన్యప్రముఖభక్తజనము లెల్ల,
భార్గవీసహితుఁ డై భగవంతుఁ డెచటికో
మసలను వంచించి చనెనిదేమొ!
"యెన్నిభంగుల మిమ్ము నెడఁ బాయ" ననువాఁడు
నేఁ డేలకో విడనాడి పోయె!,
స్వామికార్యంబున నే మైన నేరంబు
గావించితిమొ! యేమికారణంబొ!,

తే॥గీ॥ లేక గజరాజువలెనె భూలోకమందు
భక్తు లెవ రైన విష్ణు నాసక్తితోడఁ
బ్రేమ రక్షింపర మ్మని పిలువఁ దడవె
పోయెఁ గాఁబోలు నని వారు పోయి రభవ! ౮౧.

వ॥ కావున వైకుంఠంబున దానవాంతకుండగు కంఠుండుండినా వార్యశౌర్యస్థైర్య ధుర్యుండగు శ్రీమన్నారాయణుండును లేఁడు గావున జలంధరాసురుచ్ఛలితదీపకళికవోలె నుదీయస్వాంతంబు చలియించుచున్న యది; తద్వృత్తాంతం బరయుటకై భవత్సన్నిధానంబున కేతెంచితి నని నారదుండు మఱియు ని ట్లనియె. ౮౨.

కం॥ "భువి హరిరూపము శివుఁడును
శివరూపము హరియు నెట సిద్ధం" బనుచున్,
వివరింప వే! శ్రుతిమాతయు
భవ! భేదము మీకుఁ గలదె! పరికింపంగన్. ౮౩.

కం॥ శంకర!నతరాక్షససుర
శంకర!సమదోగ్రసామజనిశాటవినా
శంకర!తెల్పవె!మాకుఁ
శంకరహితముగను మావశంకర!దయతోఁ. ౮౫

తే॥గీ॥ అనుచు వేఁడినసురమానివినుతి మెచ్చి
పరమశివుఁ డనె హరిమాయ లరయ వశమె.
యైన వివరింతుఁ దెలిసినయంత నీకు
సావధానుండ వై విను సంయమీంద్ర! ౮౬

పుర వర్ణనము.

ఉ॥ మానవతీపురంబు విధుమండలచుంబితగోపురంబు, శ్రీ
మానవతీలలామ కసమానము నై తగుకాపురంబు, త్వా
మానినిపాదపద్మవలమానవిభాసురనూపురం బనన్
మానవనాథపుంగవసమన్విత మై చెలు వొందు ధాత్రిలోన్ ౮౭

సీ॥ రమ్యచిరత్నసద్రత్నచిత్రీకృతో
త్తాలసాలోత్కీర్ణతారకంబు,
చంద్రశాలానటచ్చంద్రాననాగాన
వివశితగంధర్వయువతిచయము,
సౌధోపరిస్ఫురచ్ఛాతకుంభోదగ్ర
కుంభశుంభితరవిజృంభితంబు,
సద్ధ్వజాగ్రనిబద్ధశాటికోద్భవవాత
శమితామరీరతిశ్రాంతిభరము,

తే॥గీ॥ నవనిధానాఽస్పదోజ్జ్వలధనసమగుచు
ధనదువీటికి సమ మని యనఁగ వచ్చుఁ
బృథులవైభవవిహసితభిదురవాణి
దివ్యనగరంబు మానవతీపురంబు. ౫౭.

తే॥గీ॥ స్వర్ణకలధౌతమయచిత్రవప్రభిత్తి
చయముతో నొప్పునప్పు సౌధరాజి
హేమభూధరరజతనగేంద్రయుగము
పురముఁ గన వచ్చి నిల్చినట్లుండు ననఁగ. ౫౮.

అగడ్త

కం॥ అప్పురిపరిఖాఽగాధతఁ
జెప్పిన బలిచక్రవర్తి చెప్పఁగ వచ్చున్
దప్పిన గప్పన శేషుఁడు
చెప్పఁగ వలెఁ గాని యితరులు చెప్పఁగలరె నేఁ? ౫౯.

విప్రులు

కం॥ వేదోద్గాతృధనస
న్మేధాపాథోధు లచటి మేదినిసురుల్,
సాధారణు లని ధాత్రిని
సాధూత్తమ! వారి ననఁగ శక్యులు గారే? ౬౦.

రాజులు

(రాజ, సూర్య, చంద్ర, వంశముల వర్ణనము)

సీ॥ కమలాకరాఽనందకరమహాసామ్రాజ్యవిభవ
వాంఛితసంపద నొసఁగునట్టి,

భాసురానంతసత్పదవీవిహారవై
చక్షణ్యామహిమచే సంతసించి,
సలలితద్విజచక్రసన్మానితప్రభూ
తాస్తోకవిఖ్యాతి నలరుచుండి,
కీర్తిసంతానసంవర్తనభోగవి
స్ఫురణప్రభాభూతిఁ బొల్పు మీఱి,

తే॥గీ॥ రాజహంససమానవిరాజమాన
రాజహంసగణంబు తదగ్ర్యనగర
రాజమార్గంబులన్ పలరాజు లనఁగ
సంచరించుచు నుందురు సరభసమున. ౯౧.

వైశ్యులు

కం॥ దక్షత సరయక యాదిమ
భిక్షునికడ ధనము దాచఁ బెట్టుచు సతనిన్
రక్షింపు మనుచుఁ గొల్చెడు
యక్షేశునిభాగ్య మెంత!యందురు వైశ్యుల్. ౯౨.

శూద్రులు

కం॥ హలవిద్యాకౌశలదృఢ
బలభద్రవినిర్జితైకబలభద్రులు శ్రీ
లలనామణివరభక్తిన్
జెలఁగుదు రప్పీట శూద్రశేఖరు లెలమిన్. ౯౩.

రథములు

కం॥ తుంగధ్వజశాఖాపట
రంగత్పత్రములు గల్గి రథసంచయముల్
జంగమహరిచందనముల
భంగినిఁ దనరారుఁ బురి నభంగురమహిమన్. ౯౪.

గజములు.

మ॥ స్ఫురదుత్తుంగచరన్మహీధ్రనికరంబున్ బోలునున్మత్తభీ
కరశుండాలసమూహ మప్పురమునన్ గన్పట్టు, వర్షాగమో
త్కరధారాధరబంధురధ్వనుల నుద్ఘాటించునిష్యందని
ష్ఠురఘీంకారములన్ నృపారిహృదయక్షోభంబుఁ గావింపుచున్. ౯౫.

హయములు.

క॥ ఆజానేయము లరుణుని
వాజిసమూహముల, గంధవహుఁ జెక్కెడుబల్
తేజీల నపహసించు; వి
రాజితరంహమున నప్పురవతంసమునన్. ౯౬.

వీరభటులు

కం॥ భటులున్ రిపుకోటికి యమ
భటులున్ మహనీయశౌర్యబాహుబలమహో
నటులున్ జటులాస్త్రోగ్రా
ర్భటులున్ నిజరాజకార్యపటు లుద్భటులున్. ౯౭

పుష్పలావికలు.

సీ॥ అండజయాన! నీదండఁ గోరితి నన;
తగినంత వెల యిచ్చి దండఁ గొనుము?
బటువు లౌ యీపూలబంతు లెంతటి వన్న;
వలసినఁ గొల లేనివిలువ లివ్వె;
హార మిం పవుఁ, బుష్పహార మొత్తు మటన్న;
నిచ్చ గల్గినఁ బైకె మిచ్చి చూడు;
పరువ మెప్పుడు? దీని తెఱఁగుఁ దెల్పు మటన్న,
రాత్రిజామున మహారమ్య మగును,


తే॥ గీ॥ సనుచు సర్మోక్తులను బువ్వు లమ్ముచెలులు
విటమనోభేదిమన్మథోత్కటశరోరు
భారములఁ బూనుమదమత్తభద్రగజను
లనఁగ నలరుదు రవ్వీట సతులగములు. ౯౮

ఆశ్వాసాంతము.

ఉ॥ భాస్కరవంశసాగరశుభచ్ఛవిరాజివిరాజమానస
న్మస్కరిలోకసంచయసుమానసవాసనవాసనైకసో
పస్కరదేవచక్రపరిపాలనధీరసుధీరకోకసే
జస్కరకోటిభాస్కరవిశాలసుధానసుధామనుస్వరా! ౯౯

మాలిని॥ జలనిధిమదశోషా! జానకీస్వాంతతోషా!
సలలితశుచిపూషా! సంయమీంద్రైకవేషా!
విలసితనుతభాషా! విచ్యుతాశేషదోషా!
బలరిపుమణిభూషా! భవ్యపర్యంకశేషా! ౧౦౦

ఇది శ్రీమద్రామచంద్రపదారవిందమకరందరసాస్వాదన
'తూము' వంశపయఃపారావారరాకాసుధాకరరామ
క్ష్మాపాలసుపుత్రపవిత్రచరిత్రాత్రిగోత్రాంధ్ర
గీర్వాణచణరామచంద్రావనీపాలవిర
చితశ్రీమదలమేలుమంగా
పరిణయంబనుమహా
ప్రబంధంబు
నందు
ప్రథమాశ్వాసము.



ఓం

ద్వితీయాఽశ్వాసము.

కం॥ శ్రీసీతాహృదయాంబుజ
భాసురభసలోపమానభవ్యశరీరా!
వాసవముఖసురసన్నుత
దాసజనాంభోధిసోమ! దశరథరామా!

తే॥గీ॥ అవధరింపుము! యాపురి కధిపుఁ డెవ్వఁ
డనుచు వివరించె నారదమునికి భవుఁడు,
తెలియ నది మాకు వివరించు ధీసమేత!
సూత! మేధావిజితవారిజాతజాత!

కం॥ అనుచుఁ శౌనకుఁ డడిగినఁ
గనుఁగొని సూతుండు పారికాంక్షీశ్వరులతోఁ
గనకకుభృల్లోకదండుఁడు
వినిపించిన తెఱఁగు మీరు వినుఁ డని పలికెన్.

సీ॥ ఆజానుదీర్ఘబాహాఽర్గళయుగళుండు,
ముఃఖవిసర్జితశరత్పూర్ణవిధుఁడు,
వితతవిస్ఫుటలపచ్ఛతపత్రనేత్రుండు,
రమణీయకుందకోరకరదుండు,
దక్షిణాఽవర్తసుందరతరగ్రీవుండు,
హర్యక్షరాజమధ్యస్థలుండు,
సురధునీసైకతస్ఫురదురుజఘనుండు,
కందర్పతూణజంఘాద్వయుండు,

తే॥గీ॥ రాజ, నలరాజ, రతిరాజ, రాజరాజ-
తనయు, సురరాజనందనోత్కరవిరాజ
మానలావణ్యవిహాసనమహితసుంద
రాంగవిభవుండు తూమురామావనిపుఁడు, ౪

సీ॥ రాజితానంతసామ్రాజ్యభోగమువాఁడు,
ప్రద్యుమ్నభవ్యరూపంబువాఁడు,
సతతధర్మప్రౌఢి నతిశయించినవాఁడు,
బహుశాస్త్రనిపుణుఁ డై సరఁగువాఁడు,
పరదానకృతనిరంతరచింత గలవాఁడు,
లలితాభిరామాఖ్యఁ జెలఁగువాఁడు,
విలసితాశాజయకలితశౌర్యమువాఁడు,
భద్రసంతానసంపత్తివాఁడు,

తే॥గీ॥ అచ్యుతానర్ఘ్యపదభక్తి నలరువాఁడు,
రమ్యసాకేత మేలు శ్రీరాముపగిది,
దివ్యతర మైన 'మానవతీ'పురంబు
నేలుచును దూమురామభూపాలుఁ డలరు. ౫

కం॥ నీతో డాయనగాసము
నీతోడనె సమఃసు వచ్చు నిశ్చయము సుమీ!
నాతోడ నైన సమమే
నీతోడ నబద్ధ మాడ నిర్మలచరితా! ౬

శా॥ ఆరాజాగ్రణి సేయుగానమున సత్యాసంపచేతస్కుఁ డై
తారామార్గమునన్ విమానచరకాంతారత్నముల్ సొక్కి యా

రారా! గానము లిట్టు లుండ వలగా! తూకిన్నరీగానముల్
మాతా! దీనికి సంచు నెంచుదురు పల్కౌ అంత విభ్రాంతు లై. ౭

తే॥గీ॥ రామభూపాలకుఁడు సేయురాగమహిమ
శంఖనిర్గతవైణికస్వనము గనుకఁ
జిత్ర మై తోఁచె; ధరణిలో శిఖి,తురంగ, ౮
గజ, పిక, క్రౌంచ, ధే, న్వజాగణము సొక్కె.

సీ॥ కల నైనఁ బరకామినులగోష్ఠిఁ దలఁపఁడు;
గురుభక్తి నిరతంబు మఱవ కుండు;
మఱచియే నన్నృతంపుమాట నోటికి రాదు;
హితులపైఁ గోప మేయెడను లేదు;
శాత్రవుం డైనను శర ణన్న రక్షించుఁ;
బక్షపాతము లేక ప్రజలఁ బ్రోచుఁ;
బృథ్వీసురులఁ గన్న భృత్యునివలె నుండుఁ;
గరుణ గల్గినవాఁడు;కపటి గాఁడు,

తే॥గీ॥ సకలరాజాధిరాజసంస్తవ్యదివ్య
నిస్తులాస్తోకకీర్తిప్రశస్తుఁ డైన
రామపూభూపాలుసద్గుణరాజివినుతి
సలుప నెవ్వఁరివశ మయ్య! సంయమీంద్ర! ౯

కం॥ చందురునెద గందఁగ హరి
చందన మాకులపడంగ సౌరద్విపముఁ
మందగతి నొందఁ జేసెను
సుందరుఁ డగురామభూపునురుచిరయశముల్ ౧

తే॥గీ॥ భూమిఁ గోపాల నాపుణ్యపురుషవరుని
దర్శనంబు ఘటించిన నన్యతరుల
పుణ్య మింత యని గణుతించి పొగడ వశమె?
బ్రహ్మకైనను ద్విసహస్రరసను కైన ౧౧

కం॥ కృష్ణా! యని మాటాడును;
గృష్ణా! యని యెవరి నైనఁ గృపతోఁ బిలుచున్;
గృష్ణా! యని నవ్వును; హరి!
కృష్ణా! యను నుమ్మి! మదినిఁ గేవలభక్తిన్ ౧౨

కం॥ 'హరి! హరి!' యనునుచ్ఛ్వాసత్వము
మఱవఁడు కల నైనఁ గాని మానసిత్వరి! ఘూ
ఏటిమహిమను దెయంతో చెల్పును
హరి! హరి! హరి! యనుతనిభక్తి హరికే తెలియున్ ౧౩

చ॥ చిన్నతనాన నైన సరసీరుహనాభ! నమో! కృష్ణ! యనా
పన్నగరాజతల్ప! నురవైరి! శౌరి! ముకుంద! రంగ! యనుం
పిన్నజనాళి స్వామి! యని పల్కులఁ గీర్తన సేయుఁ గాని తాం
నెన్నఁడు నాడఁ బోఁడు నిరర్గళదుర్వచనంబు నారదా! ౧౪

చ॥ ప్రతిదిన మిష్టదైవంబును స్వామిపదాంబుజమున భక్తియుక్తుఁడై
యతికుతుకంబునన్ హరిపదాంబుజములన్ మదిఁ నిల్పి రాజ్యమున్
సతిసుతబంధురాజజనసంఘము నెల్ల నిరుత్సుకాత్ముఁడై
సతతము నిల్పి చూచు మునిచంద్ర! యతండు నగేంద్రమాత్రుఁడై ౧౫

వ॥ మఱియు నిత్యంబును నారాయణస్తోత్రంబును నిజపదారవిందా
రవింద ధ్యానానంద పారవశ్యంబును నుండుచు గోవిందుండు దెలిసి ప్రహ్లాదాంబరీ

షాఙ్గనశుకశౌనకవ్యాసపరాశరాద్యుదిపరమభాగవతశిఖామణులతోడ న
మానం బ్రైనయుత్తమశ్లోకుం డని యతనికిం దనదర్శనం బొసంగి యప్పర
మపవిత్రునిచేత సపర్యలు గైకొన వలయు నని మనంబున విచారించి
యున్న సమయంబున సింధురాజకన్యాలలామంబు నిజనాథుం డగుపురుషో
త్తము నుపలక్షించియి ట్లనియె. ౧౬

కం|| ఏతత్కలియుగమందున,
భూతలమున సకలజనులు పుణ్యవిహీనుల్,
పాతకు, లఘయుక్తులు నాం
జేతను లేరీతి నిన్ను జేరెద? రనఘా! ౧౭

శా|| స్వామీ! నిన్ను జనావనున్, దని జనుల్ వర్ణింతు రెల్లప్పు; డే
నామాటల్ విని సంతసింపుదుం గదా! యశ్రాంత మాత్మేశ్వరా!
నామా టెంచుక చిత్తగించి భువి నీనామంబు సార్థంబు గాం
బ్రేమన్ వారలం బ్రోవంగాం దగును గుంభిస్వామిసంరక్షకా! ౧౮

వ|| అనినన్ బురుషోత్తముం డి ట్లనియె ౧౯

కం|| బాలిక! బహుకిల్బిషజం
బాలకదంబమున మునుంగుపాపుజనులన్.
బాలింపం దగునె? విధుశా
బాలిక! యిది తెలియ వలదె? యలఘుమనీషన్ ౨౦

ఉ|| నా విని పద్మగేహిని జనార్దన! నీ విటు లాడం జెల్లునా?
దేవరచిత్త; మీజనులది క్కెంక నెవ్వరు? మీరు గాక; నా
భావముం జూత మం చిటులం బల్కెద రింతియె కాని; దీనులన్
బ్రోవక మీకు దీనజనపోషణకీర్తి యిం కెట్లు సిద్ధించున్ ౨౧

చ|| అనిన మురాంతకుండు "వికచాంబుజనేత్ర! పురాకృతంబు లీ
జనులు భుజింప కూరక యె సత్పద మెవ్విధిఁ జేర వచ్చు; నా
రనిశముఁ జేయు చుండెదరు మహాద్భుతపాపము లింక నేరి కా
ననుభవ మొందఁగా; భువి ననర్హులు రక్షణపాత్రు లౌదు రే?" ౨౨

వ|| అనిన రమాదేవి యిట్లనియె ౨౩

తే||గీ|| 'పతితపావన' బిరుదాంకవితతకీర్తి
గలుగుమహనీయమూర్తివి కమలనాథ!
పతితజనముల రక్షించి భద్రముగను
గీర్తి దక్కించు ఫణిచక్రవర్తిశయన! ౨౪

వ|| అనినరమాదేవిపలుకు లాకర్ణించి శ్రీమన్నారాయణుండు భక్తవత్స
లుండు గావున నిజభక్తుం డగురామభూపాలునకుఁ దనదర్శనం బొసంగు
టకై భూలోకంబున కరుగం దలంచి 'నన్ను బరుషవాక్యంబు లాడెద'
వని నెపంబుఁ గల్పించుకొని కోపంబున క్షీరపారావారకన్యకామణి
యగు నిందిరాదేవిముఖారవిందం బవలోకించి యిట్లనియె. ౨౫

కం|| మగువా! న న్నిటు లాడఁగ
దగవా? యిఁక నిందు నుండఁ దగ దని హరి తా
జిగిబంగరుదుప్పటిఁ జ
క్కఁగఁ దాలిచి పాన్పు డిగ్గి కడుకోపముతోన్. ౨౬

మ|| చనె వైకుంఠముఁ బాసి కేశవుఁడు చంచత్సామజాధీశ్వరా
వనకార్యార్థముఁ బోవునట్టులె, లసద్వాతూలవిభ్రాజిత
కనిరాఘాటమహావిలంబితగతిన్ గంజాక్షి కంజాతగే
హిని నాథా! నను బాసి పోవఁ దగ దం చెంతేనిఁ బ్రార్థించినన్. ౨౭

మ॥ పురిలో నెవ్వరుఁ జూడకుండ హరి సంఘ[illegible]త్రయంబు వి
స్ఫురదత్యంతదయాపరత్వమహితుం డా[illegible]నురాపంగఁ దా
ధరణీభాగమునందుఁ గల్గుజనసంతానంబులెల్ల బ్రోవంగఁ గాఁ
బరమోత్సాహమునీవుఁ బ్రోవ చనె నగ్ర[illegible]వేగంబునన్. ౨౮

చ॥ చని చని కాంచె ముందట [illegible]
ఘనతరచంద్రకాంతమణికాంతి, క[illegible]గంగ [illegible]
పెనసి నగాగ్రమందుఁ బ్రవహించెడు యున్నవిధాన నంజనం
జనగిరిరాజ మంతటను [illegible]. ౨౯

సీ॥ పటుతరోద్ధతధైర్యభర మూల్గ దిగనాడి
యాదిభిక్షునిముష్టి నణఁగ కున్న;
గలశపాథోధిలోఁ గవ్వంబువిధమునఁ
జలుమాఱుఁ దిరుగుచు వడక యున్న;
రాక్షసాధిపుచేత నక్షీణగరిమంబు
వదలక మొదలేమి కదల కున్న,
నొకపాటి విప్రాజ్ఞ నకలంకవిస్ఫుర
ద్బలము దూలుచు నేలఁ బడక యున్న;

తే॥గీ॥ నమరశైలంబు, మందరాహార్యవరాళి,
రజతశైలంబు, వింధ్యాద్రిరాజమున్న,
సాటి యన వచ్చు నంజనాచలముతోడ
ననుచు నికటంబునకు వచ్చె నచ్యుతుండు. ౩౦

తే॥గీ॥ వచ్చి యచ్చటిశృంగారవనము చెంతఁ
గాంచె విస్ఫుటకాంచనకమలషండ

మండితాభంగభంగసత్కాండపూర
భూరిపద్మాకరము దేవపూజ్యఁ జెనుట. 3౧

క॥ ఆసరసీనికటంబున
భాసురసహకార, పనస, పాటల, విలస
త్కేసరకుంజాంతమున సు
ఖాసీనుం డై తలంచె [illegible] 3౨

సీ॥ కలకంఠనికరసత్కలకంఠ గానముల్
కలకంఠి [illegible]గాన మేమొ!;
కనకపుష్ప[illegible]ద్యుతిఁ గాంచి
కనకాంగి మేని[illegible] యేమొ!;
కాదంబ[illegible] మానసముల్
[illegible] మేమొ!;
శుకకులాంగ[illegible]
[illegible] యేమొ!;

తే॥గీ॥ యంచు [illegible] కాంచి
కాంచనాంగి [illegible],
పంచబాణుని [illegible]
గించి[illegible]. 33

ఉ॥ హా రమ! [illegible]! [illegible]
నేరమొ? [illegible]
న్నారము? [illegible]
న్నారము? [illegible]! [illegible]! 3౪

కం॥ అని తన చెంతనె యొక శుక
మును గనుఁగొని వినయమునను బ్రముఖ్యఁచు శుకమా!
వనజాలయ యెం దున్నను
జని తోడ్కొని రమ్ము పొమ్ము సదమలకృపతోన్. ౩౫

కం॥ సహకారులఫలభంగము
మహిలో నొనరించువాఁడు మఱియొకరికిఁ దా
సహకారం బొనరించునె?
యహహా! నీగుణముఁ దెలియ కంటిని శుకమా! ౩౬

కం॥ మొక మెట్టు సేయ నేటికి?
శుకమా! మొకమోట లేక సూనాస్త్రునిసా
యకబాధ కోర్వఁ జాలక
యకలంకాబ్జాననం దెమ్మ టన్నందులకే! ౩౭

కం॥ ఇట నుండఁ దగదు మారుని
పటుతరబలచయము గలదు; పర్వతగుహలో
నెట నైన నుందు నని హరి
యటఁ జని శైలాధిరోహ మారంభించెన్. ౩౮

శా॥ శృంగాభంగపతజ్ఝరీతటసటచ్ఛృంగారగాంగేయరు
గ్రంగత్పత్రవిభాసురాంచలకనత్కాదంబకాదంబినీ
తుంగామ్రేడితరావసాధ్వసచలద్రోలంబఝుంకారస
త్సంగీతంబుల నాలకించుచుఁ జనెన్ సోపానమార్గంబునన్. ౩౯

సీ॥ గాత్రోల్లసద్ఘనాఘనదీప్తిఁ గాంచి బ
ర్హిసమూహముల్ పరుఁ గెత్తి యాడఁ;

జరఠారుణాక్రాంతసౌపానవినుతశిలల్
పద్మరాగాయితప్రభల నెసఁగ,
నకలంకముఖసరోజారాతి వీక్షించి
మునిచకోరాళి సమ్మోద మందఁ,
దతవితంబావృతోత్కటపీతకౌశేయ
కనకాభ ముగ మొల్లఁ గప్పుకొనఁగ,

తే॥గీ॥ గండ, భేరుండ, వేదండ, పుండరీక
కాండసంచారవిలస దాఖండలాతి
చండదోర్దండమండితోద్దండభిదుర
ఖండితోదగ్రసానుపుంగ గాంచి చనుచు. ౪౦

సీ॥ భీకరాదభ్రదర్వీకరోజ్జ్వలఫణా
మణిగణదీపికల్ మఱచుచోట,
భిల్లసాధ్వీహస్తభల్లనిర్భిన్నమ
స్కరగళన్ముక్తాళి గల్గుచోటఁ;
జంద్రాతపక్రాంతచంద్రోపలస్రవ
ద్ఝరవారితుంపురుల్ దొరఁగుచోట;
మల్లికాతల్లజోత్ఫుల్లసూనవితాన
వరమరందరసంబు గురియుచోటఁ;

తే॥గీ॥ కీరపికశారికోదారవారహారి
భూరిసారంగనికరఝంకారసార
చారువిస్తారగానముల్ మీఱుచోట;
నొక్కగుహఁ గాంచె శౌరి మహోన్నతముగ. ౪౧

ఉ॥ ఆమహనీయదివ్యగుహ యందుఁ బ్రవేశముఁ జేసి పావకో
ద్దామమరీచులన్ గొరక దైవశిఖామణివాసమే సుఖం!
యామహనీయదివ్యగుహ యట్టుల ప్రవేశముఁ జేసి పావకో
ద్దామమరీచులన్ గొరక దైవశిఖామణివాసయోగ్య మా, ౪౨

కం॥ ఆఘనతరగిరిగుహలో
మేఘాంచితదివ్యగాత్ర మేచకరుచి, భ
క్తాఘౌఘప్రధ్వంసుఁ, డ
మోఘస్వర్ణాంబరుండు ముదమునఁ జొచ్చెన్. ౪౩

వ॥ ఆసమయంబున ౪౪

కం॥ అజముల మేఁపుచు నిద్దరు
వ్రజతిలకులు వారినిఁ జూచి వసుధారమణీ
ప్రజనికరుతోఁ దెలుపన్.
నిజశక్తిన్ వారు సనిరి నిజపురమునకున్. ౪౫

కం॥ అని శంభుఁడు సెప్పిన విని
మునివరుఁ డి ట్లనియె "దేవ! మురరిపుఁడు రమా
వనితను వైకుంఠంబున
ననిచిన నాదేవి యెంటి కుండెనె? చెపుమా!". ౪౬

వ॥ అనిన శంభుం డి ట్లనియె. ౪౭

చ॥ తనపయి లేనిపోని దొకతప్పు ఘటించి ఖగాధిరాజవా
హనుఁడు మహోగ్రకోపమున హా! యెటు కేగెనో? యంచు నిందిరా
వనజదళాక్షి దర్పకనవప్రదరాజిలికిఁ జిక్కి సొక్కఁగా
ఘననిభవేణి నేత్రధరకాంత మొదల్గలవారలెత్తికెన్. ౪౮

కం॥ అమ్మా! నీ విటు లత్తుకలు
గ్రమ్మంగ మా టాడ వేమికారణమో? యు౦
యమ్మా! నిను బ్రీతిమాలెద
మమ్మా! మాతోడఁ జెల్పు మమ్మా! యిమ్మా!. ౪౮

మ॥ అనుచున్ సూత్రవతీసఖీమణియు సమ్యగ్భక్తిసంతోషయై
చననేత్రాంతరనిర్గతాశ్రుకణముల్ సంవ్యాప్తచేలాంచలం
బునఁ బోనొత్తి "యి దేల? నమ్మ! యిటులన్ బాధింపఁగా! చింతింపఁగా
జననే? శౌరియు లేఁ; డతండు సని నేఁ డక్కడ? దగిన దెల్పుమా!" ౪౯

వ॥ అనిన రమాదేవి యిట్లనియె. ౫౦

సీ॥ వినరమ్మ! చెలులార! వనజనాభునకీర్తి
మనవిగా నే నన్నమాట లిప్పుడు,
మనుజు లెల్లరు మందమతులు దుష్కర్ములు
పుణ్యహీనులు సర్వబుద్ధిహీనులు,
దురభిమానులు పరదూషణాతత్పరు
లస్మృతవాదులు కామితార్థపరులు,
పరధనాపహర్తలు గురుభక్తిహీనులు
ధరణీసురాహితకరులు నైన

తే॥ గీ॥ వీర లేరీతి నీపాదసారసముల
సన్నిధికిఁ జేరఁగా వచ్చు? సరసిజాక్ష!
పతితపావనకీర్తి నీపట్టుఁ గలదు
వంచనము లేక వారి రక్షింపు మనుచు!. ౫౧

మ॥ అని నేఁ బల్కి, [illegible]
"[illegible]! [illegible]"
దని, [illegible] "[illegible]!
యనుచున్ [illegible]" యనుచున్ [illegible]. ౪౩

ఉ॥ అప్పటినుండి [illegible] మీరు [illegible]
యప్ప! [illegible]
[illegible];
[illegible]! మీరు [illegible]. ౪౪

మ॥ [illegible]! [illegible]!
[illegible];
[illegible]
[illegible], [illegible]! [illegible]!. ౪౫

శా॥ ఆలావణ్యము [illegible]
[illegible]
[illegible]
[illegible]! [illegible]! [illegible]. ౪౬

తే॥ గీ॥ [illegible]! ధరణిలో [illegible]
మనుచు [illegible] లేచి [illegible]
[illegible]
[illegible] ౪౭

శా॥ [illegible]
[illegible]

ద్వంద్వాహంకారాదికుజాతతాపములు నిస్తంద్రరౌద్రహార్యమఖముల్
గంధద్విపేంద్రగమనస్వరూపత్రిచయముల్ గన్పించెఁగా సత్వరంబ. ౨౮

సీ॥ సారంగవరదునిజాడఁ దెల్పుఁడటంచు,
సారంగములచెంతఁ జేరఁ బోవు;
పున్నాగశయనుఁ డేం డున్నాఁడు? చెప్పుఁడంచుఁ,
బున్నాగగణములపొంతఁ జేరు;
పుంసింహసూనుపోలుపుఁ జూపుఁడటంచుఁ,
బుంసింహములఁ జూచి పొగడుఁ జనును;
సౌకర్యవేషుండు చనినచో టెది యంచు,
సౌకర్యనివహంబుచక్కిఁ గరుగు;

తే॥ గీ॥ శంబరద్వేషిజనకుఁ డేసదనమందుఁ
గలుగు నని శంబరాహితాళివలినిఁ బలుకు;
మేర లేనట్టివెతలచే సారసాక్షి
పృథులమృగముల నడుగును బెదరి చనఁగ. ౨౯

సీ॥ ఘనసారతరులార! గాంచినఁ జెప్పరే!
ఘనసారరుచిదేహకాంతివాని,
సురసాలతరులార! కనుఁగొన్నఁ జెప్పరే!
సురసాలసుమదామగరిమవానిఁ,
గాంచనతరులార! కాంచినఁ జెప్పరే!
కాంచనాంశుకసజ్జఘనమువానిఁ;
పున్నాగతరులార! పొడఁగన్నఁ జెప్పరే!
పున్నాగవరదుఁడై యున్నవానిఁ;

[illegible] ! [illegible] ! [illegible]
[illegible] ? [illegible]
[illegible]
[illegible] ౬౦

గ్రీష్మర్తు వర్ణనము.

క॥ [illegible] గ్రీష్మర్తు
[illegible]
[illegible]
[illegible] ప్రాప్తం బయ్యెన్. ౬౧

సీ॥ [illegible] హాయతి,
మార్గములన్నిట స్థైర్యదుర్గమమవని,
[illegible] బు,
బహు[illegible] చయము,
గగనగంధవహానుమార్గసనత్వ్రష్టమునిక,
సంగిక్ర్భీ[illegible]జ్వాలలంబు,
శోషితాశేషసదోషధివారితంబు,
కాసారజీవనగ్రాసనివిహృతి,

తే॥ గీ॥ దైనసహానాభిసంవృద్ధిబాసకరము,
ఘనఘ్రసలిలోత్పన్నవాప్తాక కారణంబు,
సకలజనతాపకరము నై జగతియందు
భీష్మరూపక మగుచు నాగ్రీష్మ మలరె. ౬౨

శా॥ ఆవేళన్ సరసీసహాంగలయ సఖీశ్యామాంగశ్రీ వెన్వెంట రా
దేవోత్తంసశిఖామణిన్ వెదకుచోఁ ద్విఘ్నామరుగ్వ్యాప్తిచేఁ
దోఁచెన్ బోవఁగ లేక యొక్కెలతిఁ దేంమగ్రావవేదిస్థలిన్
భావోద్భూతవిషాదవేదనల నీపచ్ఛాయ నున్నంతటన్. ౬౩

వర్షర్తు వర్ణనము

కం॥ కర్షకజనహర్షక మై
వర్షాకాలంబు వచ్చె వన్యోష్ణాదో
త్కర్షంబుగఁ జాతకఖగ
తర్షంబుగ సకలజంతుతాపం బాఱన్. ౬౪

సీ॥ మహనీయగర్జలు మద్దళధ్వానములుగా,
దస్రురాజ రాజముల్ [illegible]ములుగఁ,
చంచరీకస్వనుల్ సరసగానములుగాఁ,
[illegible] లుపాంగములుగఁ,
గలికేకింపాలుతేల్ కరదీపికలు గాఁగ,
భవ్యమేఘములు నేపథ్యములుగఁ,
గంకణధ్వానముల్ కింకిణ్యుద్ధ్వనులుగా,
[illegible]ములుగాఁగఁ,

తే॥ గీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]. ౬౫

సీ॥ అది కేశవుని గాత్రమో! [illegible], [illegible]
[illegible] గాని;
అది విష్ణుకర [illegible]! [illegible], [illegible]
[illegible] గాని;
అది మాంధవాంబుదంబా! కాదు, [illegible]
తరు భాసు [illegible] గాని;
అది శౌరివాగ్రసంబా! కాదు, [illegible]
గంభీరజలసరగర్జ గాని,

తే॥ గీ॥ యెంత బ్రిమసితి నిపుడు నే స్వాంతమందుఁ
గాంతుఁ డేమి యటంచు నో కాంతలార!
కంతుఁ డొనరించుమాయ లీకాంతు లనుచుఁ
జింత సేయుచు నిందిరాకాంత నసఁగ. ౬౬

శరదృతు వర్ణనము

కం॥ శరదాగమ మేతెంచెను
సరసీరుహమండలపము సఫలతఁ బొందన్,
బరమేష్మ్యశ్వము లలరఁగ
హరిణాంకగభస్తినివహ మతిధవళము గాఁ. ౬౭

సీ॥ బిడ్డ గావున నబ్ధి పేర్మిమై లక్ష్మికిఁ
బంపినముత్యాలజంపు లనఁగ;
దల్లి కాల్నడఁ బోవఁ దగ దంచు విధి పంప
నభ్రవీధిని వచ్చుహంస లనఁగ;

దొరసాని యడపంబుఁ దిరుగఁగాఁ గని యిందుఁ
డమరుగులఁ బరిపించుమడుగు లనఁగ;
గగనభారతి రమాకాంతకు నీడగా
నిడినట్టి వెలిపట్టుగొడుగు లనఁగ,

తే॥ గీ॥ సద్గిజాతకు సమ్మృతాశనాబ్జపాణు
లంబరంబున నిలుచుండి యాలర వీచు
చామరంబులో! యన నొప్పె శారదాగ
మాచ్ఛధారాధరాఽవళి యయుడు గాఁగ. ౬౮

కం॥ ఆశరదాగమువేళల
న్నాశరహంసు వదకి యాలసి యబ్జాఽకర మం
దాశరణశయ కని వయు
న్యాశరజాఽననలు గొలువ నప్పుడు నిలిచెన్. ౬౯

చ॥ పరిశరదాగమంబు [illegible] రాజ్యభోగ మే
[illegible] రాజసూర్తి దా
[illegible] దొరఁగించి వేగమే
[illegible] కాల మేగెనన్. ౭౦

హేమంతర్తు వర్ణనము.

కం॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]. ౭౧

తే॥ గీ॥ అద్రిసంఘాతమును సర్వమును దాఁటి వేగఁ
జనిముఖరనిర్ఝరములు దాఁటి కేగు,
నగ్ని వృష్టిజనులయందుఁ గనంబడ్డలో
సరాఁగఁ జలికి నిలిచి యుసఁగె నొప్పు. ౨౨

ఉ॥ ఆసమయంబునందు శిశిరాఖ్యను మాస, రమానధూళి తా
ద్వాసముఁ బాసి కేశవుఁడు వచ్చినజాడను వచ్చి వచ్చి తా
న్మాసయుగాంతవేళ నసమానసఖీకువలాధరాజ్ముఖుం
వేసట లేక తోడఁ జన వేగను యుంజనశైల మంతటన్. ౨౩

మ॥ కని చేరం జని యందు ముందు ఘనసకృిధ్వంసుఁ డున్నట్టియా
వనజాతాకర మారమాప్రమణి చెల్వం బొప్పఁగాఁ జూచి యా
ఘనసౌరభ్యము లీవనప్రియశుకవ్రాతంబు లిం పొందఁగాఁ
గనిపించెన్ మన మిందె యుండ మని సంకల్పించి యున్నంతటన్. ౨౪

సీ॥ నటదబ్జనాపాంగపటుహంస లఘోర్మి
జాతవాతాహతసరసిచయము;
స్తంబేరమస్తనంధయగండకండూతి
హరణసఖాగ్రహార్యద్రుగణము;
సారంగశాబకసముదాయచుంబన
దుర్భరోదగ్రశాద్వాలఫలతతి;
చాంపేయసుమరసాస్వాదనాస్తోద్రేక
తుందిలపుష్పలిట్బృందములును,
తే॥ గీ॥ గోచరం బైన నిందిరాకువలయాక్షి
చూచి యిది యేమిచిత్రమో! సుదతులార!

భాసురం బైన యీ మహాపర్వతమున
నీరజాక్షుండు గలఁ డంచు నిశ్చయించె. ౭౫

వసంత వర్ణనము.

చ॥ అలరె వసంత మంతట లతాంతతతిన్ ముకుళాంతజాలకో
త్కలితవనాంతకాంతపికసంతతికుంజనిశాంతకాముకీ
లలితతరాంతసూర్మిసలిలప్రజసంతతవారిజోజ్జ్వల
మ్మలయసమీరకీరపికమాధురిఁ గాఁ దిరిహారహృద్యమై. ౭౬

చ॥ పెనిమిటి వచ్చు నంచు ఘుగ పెంబు మనంబున సందడింపఁగా
వనవనజాక్షి శోణమణివజ్రవిభూషణభూషితాంగి యై
తనరఁగ నట్టి చందమున ధాత్రి విభాసిల్లె ముప్ప నల్లదే
వినుతనవామ్రకిసలయమున వేసఁగి సుప్రసవాభిరామ యై. ౭౭

వ॥ మఱియు వసంతసమయంబున దేవాలయంబులెల్ల [illegible] ముఖమంటపశోభాసదం
బై, నవకుసుమకుసుమంబుల మాధవునివసన్యాసమభిరామం బై, నీల
[illegible] హృద్యంబై, [illegible] భాతి నుసు
[illegible], [illegible]
[illegible] బై, [illegible] మానం బై,
దేవ [illegible] బై, దుర్గ
[illegible] బై,
[illegible] బై, [illegible]
[illegible] బై, [illegible]
[illegible] బై, [illegible]
[illegible] బై, [illegible] బై, [illegible]

[illegible]

[illegible]

[illegible]

ల్లసిదము. ౭౦

సీ॥ సుమనో [illegible] భాగరిమఁ గాంచె,
ధరణీ [illegible] దనరు చుండె;
[illegible] గల్గె;
[illegible] నయ్యె;
[illegible] చెలు వొందెఁ;
[illegible] కాండసంపత్తి గల్గె;
సురభి యై [illegible] యొప్పెఁ;
[illegible] బహుళ మయ్యెఁ;

తే॥ గీ॥ [illegible] నయ్యె,
[illegible]! [illegible]! [illegible]!
[illegible]
[illegible]

మ॥ అనిమే [illegible]
[illegible]!
[illegible]
[illegible]

చ॥ [illegible]
మనుని [illegible]

[illegible]
[illegible] ౨౧

[illegible]

కం॥ అదె విను చెలియా! మదనుం
డదయుం డై వచ్చె నేమొ! యహహా! [illegible]
మొద యదరంగఁ జెలంగెఁ ద
స్మదయుతబలనికరసింహనాదార్భటులన్. ౨౨

సీ॥ కోప మెప్పుడు ముక్కుకొన నుండు ఘోటక
మెక్కి స్వబలముకం [illegible] సేయుఁ;
గమనగ్గ మేమన? గంట్లమూంకినిఁ బూని
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తే॥ గీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] ౨౩

ఉ॥ [illegible]
[illegible]

[illegible] చేసెది; [illegible]
కామాగ్ని [illegible] సతులంబు [illegible]. ౧౪

మ॥ సరసీజాతశిలా[illegible] గా[illegible]
[illegible] (శ్రీ)
హరి [illegible]! [illegible]! యం[illegible]
స్మరఘం[illegible] మహా[illegible]. ౧౫

మ॥ తల యూచున్; నగుం; గన్ను మూయుం; [illegible]చున్; [illegible];
మే నలయున్ [illegible]లు; [illegible] లేచు; జలద శ్యామాభి[illegible]గుసిసి
దలంచున్; జెక్కిటం జేయి సేర్చు; మది సంతాపంబు [illegible]
న్నుల నీరున్ దొరంగించుచున్ [illegible]. ౧౬

సాయంకాల వర్ణనము.

చ॥ అపు డహిమాంశుం డస్తగిరి సంచెం[illegible]
చపలమృగాక్షి మన్మథని శాతశరాగ్నికిం [illegible]
ట్లుపగతమోద యై పొరలునారట మంతయు [illegible]
నపరదిశానగేంద్రమున కావలి [illegible] కేగునో! యనన్. ౧౭

సీ॥ చరమసర్వంసహాధరశిఖాగ్రంబునఁ
బుష్పితకింశుకభూజ మనఁగ;
నపరదిగబ్జాతలపనాకటీతటో
ద్భాసురకౌసుంభపట మనంగ,
నమరేంద్రదిఙ్మగ్నితచటులనభోగ్నాత్య
తనునిర్గళదశ్రిక్తధార లనఁగ,

నూనబాణనగాప్రియాణసేవాగతి
కిరదష్టి తాగణాన్ముఖ లసంగఁ,

తే.గీ. గాలమూర్ఛరమత్త ఘుంఘాలఘుంభ
దమితకుంభస్థలాంతరవిమలఘనస్మృణ
మసృణరమణీయమీథళినుహీము యుగఁ
సాంఖ్యరాగంబు వనరె నిస్తంద్రగతము. ౮౮

చ. సమయకృతేటభృచ్ఛవి సాంఖ్యమహోజ్జ్వలరాగమహిమ్నిపై
సమరఁగఁ జేలగింజ లాఘ చూకిన మణిబసుమంగళంబున౯
బ్రిమద మొసంగ వేఁచిన సపాఠమునగా నవి చిత్తనో! యుసన్
గ్రమమునఁ జేఁకటులో జొనసి గ్రక్కునఁ జుక్కలు మొత్తె నెల్లెడన్. ౮౯

సీ. సారసపక్షోదగ్రిమస్ఫురదమ్లాతాపస
[illegible] మసఁగఁ,
బ్రాచీదిశాంగనాభాసనసాస్త్రిక
[illegible] బసంగఁ,
గగనాసీరాస్వ [illegible]
భాసాన [illegible] మసఁగ,
[illegible]
[illegible] మసఁగఁ,

తే.గీ. [illegible]
[illegible]
[illegible]
మండలంబు [illegible] ౯౦

ఉ॥ దారచయంబులోఁ [illegible]
సారసశాత్రవుండు కరజాలములన్ [illegible]
దీఅనిసిగ్గుకోడ జగతీజనము [illegible]! [illegible]
ధారుణి వెన్నెలన్ నిగిడి [illegible] ౯౧

చ॥ కదళిసుమచ్ఛదాచ్ఛచషకంబుల నిండి [illegible]
ముద మొదవంగఁ గ్రోలి పరపూర్ణసి [illegible] చకోర [illegible]
మదమున నుల్లసిల్లి సుమమార్గణయుద్ధసముద్ధతంబు [illegible]
యెద లెద లంటఁగా [illegible] జనింప [illegible] ౯౨

సీ॥ తగని తాపముఁ బెంచుతోఁగ [illegible] నింగించు;
సిందించి కన్నుల నీరు నింపుఁ;
జలచంచుసంచయ మలరించు [illegible]
లలు గొంచుఁ; గాంచి [illegible];
దను ముంచుకొను [illegible]
గనిపించుఁ; [illegible];
బతి యంచుఁ దన [illegible]
కా దంచు [illegible],

తే॥ గీ॥ నించువిల్తుండు కోపించి [illegible]
లెంచి పొంచుచుఁ [illegible]
[illegible]; [illegible]! [illegible];
గాంతునిఁ దోలంగి [illegible]. ౯౩

మ॥ తొగ [illegible]
జగతిన్ రాలఁ జకోర [illegible]

[illegible]

[illegible] వ్యాపించిరి. ౬౪

కం॥ ఆపన్నులలో [illegible]

భావజసంతాపతప్తభావము గల [illegible]

జీవనజాతారినిఁ గని

జీవంజీవారి యనుచుఁ జెలితో ననిసెన్ ౬౫

తే॥ గీ॥ వేశ్యకాంత విని హాస్యప్రియముగ

పత్రచయశోభి [illegible]

నేత్ర [illegible] మిత్రుఁ డనుచుఁ

[illegible]ముగఁ బల్క సీకె నేమి సేతు? ననుచు. ౬౬

కం॥ చూడమ్మా! [illegible]

[illegible]!

[illegible]

[illegible]! [illegible]! ౬౭

[illegible]

[illegible]

[illegible]! [illegible]

[illegible]

[illegible] వనన్, ౬౮

[illegible]!

[illegible]

నేరీతి నోర్వ నచ్చును?
మేలా రా? యనుచు నేఁడ మ్రొక్కెదఁగోపిం! ౯౯

కం॥ అంకముగా మునుపే గొనుక
రం తుండఁగ గురుసతిని రమియించినట్టి
రం కొకనట గలిగను; నీ
కింకా రం కేల సతుల నేచఁ గళంకీ! ౧౦౦.

చ॥ జగతిఁ గలట్టిపద్మములసంపదఁ జాలాలు పుచ్చుద్రోంగ వం
చుఁ గద! యినుండు నీఘనసహస్రకిరణంబు వారించి యుగ్రుఁడై
పగలఁ గలంపఁ బూని నిను బట్టుచు నట చని తెరచు నల్లఁగా
నగపడ కభ్రవీధి నిశలందుఁ జరించెదవో ర! చంద్రమా! ౧౦౧

మన్మథ దూషణము.

కం॥ అంతట నిల్వక పటుసేన
చింతాసంతాపతప్తచిత్తుఁడ గల్గెన్
కంతుని నస్త్రేశించి పు
రంతాపమర్షంబుతోడ దనుజు మెత్తురుగన్. ౧౦౨

కం॥ ఓరీ! మారా! యోరా!
మేరా? యీరీతి నేచ; మా మేలుగునా? నీ
గారాబ మాటు; తల్లికి
నేరం బొనరించువాడ నీ పుణ్యమో రా? ౧౦౩

సీ॥ మహిమాత్ఫరత్నగుణాంబు మలినపత్రయమును గాదే;
బహుతరాత్మ్యము దపఁ మస్త్రపోను;

మే ఘైన బాణముల్ మేదినిపై వ్రాలె;
సంద హాస్యందనం బగ్నిఁ గలిసె;
ఘుమఘుమైన చెలికాఁడు కాంతారములఁ దూఱె;
మేనమామ మగువాఁడు మింటఁ గలిసె;
సఖిక మాకేతనం బబ్ధినీటను గూలె;
బలము తల్లిని. దండ్రిఁ బాసి చనియె;

తే॥ గీ॥ భర్గదృగ్జాతదుర్గమాసర్గశాగ్ని
సర్గతాత్యుగ్ర కీలాప్రవర్గములను
గూలి యేరీతి బ్రతికితో? మేలుమేలు!
విమలసుమచాప! విస్ఫుటకమలరూప! ౧౦౮

సీ॥ ఒకటికి రెండు వాసరించుయోధు లుందురు గాని,
రెండు వాండ్రు సేయుకోదండి గలఁడె!
క్రూరనారాచభృద్భటు లుందురు గాని,
వారిజనారాచధారి గలఁడె!
వృక్షవాహనసిపాటవృక్షము లుందురు గాని,
పరభృచ్ఛకటచయప్రభుఁడు గలఁడె!
విలసితానయసంకలితు లుందురు గాని,
ఘనతరాంగవిహీనజముఁడు గలఁడె!

తే॥ గీ॥ యిట్లు వింతలు పెక్కు సిపట్లఁ గల్గె;
ఘన వియోగుల నేఁ దడిస్ఫురత్శాలి?
భళిర! విపుల శౌర్యసంకలితధీర!
శుకపికాలాధ్యపుష్పకంబుభానా! సూనబాణా! ౧౦

చ॥ హరనిటలాంబకోద్గతమహాదహనోగ్రశిఖాకరాళికలన్
దొరలి శరీరమున్ విడిచి తోరపుటార్తులఁ బూని కాంచ భూరితన్
తిరిగి 'యనంగ' నామమున దేహము నొందితి; వే మనంబున నిన్,
గరితల నేచ హేతువు వగన్ రతిముంగిట నుగ్రతకిన్ గదా. ౧౦౬.

చ॥ అనిలునిఁ బ్రాణమానసహితుం దలచు మనంబున నమ్మినావు గా!
నిను బొలియించునాఁడు హరునేత్రకృశానుకరాళకీలలన్
బనివడి తోడు వాయు నిను భస్మము సేసినపాపకర్ము నీ
యనువున నమ్మినావా? వనజాంబక! నీ నిజ మెట్టు సహ్యమౌ! ౧౦౭

సీ॥ ఏఁడరా కా! నీమహాబాహుబలదర్పంబు
తోడేలపడఁ బుడమిలో నడఁగఁ జేసె;
ఏఁడరా కా! నీ శాతవిశిఖసందోహంబుఁ
జాల ఱేఁగి మంటలోఁ గలిపి వేసె;
ఏఁడరా కా! నిను నానాభృష్టభస్మము జూసినంతనె
మంటలోఁ బూర్తి నిన్ను మడియఁ జేసె;
ఏఁడరా కా! నిను నానామునులకు నుత్సాహర
భూరిమిఁ బూర్తి యతఁ డెవిడ బొలియఁ గాంచె;

తే॥ గీ॥ ఏఁడు హితశాత్రవుండను నీకు పిలిచి నమ్మి
యున్న దెల్లను గ్రౌర్యతు తాపస్సగముల
నోటిఫలముల కాశించు వాఁటి యగును;
తెలిసి వర్తించు మికనైన జలజబాణ! ౧౦౮

చ॥ చెలఁగి హాయంబు కాటుకములఁ జీల్చె; భటాల్రికి కృపాణజాలముల్
గనగనెఁ బ్రవింగ; వరాట్ విశిఖప్రజనారముఁ బీల్చె, మనమున నిన్

జాలియుఁగఁ జేయుచు వైద్యులు వ్రాయి మించె, వినిర్గతాంగ! యే
చెలువుసఁ గూర్చుకొంటివో! విశేషముగా గృహకృత్యవైపులన్. ౧౦౯

తే॥ గీ॥ అంతలో సూత్రవతి సూచి కాంత! యింత
రంతు సేయంగఁ దగునఁటే! కాంతలకును;
జింత సేయకు; వచ్చు నీకాంతుఁ డనిన;
మారు దూఱక వేసాగి యూర కుండె. ౧౧౦

ఆశ్వాసాంతము.

క॥ అరుణాంతర్గతశరణా!
శరణాగతభక్తజాతసాక్షాత్కరణా!
కరుణాలసదాచరణా!
చరణాబ్జవిలక్షణకసదమలచరణా! ౧౧౧

భుజంగప్రయాతము.

బలాద్విడ్విరోధవ్రజప్రాసధీరా!
దశగ్రీవకోదండదగ్ధైరవ్రచారా!
చలస్సిద్ధరదానభగ్నౌఘచంచచ్ఛరీరా!
శిలాకామినీశాపవిద్వేషమానతారా! ౧౧౨

ఇతి శ్రీరామచంద్రపదారవిందమరందరసాస్వాదనతుందిలేందిందిరా
రాయమాణమానసమానసతామువశక్తిగపారావారరాకా
సుధాకరరామకృష్ణపాలసుపుత్రపవిత్రచరిత్రాక్షి
ణాంకగిర్వాణచణరామచంద్రాభిధానవిపా
లవిరచితశ్రీమదలమేలుమంగాప
రిణయంబనుమహాప్ర
బంధంబునందు
ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము.

కం॥ శ్రీమద్భూమిసుతాముఖ
సోమాస్వాదనది నేత్రసుభగచకోరా!
భీమోద్ధతభృగుకులభవ
రామామితమదవిరామ! రఘుకులరామా! ౧

తే॥ గీ॥ అవధరింపుము శంకరుం డవ్వలికథ
నారదున కేమి సెప్పె విస్తారముగను,
దాని వివరింపవే! యని శౌనకుండు
యడిగినన్ సూతుఁ డతనితో ననియె నిట్లు. ౨

ఉ॥ తూరుపుఁదెల్పు మించె; భువిఁ దోయజముల్ వికసించెఁ; బుష్పని
ర్ఝ్వారము ఝుంకరించె; ఖగవర్గమహాస్ఫుటి మించెఁ; గమ్మని
మారుత మేగుదెంచె; విలు మన్మథుఁ డెక్కు డించెఁ; సైరన
శ్రీరమ మోము వాంచెను; నశించె నిశారమ వేఁగుజామునన్. 3

మ॥ మొకమో నైనను లేక పద్మినుల నిర్మోహంబుచే నేఁచుచున్
ప్రకటం బైన నినుండు వచ్చె నదుగో ప్రాగద్రిపైఁ జూడు మో
యి! కలంకీ! యిఁక వేగమే జరుగు సుమ్మీ! యన్నచందంబునన్
గృకవాకుప్రకరంబు వేశ్మములచక్కిన్ నిల్చి కొక్కో! యనెన్. ౪

సీ॥ గగనరమాధీశఘనభుజార్గళయుగ్మ
కలితోరుశంఖచక్రంబు లనఁగ,

[illegible]
[illegible] లనఁగ,
[illegible]
[illegible] లనఁగ,
[illegible]
[illegible] లనఁగ,

తే|| గీ|| [illegible]
[illegible]
[illegible]
[illegible] ౫

కం|| పద్మాక్ష [illegible]
పద్మ [illegible]
ఘనతర [illegible]!
పద్మాక్ష [illegible]. ౬

కం|| అనుచు [illegible]
[illegible]
[illegible]
[illegible]? [illegible]. ౭

కం|| [illegible]
[illegible]
[illegible]
[illegible]. ౮

సీ॥ సామంతభూపాలసముదాయ మొకవంక,
నొకవంక రణధీరయోధవరులు,
బహుశాస్త్రవిజ్ఞానపండితు లొకవంక,
నొకవంక సరసగాయకచయంబు,
కార్యదీక్షాఽమాత్యవర్యాళి యొకవంక,
నొకవంక సకళంకసుకవిజనులు,
వారవిలాసినీవారంబు లొకవంక,
నొకవంక మాగధప్రకరములును,

తే॥ గీ॥ సందుకొలువున నుండ నాఖండలునకు
ధర సుధర్మాఽంతరస్థుఁడై నెగడఁ జేసెను
తామురామావనీపాలతోయజారి
కొలువుకూటంబుఁ జొచ్చి యాగొల్లవాఁడు.

కం॥ అరుదెంచినగొల్లలు దా
మిరువురు దండంబు వెట్టి యొలిసినవాఁ డా
దరమున నెఱఁగునఁ జూపఁగఁ
దఱచుగఁ గాన్కల నొసఁగి ధరణీశ్వరునకున్. ౧౦

తే॥ గీ॥ సామి! యీయూరియుత్తరభూమి కైన
కూఁతపెట్టునఁ గాటుకకొండ గలదు,
దాన మేఁకల మేఁప మావానితోనఁ
బోయి కంటిని; మనసు కబ్బురము దోఁచె. ౧౧

కం॥ అన నామచ్చట యేమో?
వినిపించర! గొల్లవాఁడ! వేగిర మనుచున్

జానకీపతిని నమ్మి [illegible]
[illegible] ౧౨

సీ॥ బాలబాలికలు [illegible] గల [illegible] గలవారము,
[illegible] వారము,
[illegible] గలవారము,
ఎవరు [illegible] గలవారము,
జాతీయ వాఙ్మయ [illegible] గలవారము,
[illegible] గలవారము,
రత్నాలు దాచిన దేశంబు గలవారము,
సకల [illegible] సాయము వారము,

తే॥ గీ॥ ఎవ్వరేమో కాని మా [illegible]
కాలపాశముల్ [illegible] మనకు
[illegible]
[illegible] ౧౩

కం॥ [illegible] జాబిలి [illegible]
[illegible]
[illegible] ?
[illegible] ? [illegible] . ౧౪

కం॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] ! ౧౫

తే॥ గీ॥ ఐన మన మేగి చూత మయ్యది నిజంబొ?
లేక మిథ్యయొ? యిది గట్టి గాక యున్న
జనులు నవ్వుదు రింక నిజంబు దెల్పుఁ
డనుచు గొల్లల నడుగుఁడి!" యనిన వారు. ౧౬.

తే॥ గీ॥ ఉన్న దున్నట్టు మీ రంతఁ గన్న దెల్లఁ
గల్ల లాడక తెల్పుఁడో గొల్లలార!
రాజు సూడఁగ మీవెంట రాఁ గలండు.
ననుచు నడిగిన వారికిఁ బలికి రిట్టులు. ౧౭

తే॥ గీ॥ అబ్బబో తబ్బ! దబ్బర లేదు; నిబ్బ
రమునఁ జూస్తిమి; మీ రింక రాండి సూడఁ;
దర్లపసికెలు మేసటి గొర్ల నడుము
వెల్లి వచ్చెను పసుపువన్నె పక్షివాఁడు. ౧౮

చ॥ అనిన నమాత్యవర్గము నృపాగ్రణితోడ "జనాధిపాల! శేషునన్
ఘనవిభగాత్రు నిక్కముగఁ గన్గొనినా" మని పల్కు, మున్న వా
రనిమిషరాజభోగినగశాంచితమ్న విభా! యున్నభంగులన్ మన
మటు వోయి చూడ నెనుమానము వాయు నటంచుఁ బల్కఁగన్. ౧౯

కం॥ ముందర నిలిచిన సేవక
బృందముఁ గని పిల్వఁ బనిచెఁ బృథ్వీశ్వరసం
క్రందనుఁడు గజతురంగ
స్యందనపరివాహవీరసైనికపంక్తుల్. ౨౦

కం॥ సిద్ధాంతులఁ గన్గొని పరి
శుద్ధదినం బడుగ 'నపుడె సిద్ధ' మనఁ జెప్పినన్.

శుద్ధాంతమునకుఁ జని స
న్నద్ధోద్ధతకవచచాపనారాచుం డై. ౨౧

కం॥ జననికి దండం బిడి పని
వినియెద నని జనవిభుండు వేఁడుకొనిన నా
యన! నీవు పోయి రమ్మా!
చనుకార్యము సఫల మగును సర్వేశుకృపన్. ౨౨

మ॥ అని దీవించిన సంభ్రమించి జనయిత్య్రాజ్ఞానుసారంబుగాఁ
జనుచో "భూసురవర్యపాళికి నమస్కారంబుఁ గావించినా"
నన నాభూమ్యమృతాశనవ్రజము దీర్ఘాయుష్య మౌఁ గాక నీ
వెనుకన్ వత్తుము మమ్ముఁ దోడ్కొనుచుఁ బోవే! రాజచూడామణీ! ౨౩

చ॥ అన విని వారికిన్ దగినయానములన్ నియమించి విస్ఫుర
ద్ఘనమణిచిత్రకాంచనవికారకనచ్ఛిబికాధిరూఢుఁ డై
వినుతయశోధురంధరుఁడు వీథుల నేగఁగఁ బౌరకన్యకా
జనులు నృపాలుమీఁద నెగఁ జల్లిరి లాజసుమాక్షతావళుల్. ౨౪

వ॥ ఆసమయంబున ౨౫

సీ॥ "ధరఁ గీర్తిమంతు లీదొరతోడ సాటి యే
దొరలు లే"రనుచు భూసురులు వొగడ
"నల రాజు వలరాజు నలరాజు నీరాజు
సాటి రా" రని వారసతులు వల్క;
"వహ్వా రె బాహు సవారీ షుజాయతికి
జోలు దే"ఖనుచుఁ బఠాను లనఁగ;

"దానధురీణ! మదన్వయోద్ధారణా
చణ!" యని [illegible] [illegible]

తే॥ గీ॥ గాఢభక్తి దగ్గ [illegible]
దస్యురాజన్యభావ [illegible]
బూర్వ [illegible]
వెడలె నిజయశో [illegible] ౧౮

కం॥ అతిసత్వరగతి [illegible]
పతి వోవుచు [illegible]
ప్రతతుల మృగ [illegible]
తతులఁ గనుఁగొంచుఁ [illegible] ౧౯

కం॥ తనవెంబడిగా వచ్చిన
జను లందఱ నంటే యుంచి [illegible]
జనగిరిపై కొక్కఁడే తాఁ
జని యొకగహ్వరముఁ గాంచె [illegible] ౨౦

కం॥ ఆగొల్లవారు సెప్పిన
దీగహ్వర మేమొ! చూతు [illegible]
నేగి వసుమతీవల్లభ
నాగారి గుహాఽంతరంబునను దన [illegible] ౨౧

సీ॥ భక్తకోటికి నింతబంటి 'విరజ'యని
, కటిఁ జూపె నన వామకర [illegible];
నిఁక లేదు వైకుంఠ [illegible] నిక్క మని [illegible]

నసఁగ దక్షిణహస్తమును జెలంగ;
దీసఁ గిబ్బిషలతల్ దెగ వేయఁ బూనెనో!
యనువిధంబున సహస్రార మమర;
నార్తరక్షణకీర్తి మూర్తిమంతముఁ జేసి
ధరియించె ననురీతి దరము దనర;

తే॥ గీ॥ మకరకుండల కేయూరముకుటకటక
ఘనవిభూషిత సంహాసంహాసనకలితుఁ
డీశ్వరుం డగు శ్రీవేంకటేశ దేవు
నగవిభుఁడు గాంచెఁ గన్నులానందమొప్ప. ౩౦

చ॥ హరితను వారిదోదయమునందుఁ గృపారసవర్షధారలన్
గురియ నృపాలబాష్పజలకుల్యలచేఁ బులకల్ దనూరసాం
కురములునై నను స్తజనగోసచ యూంత్స మాచరించుచున్
బరిమితి లేనిముత్యములు పంచెను; భాగ్యము చెప్పశక్యమే! ౩౧

కం॥ శ్రీరామభాగ్యాంఘ్రిద్వయా
సారసముల కఘ్రము నృపతి సద్భక్తి నను
స్కారము సేసిన, నొప్పెను
ధారుణి సద్భక్తి మూర్తి ధరియించె ననన్. ౩౨

కం॥ నిటాలతటన్యస్తాంజలి
ఘటముఁ దైవడి భక్తిహృదయభువనజకలితో
త్కటముఁ దైవ సత్యోత్యము సం
తటి నిటుల నతిశ్వరుండు స్థన మనుసరించెన్. ౩౩

చూర్ణిక.

శ్రీమదరవిందమందిరాసుందరీకందుకాయమానసుందరప్రశస్తనిస్తుల నిస్తలస్తనస్తబకవిన్యస్తాస్తోకకస్తూరీపంకాంకితవక్షస్స్థల! సహస్య విద్యోతమానవైశద్యానవద్య ఖద్యోతాంచితాఖర్వపూర్వోర్వీభృచ్ఛిఖరాయమాణచిరత్నరత్నప్రభాభాసమానాసమానకాంచనాంచన్మకుటఘటితోత్తమాంగ! భుజాంచలసంభృతసుదర్శనాబ్జమిత్రాజస్రసంవిధానసంతతవ్యాకోచలోచనమహోత్పలవిరాజితముఖరాజీన! నిజభుజాంతరాళ మహేంద్రశిలాసాంద్రచంద్రశాలాఽఽరోహణావరోహణార్థాంభోధిజా విరచితశ్రేణిపదాచరితత్రివళీమండితపిచండ! తటిత్పటలాఽఽయితకటీతటసంఘటితహాటకమయశాటికోదంచద్ఘనఘనాఘనోపమానాపఘనశ్రీయుతసీమంతినీసీమంతసీమాంతబంధురసిందూరసందానితపాదారవింద! భక్తజనబృందమందిరాళిందాఽఽనందసౌందర్యమందార! దీనకిల్బిషోద్ధతధ్వాంతప్రధ్వంసననిర్ధూమార్క! నమస్తే నమస్తే నమః. ౩౮

సీ॥ శ్రీరమణాయ, సరీసృపశాయినే,
నారాయణాయ, సనాతనాయ,
విష్ణవే, కృష్ణాయ, విహగతురంగాయ,
శార్ఙ్గిణే, వరదాయ, శాశ్వతాయ,
చక్రాబ్జపాణయే, నక్రసంహారాయ,
హరయే, శుభాంగాయ, హరనుతాయ,
సరసఖాయ, జనార్దనాయ, పీతాంబర
ధారిణే, దైత్యవిధ్వంసనాయ,

తే॥గీ॥ భక్తపోషాయ, భవతమోభాస్కరాయ,
మథితకలుషాయ, మన్మథమన్మథాయ,
మురహరాయ, ముకుందాయ, మోక్షదాయ,
దేవపూజితదివ్యపదే, నమోఽస్తు. 3౫

ఉ॥ తోయదమేచకాయ, నతదుష్కృతతూలసమీరణాయ, కృ
ష్ణాయ, గదాగ్రజాయ, సభసాగమరాట్పురగాయ, పద్మనే
త్రాయ, బలానుజాయ, సురరాజముఖామరసన్నుతాయ, ని
త్యాయ, నిరంజనాయ, నిగమాంతశిఖామణయే, నమోఽస్తు తే 3౬

కం॥ రంకువు గలశశిశ్మశ్రిల
సంకలితము నీముఖంబునకుఁ బోలక తాఁ
శంకన్ బహుళపక్షయాతో
బింకము దిగనాడి సనునె వేంకటరమణా! 3౭

కం॥ భవనీయదివ్యముఖసం
భవలలితశ్మశ్రుచయము పంకేరుహాక్షం
శ్రావకేతనమున కెన యగు,
వివరోన్నతజవనతురగ! వేంకటరమణా! 3౮

కం॥ వనజేక్షణశరాసాగ్రము
లెన నీకనుబొమలతోడ నెటు లగు, గనుపుల
గనుపులుగా గిరకల నొడి
పెనఁ జిప్పిగ విరస మూను వేంకటరమణా! 3౯

కం॥ మధుసూదనా ప్రియాంబగు
మధుయుతచాంపేయసుమము మహనీయభవ

ప్రథితోజ్జ్వలనాసిక కే
విధమున సరి వచ్చు కీర! వేంకటరమణా! ౮౦

కం॥ బింబము భవదీయాధర
బింబప్రతిబింబగరిమపృథురుచిఁ గని యా
డంబర మొందుచు శుకముఖ
బింబాంచితరక్తిఁ గనియె వేంకటరమణా! ౮౧

కం॥ కుందంబులకుం దంబుల
మంద భవద్దశనపంక్తి నుహాసియులన
త్సుందరతరసీరామిత
బృందంబుల నపహసించు వేంకటరమణా! ౮౨

కం॥ హరినీలఘటితఘనతట
సరసీలసదమలసలిలసాదృశ్యభవ
ద్వరలోమగండఫలములు
వెఱఁ గగు మొగ మెన్నఁ దరమె! వేంకటరమణా! ౮౩

కం॥ సకలకలభావా ఉదర్శన
దృశ మని వచియించు టెట్లు? నీవ్యగ్రాకా
శశికలద్వయసన్నిభ
విశదభవత్తాలుయుగము వేంకటరమణా! ౮౪

కం॥ 'దర'నామకంబు నీకం
ధరసదృశతఁ బొంద లేక తావకవిలస
త్కరగత మై మొఱ వెట్టదె!
విరజాతరణీయచరణ! వేంకటరమణా! ౮౫

కం॥ తనమందిరమున నిందిర
ఘనముగ నిడుదీప మనఁగఁ గౌస్తుభరత్నం
బున నలరు భవద్వక్షము;
విన తాతనుజాతతురగ! వేంకటరమణా! ౪౬

కం॥ నిజజనరక్షణవిలసిత
త్రిజగన్నుతనాభిసంధిరేఖలె లేఖా
భజనీయభవత్త్రివళులు
వృజినవ్రజనుజహారణా! వేంకటరమణా! ౪౭

కం॥ వివిధవసంస్థానం బై
యవిరళహంసావలోకనానందం బై
భవదురుగభీరనాభీ
వివరసరసిపద్మ మలరె వేంకటరమణా! ౪౮

కం॥ తావకమధ్యం బణు వని
కోవిదు లనఁ జిత్ర మయ్యె; గురుసంస్తుతులన్
బ్రావీణ్యానంతం బని
వేవిధములఁ బొగడఁ దగదె! వేంకటరమణా! ౪౯

కం॥ శ్రీద! జగత్త్రయభాగ్య
శ్రీదం బొసఁగుపదము శ్రీకాంతాస
మ్మోదము నై, ప్రస్తుతవర
వేదము నై, మమ్ముఁ బ్రోచు వేంకటరమణా! ౫౦

కం॥ తావకపదనఖజాతతా
రావళి కాంత్యన్వితంబు నై త్వన్ముఖచం

గ్భావనచేఁ దారకలై
వే విష్ణుపదంబుఁ గనియె వేంకటరమణా! ౫౧

కం॥ ఇలలో 'మాధవుఁ' డనుని
ర్మలనామము నీకుఁ గలదు, మచ్చేతఃకో
కిల మలరింపుము తావక
విలసత్పదకిసలయముల వేంకటరమణా! ౫౨

కం॥ నీతనుదివ్యప్రావృ
ట్శీతాబ్జముఁ గని మదీయచిత్తమయూరం
బాతతముగ నర్తించును,
పీతామితకలుషనికర! వేంకటరమణా! ౫౩

కం॥ తావకతనువర్షాఽగమ
జీవనదకృపారసైకశీకరవరసం
భావితుఁ జేయుము మద్ధృ
త్ప్రవరచాతకకవీంద్రు వేంకటరమణా! ౫౪

కం॥ అమలము గద! పంకోద్భవ
కమలం, బావిధి మదీయకల్మషచేతః
కమలము విమలము త్వత్పద
విమలోజ్జ్వలకమలయుక్తి వేంకటరమణా! ౫౫

కం॥ ఛదములు సెడకుండఁగ ష
ట్పద మబ్జాఽసవముఁ గ్రోలుభంగిని యుష్మ
త్పదనలినాఽసవమును నా
హృదయమిళిందంబు గ్రోలు వేంకటరమణా! ౫౬

మ॥ భవదీయోజ్జ్వలపాదపద్మయుగముం బద్మాసనాబ్జారిభృ
త్సవభుఙ్ముఖ్యసురుల్ మునీంద్రులుఁ గనన్ జాలంగ లే రంచు శ్రీ
ధవ! వేదార్థము దెల్పుచుండుఁ గద! దృగ్దారిద్ర్యముల్ దీఱ నీ
భువి నేఁ జూడఁగ నేమి సేసితినొ! కా పూర్వంబునన్ బుణ్యముల్. ౫౭

కం॥ వారటయుగ, కిరి, హరి, వటు,
పారశ్వధిక, నృప, సీరి, బౌద్ధ, సుకల్క్యా
కారంబులు ధరియించిన
శ్రీరమణుఁడ వీవె కావె! శృంగారనిధీ! ౫౮

మ॥ రసనాయుగ్మసహస్రముం గలిగి సర్పస్వామి వేనోళ్ల నీ
యసమప్రౌఢచరిత్రముల్ వినుతి సేయన్ బూని తా నంతటన్
బస లేకుండఁగ సెజ్జయై గొడుగునై భద్రాసనం బయ్యె; నే
రసనన్ గల్గితి నొక్కఁడే; యెటులు నిన్ బ్రార్థింతు విశ్వాత్మకా! ౫౯

కం॥ అనుచున్ వినుతించిన విని
వనమాలి నృపాలుఁ జూచి వార్ధికఘనగ
ర్జనసన్నిభబంధురస
స్వనమున ని ట్లనుచుఁ బల్కె సదమలకృపతోన్. ౬౦

కం॥ ఓనరవర! నీ వెవ్వఁడ
వీనగగహ్వరము సొరఁగ నేటికి నీకున్?
మానవరూపముఁ గనుఁగొన
కే నుందు మునీంద్రవృత్తి నిచ్చట ననినన్. ౬౧

తే॥ గీ॥ సకలమానవహృజ్జలజాతపీఠి
కాంతరాంతవాసమునఁ గల్గి యజ్ఞనాథ!
మునిజనులవృత్తి కెల్లను మూల మైన
దేవతాసార్వభౌముఁడ వీవె కావె! ౬౨

కం॥ అనినన్ నీనామం బే
మని యడిగిన "రాముఁ"డందు రవనిజనంబుల్,
వనజోదర! నీపదయుగ
వనజంబుల సేవ సేయ వచ్చితి ననినన్. ౬౩

కం॥ కరుణానేత్రాంచలములు
నరవరుపై నిలిపి శౌరి నగుమొగమున భూ
వర! నిన్నొక మా టడిగెద,
వెఱఁ గొందక దీనిఁ దెల్పు విమలమనీషన్. ౬౪

శా॥ సద్యఃఫుల్లవిశాలనేత్ర విలసచ్చంద్రాననస్య సౌందర్యజి
ద్విద్యుద్వల్లరిఁ గౌముదీస్మితఁ గన చ్ఛైశేజతాంభోస్తనిన్
హృద్యోద్యదంచితనూత్నవిస్ఫుటలసద్ధేమాజ్ఞనాప్రజ్ఞలన్
మాద్యద్దంతిసమానయాన నలమేల్మంగాంగనన్ జూచితే? ౬౫

కం॥ చెలితో నే నొకమాటకు
నలిగితి; నీపర్వతమున కరుదెంచితి; నే
నిలఁ జాల నేమి సేయుదు
నలివేణిన్ విడిచినదిగ నవనీనాథా! ౬౬

కం॥ ఒకనిమిషం బొకదివసము,
నొకదివసం బొక్క నెలయు, నొకనెల యొకయేఁ,

లోకయోఁ లోకచ్ఛయుగ్మంబును,
నోకయుగ మొకకల్ప మగుచు నున్నది సుమ్మా! ౬౭

మ॥ మధురిమధూర్వహాక్షరి సమాధురిధారలఁ బల్కఁ బల్కినన్
మధురశరాసనఘోంటికసమంబు; విధుంతుదవేణి పాడినన్
బ్రథితవనప్రియాంగనళిసమంబు; మదద్విపయాన పిల్చినన్
విధికృత మేమొ! కాని యల వీణలతో సరి సేయఁగాఁ దగున్ ౬౮

కం॥ ఆఘనకుచకచమేచక
మే ఘన మని నమును రాక మిహిరాపత్య
శ్రీఘనధుని భువిఁ బాఱెను,
మేఘము దివి కేగెఁ బొగడ మెలతను దరమా! ౬౯

కం॥ తనచే నాచే రెండును
నోసరఁగ మత్పదమునందు నొక్కటి నిలిచెన్
వనితాముఖగళపదసమ
మును గాలే కబ్జములును మూఁడు నృపాలా! ౭౦

తే॥ గీ॥ కాంతకనుదోయి కెన గాక చింత నొంది
కంధరాద్వయసఘనకబంధములను
నొక్కరాజీవమును నిల్చి యొకటి నిండ
మునిఁగి తేలుచు ఘనతపంబును నొనర్చె. ౭౧

చ॥ ఉదధిజ పుట్టినప్పుడె సముజ్జ్వలనామము శ్రీ యటంచు నీ
మదగజయానకే తగు సుమా! యని పార్శ్వములందు శ్రీలఁ దా
ముదము దలిర్ప గుప్తులు సముద్రుఁడు వ్రాసినచంద మొప్పె నా
ముదితశ్రుతిద్వయంబు సుకపోలములన్ సిరి నింపఁ జేయుచున్. ౭౨

చ॥ మగువసుధారసాధరసమప్రభ నొందెద మంచుఁ గెంపులున్
బగడములున్ బ్రవాళము లపాస్తరుచిత్వము నొంది నిల్వఁ జ
క్కఁగఁ బడి, తంతుసంతతులకట్లకు లోనయి, నేల వ్రాలె; న
య్యగణితరూపగౌరవమహాద్భుతసంపద చెప్ప శక్యమా! ౭౩

సీ॥ పణతిముఖము మహాపద్మసంకాశంబు,
సతినేత్రములు పద్మసన్నిభములు,
చంద్రాఽస్యకంఠంబు శంఖసమానంబు,
రమణిజంఘలు మకరములఁ బోలుఁ,
గామినిపాదముల్ కచ్ఛపసమములు,
కోమలిదంతాఽళి కుందపాళి,
బాలికకచములు నీలోపమానంబు,
లమరఁగా నిధిసప్తకము విభూతి

తే॥ గీ॥ సంగములఁ బూనియును ముకుందాభిధాన
నిధినిఁ దనయందుఁ బూనదు నీరజాక్షి,
వర 'ముకుంద' నామమున నేఁ బరఁగు చునికి;
స్త్రీలు వరుపేరు నుడువను సిగ్గుపడరె? ౭౪

తే॥ గీ॥ వజ్రహారాన్వితం బైన వనితకుచయు
గంబుతోడను దుల్యంబు గాఁ దలంచి
వజ్రనిర్భిన్న మై నగవ్రాత మిలను
గూలి, ధృతి దూలి, గతి మాలి, జాలి నొందె. ౭౫

కం॥ నిజమె కద! కాను సన్నము
గజయానకుఁ గల్గి యుంట, కచకుచజఘన

ప్రజనిజభారముచే న
య్యజకృత మది యేమొ! తాళు టది నిజమె కదా! ౭౯

క॥ కాంచినిఁ గాంచిన నాసతి
కాంచినిఁ గాంచినసమంబె కద! హస్తిగిరి
పాలించితగతిఁ గుచగౌరవ
చంచద్వైభవవిలాససహితం బగుటన్. ౭౭

క॥ కల నైనఁ గాని న న్నా
జలజాఽయతనేత్ర పాయఁ జాలక వక్ష
స్థలమందే యుండును; నా
లలనను నేఁ జూడ కెట్టులను నిల్తు నృపా! ౭౮

ఉ॥ రామవసుంధరాఽధిప! మరాళవిరాజితయాన యిందిరా
రామకు నిర్నిమిత్త మపరాధము సేసినపాప మిప్డు నన్
గామశరస్వరూప మయి గాసిలఁ జేయుచు నున్న దయ్యొ! యా
మామహిళావతంసము నమందగతిన్ జని తోడి తే గదే! ౭౯

మ॥ అనుచున్ గేశవుఁ డాన తిచ్చిన నమందాఽనందచేతస్కుఁడై
మనుజాధీశుఁడు వల్కె నిట్లనుచు నామానమానినీరత్న మే
జనమాత్రుండను నాకు నెవ్విధము సాక్షాత్కార మౌ; నైన నా
మెను వైకుంఠముఁ బోయి పిల్వఁగను స్వామీ! నేను శక్తుండనే! ౮౦

॥ అనిన రమాధవుండు క్షమాధవున కి ట్లనియె. ౮౧

పంచచామరము॥ నృపాలచంద్ర! నన్ను బాసి నిల్చి యుండ నోపునే!
క్షపాదినంబు లెంచ కీరసాగ్రదేశమందుఁ దా

నపారమోహమానసాబ్జయై పయోధికన్య ది
గ్ద్విపాధిరాజయాన మద్గవేషణం బొనర్పదే? ౧౨

తే॥ గీ॥ కాన నీ వేగి భూమిలోఁ గాననములఁ
బురములందును మునులకాపురములందు
వెతకి తోడుక రమ్ము! యీవెతకుఁ జాల
జాలి నొందెద; నిఁక నోర్వఁ జాల నయ్య! ౧౩

చ॥ అని తన వ్రేలిముద్రిక నృపాగ్రణిచేతికి నిచ్చి పచ్చవి
ల్తునివిషజాతతీవ్రతరదుస్తరశాతమహోగ్రబాణసం
జనితకరాళకీలలు రసాధవ! యోర్వఁగ లేను; ముద్ర యీ
వనితకు నిచ్చి తోడుకొని వచ్చిన నీ కొనఁ గూడుఁ బుణ్యముల్. ౧౪

కం॥ అనినంతనె నృపవర్యుఁడు
వినయంబున హరికి మ్రొక్కి వీడ్కొని చని యం
జనగిరినికటంబునఁ గల
వనజాకరతీరభూమివనముల నెల్లన్. ౧౫

కం॥ వెతకుచుఁ జని ముందట నొక
వితతోజ్జ్వలవిస్ఫుటారవిందామందా
యతజలజాకరమును భూ
పతి గనుఁగొని విమలసలిలపానేచ్ఛఁ జనెన్. ౧౬

శా॥ ఆకాసారసమీపభూమిని వయస్యారత్నముల్ గూడి నా
ళీకావాసవిలాసినీమణిని జాలిన్ దూల లాలించున

స్తోకాఽరావము నాలకించి సతు లిచ్చో నెవ్వరో? యిందిరా
రాకారాజనిభాస్య యేమి! యిటకున్ రాఁ బోలు నంచున్ జనెన్. ౭౭

క॥ అంతట వచ్చెడుపృథ్వీ
కాంతుని శ్రీకాంతు గని యకారణ మిత్రుం డే
కాంతారమునకు వచ్చెనె!
కాంతునిపనుపునను వచ్చెఁ గావలె ననుచున్. ౭౮

మత్తకోకిల॥ రాజచంద్రునిరాకఁ గాంచుచు రాజసోదరియున్ సఖీ
రాజవక్త్రిను జూచి యి ట్లనె రామ! యెవ్వరొ! కాని స
ద్రాజసన్నిభ తేజుఁ డీతనిరాక యెందుకొ? సారరా
డ్రాజభక్తనిభప్రభావవిరాజమానుఁడు చూడవే! ౭౯

చ॥ సనకసనందనాదివరసంయమివర్యులలోన నెవ్వఁడో!
ఘనుఁ డటు గాక యుండిన సఖర్వసుపర్వమునీంద్రచిహ్నముల్
మనుజుల కేల కల్గు? ననుమానము లేదితఁ డచ్యుతాంఘ్రిజీ
వనరుహభక్తుఁడే! నిజము; వారిజనాభుఁడు పంపెఁ గావలెన్. ౮౦

క॥ అని యివ్విధమునఁ జెలితో
ననుచుండఁగ భూవరుండు నల్లన నికటా
వనికిన్ జనినను గని శ్రీ
వనితామణి వల్కె నిట్లు వసుధాధిపుతోన్. ౮౧

క॥ ఏ సేతు? నిన్ను జూచి
ధారుణిపతి వనుచు ...ఁచె ధరణీస్థలిలో

మారరమణుని జూచితివే!
కూరిమితోఁ జెపుము వేఁడుకొనియెద ననినన్. ౯౨

కం॥ నా పేరు 'రాముఁ' డందురు
భూపతికులజుండ; దేవపూజ్యుం డదుగో!
నీపెనిమిటి గలఁ డమ్మా!
యీపర్వతగహ్వరమున నిందునిభాఽస్యా! ౯౩

కం॥ అని హరి తన కిచ్చినయా
ఘనమణిసంచయయుతోర్మికను నిందిరకున్
వినయంబున నొసఁగుచు నా
జనపాలుఁడు సాఁగి మ్రొక్కి సన్నిధి నిలిచెన్. ౯౪

ఉ॥ ఆనవరత్ననూత్నఘటితాంచితకాంచనచంచదూర్మికన్
మానలినాక్షి గైకొని జనార్దనుసంగుళిభూషణంబు! యా
మీనతురంగపుంగవుఁ డహీనశరయానుఁడు లెస్స యుండెనే?
తా నెట నున్నవాఁడో! యిఁక నొంపక తెల్పవె! నిన్ను వేఁడెదన్. ౯౫

చ॥ హరి నిను వ్రేల నుంచుకొని యంబుధిలో వటపత్రతల్పమం
దరుదుగ మాళ్ళక్రిందఁ దనహస్తముఁ జేరిచి పవ్వళించున
త్తఱి భవదీయసంగమునఁ బో జలరాశివతంసుఁ డమ్మయిన్
ధరణి 'సముద్రుఁ' డంచు నభిధానము నందెను ముద్రికోత్తమా! ౯౬

వ॥ ఇవ్విధంబున నమ్ముద్దుటుంగరంబును గరంబు వినుతించి కన్నుల నొత్తి
కొని చెక్కుల హత్తించి యక్కునన్ జేరిచి యక్కువలయాక్షి
మిక్కిలిమక్కువతో ని ట్లనియె. ౯౭

శా॥ నే నే మంటి విధాతృతాత? సపుత్ర- నీవే కదా! సాక్షి తా
నే నాపూఁద దయావిహీనమతి వై నిష్కారణంబే ననున్
దీనత్వంబునఁ గుందఁ జేసెఁ గదే! దివ్యోర్మికారత్నమా!
నే నేరీతిఁ దరింతు మన్మథశరాగ్నిస్ఫారకీలాఽఽవళిన్? ౯౮

కం॥ అని మఱియు రాజపుంగవుఁ
గని నీరేజశయన యనఘా! నిను 'నే
మను' మని హరి దాఁ బనిచెను
వినిపింపు గదయ్య! రామవిభులాఽధిపతీ! ౯౯

కం॥ దానేనసూను! సూనవి
తానేషునమానరూప! ధరణీభృన్మౌ
ళీనాతిగిర! ధీరజ
నానూనసరోజషండహారి! హరిశౌర్యా! ౧౦౦

కం॥ శేషాహిరాజశయనువి
శేషాంచితవార్తఁ దెలిపి చిత్తాంబుజసం
తోషముఁ గావించితివి వి
శేషగుణకలాప! రూపజితసుమచాపా! ౧౦౧

కం॥ నిను గన్నతల్లిదండ్రుల
ఘనతరపుణ్యప్రభావగరిమం బిలలో
వినుతింపఁగ ననిమిషవర
వనభవభవభవుల కైన వశమె? కృపాలా! ౧౦౨

శా॥ అన్నా! రామనరేంద్రచంద్ర! హరి యే మన్నాఁడో! కా నన్ను ర
మ్మన్నాఁడా? దయతోడఁ దెల్పగద వయ్యా! వేఁడెదన్ నిన్ను నా

యన్నా! నీవు మహాభూరంభుఁడవై యాశ్రితాంఘ్రి సుస్వరూపము శ్రీ
మన్నారాయణపాదభక్తిసుసామ్రాజ్యంబు నై యుండుమమ్మా! ౧౦౫

క॥ రమ్మనెనా? నాఁడే నే
రమ్మనెనా? తనకు నాకు రమణుం డేటి కిలం
రమ్మనెనా? నను మరచె
రమ్మని హరి తనభుజాంతరమ్మున నిలుపున్! ౧౦౬

వ॥ అనిన రమాకాంతకు క్ష్మాకాంత యిట్లనియె. ౧౦౭

క॥ అమ్మా! నిన్నిఁక రమ్మనె
నమ్మా! యామాధవుండు నను మానసము లే
దమ్మా! మదిలో నిజ మను
కొమ్మా! నామాట నమ్ముకొమ్మా! కొమ్మా! ౧౦౮

క॥ రావమ్మా! పోవున నింక
నీవల్లభుఁ డెపుడు చూచు నీరాకకునై
భావభవాంబకనిహత
భావుండై; వేగ పదవె! పదపదవె సుదతీ! ౧౦౯

వ॥ అనిన రమాదేవి యిట్లనియె. ౧౧౦

క॥ వనమాలి "నాకు ననవా
యినివి విన్నాఁ బాసి యుండ నిది నిక్కముగా
మనమున నమ్ముమ్మ" మ్మని నను
దనయెదఁ జేర్చుకొని మాటఁ దప్పె నమ్మా! ౧౧౧

తే॥ గీ॥ ఏమి చేతును? నే నింక రాజభామ!
నైన మింత్రైన దయ లేక తప్పు లేని

మాట చేపట్టి నన్నొంటిపాటు విడిచి
చనియె నీక నేను వచ్చినం జక్క నగునె? ౧౧౦

తే॥ గీ॥ అనుచు నీరీతిం బల్కి యవ్వనజభవన
మనుజవరునకుం దనచేతివనజ మిచ్చి
"దనుజహరునకు నొసంగుచుం దనుజవనజ
ఘనశరాఽగ్నికి నోర్వ తే" ననుచుం జెప్పును! ౧౧౧

వ॥ అని యిప్పగిదిం బుత్త నిందిరాదేవి పల్కిన "శ్రీమన్నారాయణుండు నన్ను
మన్నన సేసి యక్కన్నియ యెందున్న వెదకి తోడుక ర" మ్మనియె;
నిప్పు డీయమ్మ రాను సమ్మతింప "కర్తృమ్మె నూరక పో" మ్మను
చున్న "దమ్మాసపునకు మనంబు సమ్మతంబు గా నెవ్విధంబునం
జెప్ప వలయు" ననుచుం జింతాక్రాంతుం డై నిలుచున్న
భూకాంతునకు శ్రీకాంత వెండియు నిట్లనియె. ౧౧౨

ఉ॥ మానమునం జింత నొంది యనుమానము సేసెద వేల యయ్యా! నీ
మనుకి నె వస్తుం గాని యురకించద బ్రాస్యంపు తప్పు లేనిదే
నను విడ నాడి మానసునిబ్రవరంబుల పాలు సేసి తాం
జనె నీక నేను వచ్చిన ననుమ్మాత నొందం డె యప్పటంతకున్. ౧౧౩

తే॥ నిజ ప్రో నయ్యా! పోయి "నా నేర మేమి?
తప్పు లేనిదె మనె నాగ్ని కొప్పగించి
చనితివే మా నయము చాలు చాలు ననుచుం,
దోయజాఽంబుమ నిమ్ముం జాల చూంచి" ననుము! ౧౧౪

క॥ అని యివ్విధమునం బల్కిన,
జననాథుండు ప్రమోకి లేచి శశ్వద్భక్తిన్

జననీ! నీయాజ్ఞను నేఁ
జనియెద సెల వొసఁగు మనిన జలజజ యనియెన్ ౧౧౪

క॥ ఈసారిమాత్రమునకున్
వేసారక పోయి రమ్ము వేగిర మిఁక నో
భాసురగుణరత్నాకర!
దాసావనధుర్యునకును దండము సెపుమా! ౧౧౫

చ॥ అనిన మహాప్రసాద మని యజ్ఞముఁ గైకొని సత్వరంబునన్
జనియె హిరణ్యభూమిధరసన్నిభ హైమ [illegible] చుట్టు యం
జనగిరిత్రోవఁ బట్టె; మును శౌరికి నాఁగ వసూనిచంద్రుఁ డా
యనిమిషసూన మిచ్చుటకు నంబరవీథిని వచ్చినట్టులన్. ౧౧౬

ఉ॥ ఆనరనాథపుంగవుఁడు నజ్ఞముఁ గైకొని పోవు చుండెఁ ద
త్ప్రసూనమనోజ్ఞవాసనఁ గిశోరసమీరుఁడు గొంచుఁ బోయి యా
దానవవైరిసన్నిధి నుదారతఁ జేర్చినయంతలోన "నమా
మానిని వచ్చె నిక్క మనుమానము లే దిఁక" యంచు దిగ్గునన్, ౧౧౭

ఉ॥ లేచి సమస్తదిక్కులఁ జలీకృతపక్ష్మవిశాలనేత్రుఁడై
చూచి రమావిభుండు నిజసుందరిఁ గానక యేమిమాయయో!
తోఁచదు, భామహస్తగతతోయజసౌరభ మొప్పు వచ్చె? నేఁ
జూచినఁ గాన రా దెచటఁ; జోద్య మి దేమొకొ! యంచుఁ [illegible]
౧౧౮

సీ॥ 'తనతల్లి నెడఁ బాసి చనె' నంచు మదనుండు
వనజాస్త్రములఁ బూని వచ్చె నేమొ!;

పవిత్రవాసనఁ గొని పద్మగంధం బొసఁ
గించ మారుత మేగుదెంచె నేమొ!;
సతి నన్ను వెదకుచుఁ జనుదెంచి యీమహా
శిఖరిసమీపంబుఁ జేరె నేమొ!,
పిలిచినఁ దా రాక పృథ్వీశుచేతికి
లచ్చి నలిన మీయఁ దెచ్చె నేమొ!

తే॥ గీ॥ రాకయుండిన నీసరలోకమునకు
మాకరాంభోజకంజాత మేకతమున
వచ్చెనో కాని తెలియ దీవార్త యనుచు
నుండి నృపుఁడు దవ్వుల వచ్చుచుండఁ గనుచు. ౧౨౦

కం॥ ఏమనె? నేమనె? నయ్యా!
రామావనిపాల! వేగ రా గమ్మ్రజ్ఞా
తామలగృహ మేమనె? ని
న్నే మను మనె? మఱియు నన్ను నేమనె? నయ్యా! ౧౨౧

సీ॥ కుశలమా! రమకు మాకుశలంబు నడిగి నీ
కు సెల విచ్చెన! బుద్ధకుశలధుర్య!
రమణి, మత్ప్రాణహారిణి, "శ్రీహరి దె నే
గ" మని పూజించెనె! ధరాకమూసింహా!
రాజీవసద్మ, తారాజీవి తేజాఽఽనస్య,
రాజీవ మంపెనా! రాజరాజ!
దరి లేని విరహాబ్ధిదరిఁ జేరు టెట్లొ? నుం
దరి రాక యున్నఁ జౌదరికుమార!

తే॥ గీ॥ పుండరీకాక్షి నాదంత నుండకున్నఁ
గాండజాతాస్త్రకాండప్రకాండములకు
బెండువడి గుండె పెదరక యుండు టెట్లు?
మండలాధీశ! యేది వేసంతగమున? (౧౧౧)

కం॥ అని యివ్విధమునఁ బలుకుచుఁ
దనరాకకు నెదురుసూచు తా[illegible] చెం
తను జేరి మ్రొక్కి యిట్లనె
వనజము చేఁ బట్టి రామవ సుధాంగనకుఁ (౧౧౨)

కం॥ దేవా! నీయాజ్ఞను జని
శ్రీవనితను జూచి నీవు చెప్పినయట్లు
దేవికి నంగర మొసఁచు
రా నమ్మా! 'నీవిభుండు ర మ్మనెను' ననన్ (౧౧౩)

కం॥ మనమునఁ దన్ను విడిచి చనె
ననుఖేదము, పిలువఁ బనిచె ననుమోదము, రెం
డును బెనఁగొన వనజేక్షణ
కనుఁగవ నులివెచ్చనీరు గ్రమ్మఁగ ననియెన్. (౧౧౪)

శా॥ అయ్యో! బూటక మేల? శౌరి నను ర మ్మనె[illegible]! [illegible];
నయ్యో! యెక్కడిజోలి; నీ వెవఁడ వో! [illegible]; [illegible]
నయ్యో! నాయెడఁ గోపగించి దయ [illegible]
యియ్యారణ్యముపాలు సేసి చని నేఁ [illegible] (౧౧౫)

కం॥ తలిదండ్రులనా! యెఱుఁగఁడు,
కులగోత్రముఁ దెలియఁ డతఁడు, గుణహీనుం డౌ

వలపుగీతి ఘనభాగ్యసంపదలు
బలియును పిశాయుండ గతనపాకియు మఱియున్. ౧౨౭

సీ॥ 'మేనమామ' యని యుంచు కైన లోనెంచక
కంసభూపాలుని హింస సేసె;
స్త్రీ, 'బాల', యనియెంచిచింత యింతయు లేక
తాటకి గాత్రంబుఁ దఱకఁగి వేసెఁ;
వనవాసభక్తి సంతతపారవశ్యంబు
వక్షస్థలమునందు శ్రీవాసంబు మాపె;
బాలకుండని మది భావించి చన్నియఁ
బోయునపూతనప్రాలు వడంచె;

తే॥ గీ॥ బిచ్చ మడిగిన లేనన కిచ్చు బలియు
నతనిఁ బాతాళగతముగా నణఁగఁ ద్రొక్కె;
నింతనిర్మోహిసా చెప్పు నెంచఁ గరుణ
గల్గు నాయెందు నిద నింత గాక! యనుచు. ౧౨౮

తే॥ గీ॥ చంద్రబింబాననన్న సిను జాల చాల దూఱక
"రాను బాపుర్కఁ దనచేతిరవ్వ కోర్వఁ
జాల; మాటలింక చాలింకఁ జాలు" ననుచు
జ్జుముఖ్ఖను ముంకి మ్రొక్కించు నిడుగో! ౧౨౯

మ॥ అనినన్ బంధుసంభూతి లోకము మొగి నిష్ఠానంబునన్ గూర్చి మ
జ్జనసిక్త భాగీరథి నంచు మాధుర్యము మనస్తాపంబుతో నేసినన్.
వనజాతి ప్రసన్నాదక్షమున్ వగల సర్వజ్ఞుండునై మూర్ఛఁ జెం
దినచందంబున నిన్వశయ్య నవ్రుమన్ దేహంబుఁ దాఁ జేర్చుచున్. ౧౩౦

ఉ॥ హా! యని నిన్ను మూయు; ననూహా! యని నవ్వు, నిం గట్లు నేను న
గున్యా! యని మోము వంచు; మన నర్వ దశహా! యని చింత నొందు;నా
హా! యని వేగ లేచుఁ; జెలియా! యని దిక్కులు సూచు; వేగ రా
వే! యని పిల్చు; నుస్సు రను; వేసరుఁ;దా శయనించుఁ బాన్పునన్. ౧౩౧

కం॥ హరి యివ్విధమునఁ గేవల
సరుచందము వెతల నంది సరనాథునిచే
సరసీరుహామున్ గైకొని
కర మరుదుగ నిట్లు వల్కెఁ గమలముతోడన్. ౧౩౨

సీ॥ దర్పకోద్దండదోర్దండమండితకాండ!
కాండరుడ్జాండాదికారణంబ!
తతవె యుతవిరాజితమహోన్నతహంస!
హంసోదరైకరిరంసహృదయ!
భవశిరోభవధునీభవనవాంబుజరాజ!
రాజానుజాతాతిరమ్యధామ!
మధురసన్మధురసోన్మదయుక్తబంభర
భరణ! విభ్రాజితభర్మగర్భ!

తే॥ గీ॥ శారదా, శార, శరదభ్ర, చంద్ర, చంద్ర,
చంద్రికా, సాంద్రచంద్రోప, లేంద్రసామ
జేంద్ర, నిస్తంద్రభుజగరాజేంద్ర దేహ!
లసదమితశుభ్ర దేహోపహాసధామ! ౧౩౩

కం॥ కమలాంకవదనకాతర
కమలాక్షినిభాక్షివిమలకమలాలయశ్రీ

కమలకు శుభమే కద! యో
కమలాన్వయకమలరాశికమలవిరోధీ! ౧౩౪

మ॥ రమ నీయందు జనించినందువలనన్ రంజిల్లు నీపోలికల్
విమలాఽస్యాక్షికరాంఘ్రియుగ్మములు భావింపంగ నాకన్నులన్
గమలాదేవినిఁ జూచినట్లు యగు ని స్సన్దోన్న నికష్ఠంబు సం
భ్రమ మందెన్ జుమి! నాహృదబ్జ మిపు డో రాజీవరాజీశ్వరా! ౧౩౫

కం॥ చక్రాంగప్రియమవు గద!
చక్రాంకుఁడ సుమ్మి! నేను సరసీరుహాభూ!
చక్రాధిప! స న్నాశ్రీ
చక్రస్తనిఁ గూర్చి ప్రియము సల్పం గదవే! ౧౩౬

కం॥ అని వనజము నివ్విధమున
వినుతించి మురాసురారి వేసరి చింతా
వననిధినిమగ్నచేతో
వనజుం డై రాజువదనవనజముఁ జూచెన్.

ఆశ్వాసాంతము.

మ॥ రవిపుత్రార్ణవసోమ! సోమసవభుగ్రాజాగ్ర్యభూషాగ
స్తవనీయోజ్జ్వలపాద! పాదతల[illegible]
నివరాంభోరుహపాణి! పాణిస్ఫురితోర్ణదా[illegible]ర ద్విష:
జవిదారోద్ధతపత్రి! పత్రివరరాజత్సైంధవారోహణా! ౧౩౮

ఉత్సాహ॥ ఖగసురారివరవిదార! కలితసారకాంచనో
త్కరసితారదశశతారదనగరాగవింద! సా
గరగభీర! నగసుధీర! ఘనవినీలకేశసుం
దరశరీర! హారశోభనవికాసహార! భూధరా! ౧౬

గద్య.

ఇది శ్రీరామచంద్రపదారవిందమకరందరసాస్వాదనతుందిలేందిందిరాయమానమానససుధామనుసంగశ్రీగపారావారరాకాసుధాకర రామభద్రపాలసుపుత్రపవిత్రచరిత్రశ్రీణాం ధన్యగీర్వాణచణరామచంద్రావనీపాలవిరచిత శ్రీమదలమేల్మంగాపరిణయం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము సంపూర్ణము.

చతుర్థాశ్వాసము.

కం॥ శ్రీకోసలరాష్ట్రనయార్యా
లోకనవికచాబ్జ! శోకలోచన! విలస
త్పాకాహితలోకాహిత
లోకాహితఖగేంద్ర! సకలలోకనరేంద్రా! ౧

తే॥ గీ॥ అవధరింపుము! యటమీద సజ్జనాళి
యేమి సెప్పెను! సురసంయమీశ్వరునకు;
వినఁగ నవి నాకు వివరింపు విస్తృతముగ
సూత! సముపేతహరికథాఖ్యాతచరిత! ౨

కం॥ అన సూతుఁడు శౌనకముఖ
మునికులతిలకులను గాంచి ముదితాత్ముండై
"వనజోదరుదివ్యకథల్
విన వలసితి రేని మీరు వినుఁ"డని పలికెన్. 3

ఉ॥ రామధరాధినాయకుని రాజనిభాస్యముఁ జూచి శౌరి "నేఁ
బామును బట్టెదన్, జ్వాలను బట్టెద, సంగజు నైనఁ గొట్టెదన్,
భామరో! నిన్ను బాయ నని బాసలు సేసెద నంటి" వంచు నా
శ్యామకుఁ జెప్పి పిల్వు మొకసారిఁక వేఁడెద నిన్ను భూవరా! ౪

మత్తకోకిల॥ అనుచు నాసతి యిచ్చినన్ సిటలార్పితాంజలిబంధుఁడై
మనుజనాయకుఁ డిట్లు పల్కె సమంద వాగ్విభవంబునన్

దనుజమర్దన! యిష్టంబున దాసునికిఁ బ్రియమారఁగాఁ
జనునె? నీ విపు డాన తిచ్చిన సత్వరంబున నేగెదన్. ౭

కం॥ మీయాజ్ఞోల్లంఘనమును
జేయఁగ నే నెంతవాఁడ శ్రీవర! మును నేఁ
బోయిన రా ననెఁ గద! "వేం
చేయఁగవలె మీ రె యటకు శీఘ్రం" బనినన్. ౮

మ॥ హసనాంచన్ముఖుఁ డెంచు ధైర్యసాధనుం డాస్యాదిగుణ యుక్తుఁ డే
ననమానస్త్రాంబకుబాధ కోర్వక నితాంతాసక్తి నా పత్నిసే
ననమానోజ్జ్వలబుద్ధిధుర్య! విను నాయుత్య! యీశరామండలిన్
రసికుల్ విన్నను రామ రామ! నగరా! రామావనీపాలకా! ౯

కం॥ అలు గనుక నీవె చని యా
కుటిలాలకతో "మహాగ్రికసుమా-యుధదు
ర్ఘటపటుశరపీడితహా
త్పుట మిఁక నెటు లౌనో? చూచి పొమ్మ"ని సనుమా!. ౧౦

చ॥ అనిన నమస్కరించి దరహాసమనోజ్ఞముఖారవిందుఁ డై
చనియె నదభ్రవేగజితసౌరభవాహుఁడు నై ముదంబుతో
జనవరుఁ డచ్యుతాంఘ్రియుగసారసభక్తినియుక్తమైజహృ
ద్వనజవికాస మొంద వనవాటికి నిందిర యున్న చోటికిన్. ౧౧

ఉ॥ పోయి సరోజమందిరకు భూవరుఁ డచ్యుతపాదనిశ్చల
స్థాయదనారతోత్కలితభక్తిహృదబ్జుఁడు మొక్కి-నన్; హరి

ప్రియుని నాదరించుచు "సుతేష్పృహ నాసనాంగముఁ జేసెనే?
నాయకుఁ డెట్టివాఁడొ? కరుణాఘనుఁడే నను బిల్వ నంపెనో? ౧౦

కం॥ బొంకిన నఘు మనుచును బుధ
శంకరు లను చుండ వినవె! జననాయక! మీ
నాంకగురుం డే మనెనో?
బొంకక నాతోడఁ దెల్పి పుణ్యముఁ గనుమా!" ౧౧

కం॥ అన విని జననీ! నీ విటు
లనఁ దగునా! దాసజనుని; నచ్యుతునా వే
దన యే మని చెప్పుదు? "రా
నని నిందిర"యనిన మూర్ఛ నప్పుడె చెందెన్. ౧౨

ఉ॥ అంతట మూర్ఛఁ దేరి నరకాంతకుఁ డల్లన జేర్చెన్ ధరా
కాంతపయిన్ ఘటించి తనకంపము నొందఁగ లేచి "యింక నే
నెంతకు నోర్తుఁ గంతుపితృశేషుపితాంకనితాంతతాపసం
క్రాంతహృదబ్జ! ఇట్టి దయ గల్గినఁ గన్నులఁ జూచి పొమ్మనెన్ ౧౩

చ॥ "నిజముగ నేఁటినుండి యిఁక నిన్నెడఁ బాయను నమ్ము"మంచునా
గజగమనాలలామకును గట్టిగఁ దెల్పుము; "నమ్మకున్నఁ బు
ణ్యజనచయఘ్నకిల్బిషము నందెద"నం చను; మిందు కాసతీ
వ్రజమణి నమ్మకున్న "నను వానిగ వ్రాసిన"దంచుఁ బల్కుమా! ౧౪

వ॥ అని మఱియును నిట్లనియెను. ౧౫

తే॥ గీ॥ నిక్క మీమాట నమ్ముమమ్మ! సిరిభుండు
నీవు రాకున్న నిమిషంబు నిల్వఁ డచట

వచ్చు నీచెంత కిప్పుడె మచ్చెకంటి!
జాగు సేయక రావమ్మ! వేగముగను. ౧౬

క॥ అన విని "పుణ్యజనంబులు"
ననఁగా విను యాతుధాను లయ్యా! నృపాలా!
"వన" మనఁగా నుదకంబును;
హాససనివాసముల కతని కవి యోగ్యము లే ౧౭

క॥ "మాధవుఁ" డనునామము మా
యాసవుఁ డై యునికిచేత నన వలసెఁ జుమీ!
యీధారుణి వేధస్సుమ
మేధానిధు లతనిమాయ మించఁగ గలరే! ౧౮

చ॥ ఇతరజనవ్రజంబు ధరణీశ్వరచంద్ర! "దరాఽదిశోభితాఽ
యతకరిరాట్కరోపమభుజార్గళభూరితరప్రతాపని
ర్జితమహితామరాహితవరేణ్యుఁ" డనంగఁ బ్రసిద్ధుఁ డైనయా
చ్యుతుఘనమాయ దాఁటుటకుఁ జోద్యము గాదఁట! యెన్ని భంగులన్ ౧౯

తే॥ గీ॥ రామభూమీశ! హరిమాయ లేమి సెప్ప
నద్భుతంబులు; "సర్వజ్ఞు లైనయట్టి
మునుల నెల్లర మోహితాత్ములుగఁ జేసె"
నన్న నెవ్వరివశ మగు నన్న! యానిన. ౨౦

క॥ లే దమ్మా! "హరి మిథ్యా
వాదుండును గాఁడు, సత్యవాక్యుం" డనుచున్

వేదంబులు వలుకును; మీ
పాదంబులతోడు పిలువఁ బనిచెను నిన్నున్. ౨౧

మ॥ నను జాలన్ బ్రియవాక్కులన్ బిలిచి శ్రీనాథుండు "నాయన్న! నా
వనితన్ దోడుక రమ్ము పో" మ్మనిన నవ్వా! వచ్చితిన్, నీవు "రా"
ననుచున్ నన్ను నిరాకరించినను నే నచ్చోటి కేచందమున్
జనుదున్? "నన్ దయఁ జూచి ర" మ్మని నమస్కారంబుఁ గావించినన్
౨౨

మ॥ శతపత్రాంచితపత్రలోచనము లాజ్ఞాపించె జానిపై నిల్పి యో
క్షితినాథేశ్వర! నీమనోదృఢత, నీశీలంబుచే, నీమహా
ద్భుతనిశ్చంచలభక్తి, మెచ్చితిని; నీతోఁ గూడ నే వత్తు; న
చ్యుతుఁ డే మన్నను నీదె భారము సుమీ! క్షోణీసతీసాక్షి గాన్ ౨౩

కం॥ లేచి దిగ్గుమని యా
వనజాలయ వలులు రామవసుధాధిపుఁడున్
దిన వెంబడి రాఁగను సం
జనశైలారోహణంబు సల్పఁగఁ దొడఁగెన్. ౨౪

సీ॥ నలయేటినీటిలోపల మోముఁ గని యున్న
లాంచి తాబ్జం బని యందఁ బోవు;
మగలకాల నూగారుజిగినీడ గన్పింపఁ
గాలాహి యని చాలఁ గలువడించుఁ;
గలుస రాచలువ మెట్టులఁ దోఁచునదరి క్తి
మము కోకనదము లన్ భ్రమ వహించుఁ;

దతసానుగత మైనతనులతొద్యుతిఁ గాంచి
హైరణ్యభూధరం బని తలంచు;
తే॥ గీ॥ నిందిరాకాంత హృదయేశసుందరాంఘ్రి
జలరుహార్పితనై జనుస్వాంత గాన
ముగ్ధచందానఁ దసతినూస్నిగ్ధరుచులు
దెలియఁ జాలక చనియెఁ గుతుకంల నుక్కు. ౨౫

సీ॥ కంఠీరవసమీపఘనసారతలువుల
నలరుచుండెడిమహాకిలభములను,
గాంచనసుమనికటాంచితొజ్జములమీఁదఁ
జెలరేఁగి విహరించునలికులముల,
సాంకవపరిమళాఽసన్నచంచద్బింబ
ఫలము లాసించెడిచిలుకగముల,
వల్మీకనిర్గతవ్యాళోగ్రభోగాగ్ర
ములఁ జెరించెడికోకములగణంబు,
తే॥ గీ॥ నచలమునఁ జూచి చనుచుండునటులనుండు
నడుము, తొడలును, నడుపంద, మడలుముక్కు,
వదన, నులకలు, గంధంబు, పెదవి, పల్కు,
నాళి, గాగారు, కుచములు శోభిలంగ. ౨౬

క॥ ఇవ్విధమున నృపుతో నా
జవ్వని యచలంబుపైకిఁ జనుదెంచునెడన్.
దవ్వులఁ గని ముసిముసినగు
నవ్వుచు హర్షించుచుండె నగధపుఁ డంతన్. ౨౭

సీ॥ ఇందిరాలపనారవిందంబు సెలఁగె గో
విందదృగ్విభానువితతిఁ జూచి;
కమలాసతీనేత్రకుముదముల్ వికసించె
స్వామిసుందరవక్త్రసోముఁ జూచి;
క్షీరాబ్ధిజావచఃకీర మానందించె
మాధవాధరబింబమహిమఁ జూచి;
శ్రీతరుణీమనశ్చాతకం బలరె శ్రీ
హరిదివ్యతనువారిధరముఁ జూచి;
తే॥ గీ॥ యీడు లేనట్టిమహాయనీడజార్వ
జడధికన్యలు సంతోషపడుటఁ జూడఁ
బుడమిఁ జేఁ దైనరాముఁడు పూర్వజన్మ
మునఁ దపం బేమి సేసెనో! మునివరేణ్య! ౨౮

కం॥ నారద! యీరీతిగ శ్రీ
నీరదనిభవేణి వోయి నీరజనాభున్
జేరి దరస్మితముఖపర
సారస మలరంగ మ్రొక్కె-నదమలభక్తిన్. ౨౯

ఉ॥ నీజనకుండు, నీసుతుఁడు, నీయనుజన్ముఁడు, నీవు నెప్పుడున్
రాజితజీవనంబు నభిరామమహోజ్జ్వలసుందరత్వమున్
భ్రాజిత మావసువ్రజము భాసురసంపదలెల్లఁ గల్గుచున్
దేజము నొందుమీ! యనుచు దీవన లిచ్చె సరోజనాభుఁడున్. ౩౦

కం॥ సదయుం డై కరముల నా
మదవతి లేవంగ నెత్తి మందస్మితస

ద్వదనాంభోజాతంబునఁ
గుదనగొనఁగాఁ గౌఁగిలించుకొనిరి రమయున్. ౩౧

ఉ॥ దేవ! మహానుభావ! సతతదీనజనావళిఁ బ్రోవ దైవమే
నీవు గదా! యటంచుఁ గృతనిశ్చయులై కలుషాపహర్తలౌ నిను నీ
సేవ లెలుంగ నట్టియవిశిష్టజనంబుల నెల్ల నక్కృపన్
గావవె! యన్నమాత్రమున నాయెడఁ గన్నడ సేయ న్యాయమా. ౩౨

కం॥ నీమనసు రాక యుండిన
భామిని! యిది గూడ దనుచుఁ బల్కిన విని నీ
నామీఁదఁ గోపగించుచు
స్వామీ! న న్నొంటి విడిచి చనఁగాఁ దగునే; 33

ఉ॥ దుర్గమశైలసంయుతము దుస్సహభూరిగభీరనిమ్నగా
వర్గనిరర్గళోగ్రమృగవారసిహారభయంకరంబు నౌ
మార్గముఁ బట్టి వచ్చి యసమాననగీంద్రముఁ జూచి యీనగాం
తర్గతకందరాంతరమునన్ విభుఁ డుండు నటంచు నమ్ముచున్. ౩౪

తే॥ గీ॥ ఈమహాపర్వతసమీపభూమి నొక్క
కమలకల్హారకైరవకలితమైన
విమలకమలాకరముఁ గాంచి ప్రియము దనరఁగ
నచట నుండఁగ సర్వంసహావిభుండు. ౩౫

చ॥ కరుణ దలిర్ప వచ్చి నను గాంచి నమస్కృతి సేసి "యమ్మరో!
హరి నిను బిల్వఁ బంపె" నని సాంజలి యై నను వేఁడ వచ్చితిన్;

బరమపవిత్రుఁ జేసృపునివల్లనె కాదె! భవత్పదాబ్జముల్
సరసిజనాభ! చూచితిని; సంతస మందితి వంత బాసితిన్ 3౬

వ॥ అని విని కేశవుండు "తరుణాబ్జదలాక్షి! కృపార్ద్రచిత్త వై
ఘనకలుషార్తుఁ లైనజనకాండముఁ బ్రోవు" మటంచు వేడ్కఁనన్
మనమున లేనికోప మొకమాటకుఁ గల్పన సేసి వచ్చినాఁ
డను సుమి! నీయభీష్టముఁ దటాలునఁ దీర్ప నృపాలుపాలికిన్ 3౭

కం॥ ఏలా! యంచును శశినిభ
ఫాలా! మది జాలి మాలి పడకయు వినుమా!
జోలిని విసఁగా నిది కడు
మే లాయె నటంచు నన్ను మెచ్చవె! బాలా 3౮

సీ॥ భక్తుఁ డై, వగతపోయుక్తుఁ డై, సంసార
ముక్తుఁ డై, మత్పదాసక్తుఁ డైన;
విహితుఁ డై, ఘనదానసహితుఁ డై, నిజయశో
మహితుఁ డై, కిల్బిషరహితుఁ డైన;
పూర్ణుఁ డై, గుణగణోదీర్ణుఁ డై, విద్యావి
కీర్ణుఁ డై, జ్ఞానవిస్తీర్ణుఁ డైన;
శాంతుఁ డై, మత్పరస్వాంతుఁ డై, వినయవి
శ్రాంతుఁ డై, సద్గుణాక్రాంతుఁ డైన;

తే॥ గీ॥ యీరసాధీశ కేసరిభూరిమహిమ
మెచ్చి వచ్చితి నిచ్చటి కిచ్చ వుట్టి;
యింక మన మిందు నుండినఁ బంకయుక్త
జనులు సేవించి ముక్తికిఁ జనుదు రబల! 3౯

వ॥ అనిన ముదితాంతరంగ యై శ్రీదేవి యచ్యుతున కిట్లనియె. ౪౦

కం॥ శ్రీహరి! యీమాలికను సం
దేహము! యీ రామనృపతిదివ్యాంగుళికా
వ్యూహము లభిరామంబుగ
మాహాత్మ్యము గల్గునిదెని మాన్య సుగుణకా ౪౧

చ॥ అన విని శౌరి రామవసుధాధిపమూర్తిఁ దలంచి ప్రేమచే పులకితమానసం
జనితసుధారసంబు నెగఁ జిల్కి "రసామయ! నీమనోరథం బెల్లను ని
త్యము దగ వేతు" నన్న, సతి తామది నచ్చినదాన నేమి నాకు? నో
యనఘచరిత్ర! నీశుభపదాంబుజముల్ గనుఁగొంటిఁ జాలదే ౪౨

ఉ॥ ఐన మదీయహృద్వనజమం దొకకోరిక యుండె; నిచ్చి న
న్మానుని జేసితేని బహుమాన మిదెవ్వరి? దయ్య! నీదికా!
దీనశరణ్య! యంచు సతి దీనత వేఁడిన శౌరి చూచి యో
మానవనాథ! వేఁడు మనుమాన మిఁకేటికి? నిత్తు నిక్కమై ౪౩

వ॥ అనిన ౪౪

కం॥ సన్నుతి సేసెద రమయును
బన్నగవరశయన! నీవుఁ బరిణయ మైనఁ
గన్నులఁ జూడఁగ వేఁడుక
యున్నది నను గరుణఁ జూచి యొప్పుమె! యనినన్ ౪౫

కం॥ బాలక! యీమదరోలం
భాలకయుగము నేనుఁ బరిణయంబాడినచో

నీలోకము మన్నిజనికా
పాలోకము సేయుటకును సద్గుణ! చేతుమా! ౪౬.

క౦॥ మనసునఁ గోద వేటికి? యిది
విని యాహ్లాదంబు నొందు వివరించెద; నీ
ఘనతర మగుచారిత్రం
బనఘం బై యొప్పుచున్న దది యె ట్లన్నన్. ౭౪

సీ॥ అగణిత పాంచరాత్రాగమంబునఁ గల
యర్థంబుఁ జెప్పెదఁ బార్థివేంద్ర!,
యస్మదర్చావిగ్రహంబులు నాలుగు
విధము లై యుండును బ్రథితముగను,
'నవి యెవ్వి' యన "స్వయంవ్యక్తంబు, దివ్యంబు;
సైద్ధంబు, మఱి మానుషంబు" ననఁగ,
నందు 'స్వయంవ్యక్త' మది మానిజవ్యక్తి;
యది దక్షిణ నిశంబు లపనియందు

ఆ॥ వె॥ దివిజసిద్ధమనుజనివహంబు లెలమితో
దారు, జాతరూప, తామ్ర, రౌప్య,
శిలల నస్మదీయలలితవిగ్రహరూప
ముల నొసగ్గి ముక్తిఫలముఁ గనిరి ౪౭

క౦ శిల్పిగణముఁ బిల్పించి య
సల్పార్చావిగ్రహములు సవిమలముగాఁ
గల్పింపఁ జేసి నీసం
కల్పం బీడేర్చుకొనుమ! కడు మోదమునన్ ౪౮

చ॥ అన విని సంతసించి యచలాధిపవర్యుఁడు వాసుదేవ! నేఁ
జనియెద నాజ్ఞ యిమ్మనుచు సాగిలి మ్రొక్కినఁ బ్రీతితోడ నా
వనరుహనాభుఁ డాతనిని "క్షేమముగా నిజరాజధానికిన్
జని భవదిష్ట మేమి? యని సాంగముగా నొనరించు"మం చనెన్. ౯౦

వ॥ ఇట్లు భగవదాజ్ఞఁ గొని, ౯౧

కం॥ మానవవర్యుఁడు భక్తిం
బౌనఃపున్యప్రణామపరికలితుం డై
యానతవినిర్గతఘనపవ
మానుం డై వేగ దిగియె మంజులనగమున్. ౯౨

కం॥ మును దా నచ్చట నిలిపిన
ఘనతరచతురంగబలముఁ గైకొని పురికిన్
జనియె, వనమాలితోఁ గడ
చినిముచ్చట నాప్తతతికిఁ జెప్పుచుఁ బిదపన్. ౯౩

కం॥ తిరుకల్యాణమహోత్సవ
పరికరముల నెల్లఁ గూర్చి పరిశుద్ధులు నా
వరపాంచరాత్రవేత్తలఁ
బరమాహ్లాదమునఁ బిలువఁ బనిచి ముదమునన్. ౯౪

కం॥ "బహుళాళ్లకు వచ్చితి" రని
బహుమానపురస్సరముగఁ బార్థివుఁడు దయా
సహితుం డై మణిభూషణ
సహితులఁ గావించి వారు సంతస మొందన్. ౯౫

క॥ హరితిరుకల్యాణోత్సవ
మిరవొందఁగ మాకుఁ జూడ నిచ్చ జనించెన్;
బరమాత్ములు మీరలు మముఁ
గరుణించి మహాత్ములార! కావింపఁ దగున్ ౫౬

వ॥ అనిన విని యప్పాంచరాత్రాగమవేత్త లగుభూసురోత్తము లత్యంతసంభ్రమాయత్తచిత్తు లై, లలితవాక్యంబులఁ దజ్జలనిధిమేఖలాధిపసలలితముఖసలిలజం బాలోకించి, "భవదీయపూర్వకృతాగణ్యపుణ్యప్రభావసంపన్నశ్రీమన్నారాయణకారుణ్యకటాక్షలబ్ధప్రావీణ్యానైపుణ్యంబున నేతత్పుణ్యకార్యకర్తృత్వేచ్ఛ నీమనంబున నుదయించె; నొరుల కేల సంభవించు నికార్యం? బఖర్వసుపర్వాధిపున కైన నంద రాని నిర్వాణరాజధాని చేరువ యై యుండుఁ, గావున నవశ్యం బాచరింపవలయు" నని యానతిచ్చిన; నృపాలోత్తంసుం డనల్పజ్ఞానాధికు లైన శిల్పకారులఁ బిల్పించి, సముచితకాంచనతామ్రమేళనంబుఁ గావించి, శ్రీభూనీళాసహితంబుగా 'శ్రీనివా'సాభిధానవిగ్రహంబును విభాసురప్రభాసింహాసనచ్ఛత్రచామరాద్యనేకమణిగణాగణితభూషణసహితంబుగా జగన్మోహనాకారంబుతోఁ గల్పించి, శశికాంతోపలాంతరాళశుకనాసికాముఖమంటపయాగశాలాద్యనేకమంటపప్రాకారంబులన్ గావించి యనంతరంబ:— ౫౭

క॥ స్యందనవిలసద్వినతా
నందనముఖవిమలవాహనంబుల నెల్లన్
సుందరముగఁ గల్పించి య
మందానందంబు నృపతి మదిలో నొందెన్. ౫౮

కం॥ కార్తాంతికవర్యుల నుసు
హూర్తం బడుగంగ వార లుత్సాహముతో
నార్తజనవ్రాతావన!
కీర్తిమహోదార! యనుచుఁ గీర్తించి రనన్ ౫౯

కం॥ పంచకరహితం బై, గ్రహ
సంచయము త్రికోణకేంద్రసంయుక్తం బై,
ప్రాంచద్వృషలగ్నంబున
నెంచఁగ రవి పదునొకండునింటఁ జెలంగన్ ౬౦

కం॥ అంచితతిథివారర్క్షా
దంచద్యోగకరణములు నలరుచు నుండెన్
బంచాంగశుద్ధిగా నొక
మంచిముహూర్తంబు గలదు మనుజాధీశా! ౬౧

తే॥గీ॥ విన్నవించెద మాలగ్న మున్నఁ జనిన
ఘనతరం బగుశిశిరర్తువునఁ జెలంగు
మాఘశుద్ధత్రయోదశీమందవార
మమితయోగ్యంబు నైయున్న దనిన నృపతి. ౬౨

ఉ॥ బంగరుకాగిదంబుల నృపాలకజాలముపేర "నిస్తులా
భంగశతాంగదంతిభటవాజిసమన్వితు లౌచు మీరు సా
రంగవరప్రదాయియభిరామవివాహమహోత్సవంబుఁ జూ
డం గడువేడ్కతోడుతఁ దటాలున రం" డని వ్రాసి పంపినన్ ౬౩

కం॥ తెరుమున నిడుకొని మదిలోఁ
బరమానందంబు నొంది పార్థివనివహం
బురుతరసత్వరగతితోఁ
గరితురగపదాతిరథనికాయాన్వితులై, ౬౪

ఉ॥ సింధురబృంహితంబులు, విశేషరథాంగరవంబు; లుల్లస
త్సైంధవహేషితంబులు, పదాతిజనోన్నతసింహనాదముల్,
బంధురమై చెలంగ నతిభాసురలీలల వచ్చి రందఱున్
గంధర్వసైంధవాదిసుర కాండము విస్మయ మంది చూడఁగన్ ౬౫

వ॥ అప్పుడు. ౬౬

కం॥ ఋత్విగ్గణసంఘముగను
నాత్వరితచణబుధులఁ బిల్చి క్ష్మాపతివరుఁడున్
సత్వరమున ధీసంప
న్నత్వంబున సంకురార్పణముఁ జేయించెన్ ౬౭

మ॥ మఱునాఁ డుష్ణగభస్తి పూర్వనగరాజన్మౌళిఁ బ్రవేశింపఁగా
వరసాధ్యాజపహోమకృత్యముల నిర్వర్తించి భూదేవతల్
పరమోత్సాహముతో ఖగేశ్వరునిరూపం బంబరంబందు సుం
దర మొప్పన్ లిఖియించి చేసిరి మహోద్దామధ్వజారోహమున్ ౬౮

శా॥ భేరీతాడనపూర్వమాసిసిని భూభృద్భిన్మఖద్యోచర
ద్వారోపన్యాసము సేసి; రప్పుడు సురవ్రాతంబు భీతిల్లి "యీ
భేరీధ్వానము దేల పుట్టె" హరి దాఁ బేర్వేర దేవావళిన్
'రా ర మ్మం' చన హేతు వేమి? మనపై రానేమొ కా యంచనన్.
౬౯

కం॥ ఆ రేయి తెల్లవారిన
శ్రీరమణున కర్పితముగ క్షితిపతి విమల
స్ఫారాంచితషడ్రసయుత
సారాన్నం బిడియె నగ్రజన్ముల కెల్లన్ ౮౦

కం॥ ఆనాఁటి రాత్రి గడచిన
భానుం డుదయంబు నంద బాడబులను స
న్మానించి వారిఁ గనుఁగొని
మానవనాథుండు పలికె మంజులసరణిన్ ౮౧

ఉ॥ భూసురవర్యులార! వరభోజనమైరి వివాహలగ్న మీ
వాసరమందె యౌను గదా! వైళమ మీరలు నిత్యకృత్యముల్
చేసి సభక్తిచిత్తు లయి శీఘ్రముగా మఱి దేవపూజలున్
జేసుక పుష్కరాంచితవిశేషముహూర్తము దప్పకుండఁగాన్ ౮౨

కం॥ రమకున్ శ్రీమద్వేంకట
రమణునకును బరిణయంబు రాజిల్లెను వై
భవముఁ జూపక సుముహూర్తం
బు శుభలముగాఁ జూచి చేయుఁ డని యటమీఁదన్. ౮౩

మ॥ వినతానందనవాహనంబునయి నావిశ్వేశుఁ డైనట్టి శ్రీ
వనితానాథుని రామభూవిభుఁడు చెల్వం బొప్ప వెంచేయఁ జే
సిన నొప్పెన్; గనకాచలేంద్రవిలసచ్ఛృంగాగ్రమందున విచి
త్రనుఁ దాపిర్కను మౌనచందమున విభ్రాజత్ప్రభాభాంతి చేన్. ౮౪

మ॥ తిరువీదిన్ జనుచుండఁగా నప్పుడు సాధ్వీరత్నముల్ భక్తిచే
వరనీరాజనపాణిపద్మ లగుచున్ బ్రహ్లాదముల్ మీఱఁగా శ్రీ
హరిపైఁ బాడిరి మంగళారతులు సవ్యాజమోదమాకందపు
ష్పరసాస్వాదనతుందిలాళివిలసజ్ఝంకారనాదంబులన్ ౭౫

శా॥ మింటన్ జంటలు గట్టి దేవతలు స్వామిన్ జూచి సన్మోదులై వా
ల్గంటుల్ దంటగ వెంట నంటుకొని రాఁగా నిల్చి సద్భక్తితోఁ
గంటన్ జెప్పల నంటనీక ఖగరాట్స్కంధాగ్రసంయానుఁ డై
యుంటన్ జూచిరి కంటకాసురవిదారోదగ్రదోర్దండునిన్ ౭౬

సీ॥ నరకరక్షోరాజనిరసనంబును జేసి
ధరణిభారముఁ బాప నగుగునప్పుడు;
సురలకై మంథానధరణీధరోద్ధార
మును జేయఁ గృపతోడఁ జనినయప్పుడు
సాత్రాజితీశతపత్రనేత్రికి దేవ
భూజంబుఁ గొని రాను బోయినప్పుడు;
గర్వితదుర్వారపూర్వగీర్వాణాళి
నెల్ల హింసింపఁగా నేగినప్పుడు,

తే॥ గీ॥ పూర్వకథలను బత్రిరాట్సార్వభౌమ
వాహనాఽఽరూఢుఁ డయ్యె నవ్వనరుహాక్షుఁ
డనుచు వినుచుందు మెప్పు; డీదినమునందు
మనము గన్నులఁ జూచితి మనుచు జనులు. ౭౭

క॥ అతికుతుకాన్వితు లై శ్రీ
పతిపదపంకజయుగంబు భాసురభక్తిన్
దతమతియుతు లై సుగసం
తతిరీతిని దెప్ప లిడక తప్పక గాంచెన్. ౭౮

క॥ తిరువీదిన్ జని శ్రీహరి
తిరుగన్ జనుదేర భూమిదేవాన్వితుఁ డై
నరనాథుఁడు హితనరవర
పరివృతుఁ డై యెదురుకొనఁగ భాస్వద్భక్తిన్. ౭౯

మ॥ స్ఫురదష్టాపదదివ్యరత్నరుచులన్ భూమ్యంతరిక్షాంతర
స్ఫురితం బై తగుచల్వచప్పరమునన్ బాగొప్ప రాజన్యుఁ డిం
తురు నందంబుగ నుంచి వీథిఁ జనుచున్ దోరంపుఁబూనికి సమ్ముఖ
హరిఁ గన్గొంచు నదభ్రసంభ్రమము మీఱన్ సాష్టాంగ మొనరించెను. ౮౦

క॥ "మీ రెవ్వ? రిచ్చటికి రాఁ
గారణ మది యేమి? జలధికన్యామణితోఁ
దారినిఁ దిరువీదికిఁ జను;
దారిని నిలువక యె మీరు దలఁగుఁ" డటన్నన్ ౮౧

వ॥ భగవద్దాసు లిట్లనిరి. ౮౨

మ॥ తలఁగంగా నిటు వచ్చినార మొ? సుధాధామానుజాతాంబుజో
ద్వేలసన్నేత్రినిఁ బెండ్లి యాడుటకు నై వేంచేసినాఁ డంజనా
చలశృంగాగ్రగుహావిహారుఁడు గసచ్చక్రాబ్జగోర్ధాముఁడున్
జలజారాతిహితేక్షణుండు; త్రిజగత్స్వామిన్ దగన్ గాంచుఁడీ. ౮౩

ఉ॥ చూచినవారిపుణ్యమును జూచెద నుం చనువారిభాగ్యముల్
జూచినవారిరూపములు జూచినవారలకీర్తిసంపదల్
లోచనకర్ణగోచరములో వను లజ్జభయంబులు నాగ
ల్లోచనమున్ ప్రపంచకశతాలోచనుఁ డైన నుతింప శక్తులే; ౧౪

కం॥ అది గనుక మీరు శ్రీహరి
పదములసన్నిధికి వచ్చి భాసురభక్తిన్
విదితముగ మ్రొక్కి నిలిచిన
సదయుం డై నచ్చు; నేమిసంశయ మనినన్ ౧౫

వ॥ రమాదేవిభక్తవరు లిట్లనిరి. ౧౬

తే॥ గీ॥ కానలసి యున్న నాచిన్నికన్నెకడకు
వారె వత్తురు; మే మేల వత్తు మచటి?
కెపుడు లక్ష్మినిఁ జూతు మం చెదిరిచూచు
చుండి జా గేల? పిలుచుక రండు పొండు. ౧౭

కం॥ అనినంతన వారేటికిఁ
జనివడి వచ్చెదరు పెండ్లిప్రాయపుపడుచై
నను మీరె యెత్తుకొని మా
వనితోదరునకడకు నపుడు వచ్చెద రనుచున్ ౧౮

తే॥ గీ॥ ఉభయవాదులు నీరీతి నొకరి కొకరు
వేడుకకుసయి మాటల నాడికొనుచు
సమితసంతోషచిత్తులై యలరుచుండ
వేళఁ బలికిరి సిద్ధాంతవేదు లిట్లు ౧౯

తే॥ గీ॥ లగ్న మొకరెండుగడియ లాలస్య మైన
లేదు; మాటలఁ బ్రొద్దు నీలీలఁ జెలుప
వలదు; రామనృపాలకవరుని బూజ
సేసి తోడుక పోదము శీఘ్ర మనిన.

చ॥ పరిమళ మొప్పుగంధపొడి పాణితలంబునఁ బూని [illegible]
సరసిజపాణి మేన జనసంఘము సల్పెను; రామభూవరుం
డురుతర కాంచనాంచితమహోజ్జ్వలరాంకవ మొప్పఁ గేశవుక్
మురజముఖాదివాద్యములు మ్రోయఁగఁ దోడుక వచ్చి వేడుకన్ ౬౧

మ॥ ఘనవాహోపలవేదికన్ వెలుఁగుచోక్కం బైనజాబిల్లి ఱా
లను నిర్మించిన పెండ్లిపీఁటలను శ్రీలక్ష్మీహృషీకేశులన్
వినయం బొప్పఁగఁ బాంచరాత్రవిధులన్ వేంచేయఁగాఁ జేసి ర
త్నపీనాంబర యుగ్మ మిచ్చి మధుపర్కంబుల్ సమర్పించియున్ ౬౨

కం॥ రంగన్మణిగణఖచితా
భంగోత్తుంగైకభవ్యభర్మమయం బౌ
మంగళసూత్రము నలమే
ల్మంగకుఁ గట్టించి రఘుఁ డమందప్రీతిన్ ౬౩

తే॥ గీ॥ లలితలావణ్యముక్తాఫలంబులు దలఁ
బ్రాలు వోసినఁ గేశవపద్మపాణి
మూర్ధములఁ జూడ నొప్పెను, ముదముతోడ
సురలు మందారసుమవృష్టి గురిసి రనఁగ ౬౪

సీ॥ మంగళం బల మేలుమంగకు; మహితతు
రంగదభంగవిహంగునకును;
భృంగసన్నిభనీలశృంగారధమ్మిల్ల;
కంగజకోటిదివ్యాంగునకును;
కుందకోరకరదనేందువక్త్రికు, లస
త్సుందరక్షీరాబ్ధిమందిరునకు;
మందిరద్వీకచారవిందకు; భాసురా
మందనిర్జరబృందవందితునకు;
తే॥ గీ॥ ననుచు మంగళారాత్రిక లమితభక్తిఁ
గంఠనిర్జితవిలసితాకుంఠనాద
కలితకలకంఠు లై మహోత్కంఠ ఘనిటి
లలితకంఠులు వాడిరి యలఁత లేక ౯౫

కం॥ మఱునాఁ డుదయుఁడు నయినుని
శరణాంబును జొచ్చెఁ; నంత సంధ్యావేళన్
సరవగుఁ బాసంపముతోఁ
గరదీపసహస్రచయము ఘనముగ వెలుఁగన్ ౯౬

ఉ॥ అంబరచుంబిశేఖరకలశాగ్రవిరత్నసురత్నకాంతితో
నంబరరత్నదీధితుల నావలఁ ద్రోయఁగఁ జాలుసట్టెది
వ్యోమంబరజాలసంకలిత మై తనరారుప్రభాకాంతమందుఁ బీ
తాంబరధారి నిందిరను నందము నొందఁగఁ జేర్చి వేడుకన్ ౯౭

మ॥ తిరుగోపురమున్ జనుచుండఁగా నవ్వుడు విస్తీర్ణప్రభోదగుఁడై
యరుణుండున్ నిజనస్తన ప్తిరథుఁడై యభ్రావరోహుండు నై

ధరణీభాగమునన్ జరించు ననుచుండెం జొప్పు, భవ్యప్రభా
వరుగ్యక్తరమౌ ధామము జనవ్రాతంబు వీక్షింపఁగన్ ౯౮

తే॥ గీ॥ తిరుగి శ్రీహరి వేంచేయ నరపగుండు
ధరణీసురులకు మఱునాఁడు పరమభక్తి
నరసమృష్టాన్నములు పెట్టి, చనుధరణి
ధుం దరివివరమునకుఁ దరణి సనిన ౯౯

శా॥ సౌరక్షత్రానుజన్మ కేతనకినచ్చాబ్రభాకరస్వచ్ఛవి
స్ఫారాంశుచ్ఛట లష్టదిక్కులను నాచ్ఛాదింపఁగా నిండుగన్
సౌరధ్వానితరుక్మకుంభవిలసత్పంచద్విమౌ స్యందనం
బారోహింపఁగఁ జేసె నందిరను దైతేయధ్వంసినిన్ భక్తితోన్ ౧౦౦

ఆ॥ వె॥ స్యందనస్థుఁడైన చక్రిని సేవించు
జనులు భువినిఁ దిరిగి జన్మ మెత్తి;
రమృతపదముఁ గొందు; రానందమున నుందు;
రందు కేమి సందియం బటంచు. ౧౦౧

కం॥ దర్పకజననీజనకుల
కర్పించిరి సకలజనము లగణితభక్తిన్
గర్పూరారాత్రికలను
నేర్పునఁ గానుకలతోడ నిర్మలమతులై ౧౦౨

సీ॥ కంధిరాట్కన్యకాకలితవక్ష! పరాకు;
కర్బురసంహారకర! పరాకు;

పశుపతినుతదివ్యపాదపద్మ! పరాకు;
పన్నగారిధ్వజ! బహుపరాకు;
జఠరాంతరాలుఠజ్జలజజాండ! పరాకు;
స్మరశతకోటిసుందర! పరాకు;
పృషదశ్వభక్తభుక్ప్రపంచవర్గాళి! పరాకు;
సకలాఘవిషజాంగలిక! పరాకు;

తే॥ గీ॥ మిత్రశశినేత్ర! కర్పూరచిత్రనేత్ర!
పత్రిరాజస్యకంఖాణ! వృత్రహరణ
నీలనిభగాత్ర! నీళాఽవనీకళత్ర!
బహుపరాకని మాగధుల్ ప్రస్తుతింప. ౧౦౩

సీ॥ రంభోర్వశీమేనకాఽంభోరుహాఽననాఽ
సమవారసతులు లాస్యములు సలుప;
నిత్యసూరిప్రపన్నత్యాగుణాఽఢ్యు లౌ
సద్వైష్ణవులు శ్రుతుల్ సదువుచుండ;
మణిగణోజ్జ్వలవిభూషణభూషితాంగు లై
తాత్త్వరు లగ్రభాగమునఁ జనఁగ;
భేర్యాదివాద్యగంభీరరావంబులు
కర్ణపేయముగ నాకసము ముట్ట;

తే॥ గీ॥ విమలకరదీపికాసహస్రములు సెలఁగ
రామధరణీశసహితు లై భూమిసురవ
రాఽదిసర్వజనంబులు మోదమునను
రథముతోఁ గూడి తిరువీది రమణఁ జనఁగ. ౧౦౪

తే॥ గీ॥ చక్రబాణంబు లలరెను "శక్రవైరి
చక్ర మీ రేయి ఘాయఁనీచక్ర మనియు
శుక్రనిర్గతకీలోగ్రచక్రిచక్ర
మమితచక్రంబు లై వచ్చె" ననుచుఁ బొగడ. ౧౦౫

కం॥ ఆకాశబాణములు సుర
లోకసమీపమున కెగసె; లోలాత్మకు లై
పాకద్విణ్ముఖవిబుధులు
చీకా కై "యింక నేమి సేయుదు?" మనఁగన్ ౧౦౬

తే॥ పిట్లగోవులు బాణముల్ బిరుసులు మొద
లైన వన్నియు లంక యుం చమరఁ జేసి
సూత్రపుత్రిక సంజీవపుత్రిరీతి
నొనరఁ గావించి చిత్రభానుని రగుల్ప. ౧౦౭

చ॥ మును దశకంఠపూర్వరము మోదముతోఁ బృషదశ్వసూతి! పెన్
గినుకఁ గృపీటయోనిశిఖఁ గీల్కొనఁ జేసినయట్లు వ్రేల్మిడిన్
ఘనబహుళస్ఫులింగములు గప్పుచుఁ బుత్రిక వచ్చి వత్తికిన్
గొనఁ దగిలించి పోవఁగ నకుంఠత నేర్చిన నొక్కఁ డప్టుసన్ ౧౦౮

మ॥ స్ఫురదుర్వీధరకందరంబులు హరిచ్ఛండాలశూర్పశ్రుతుల్
కరమున్ భేదిలఁ జేయుచప్పుడుల నాకాశస్థలిన్ గప్పి దు
స్తర మై తారలఁ దాకి రాలె ననుచందం బొప్ప నాశ్చర్యశ్రీన్
నరసందోహము సూచుచుండ నపు డానక్షత్రబాణావళుల్ ౧౦౯

తే॥ గీ॥ ఇవ్విధంబునఁ దిరువీది నేగి మఱల
నరుగుదేరఁగ మఱునాఁడు హరినిఁ దురగ
వాహనారూఢుఁ గావించి వైభవమునఁ
బాఱువేటకుఁ గాంతారపథముఁ బట్టి. ౧౧౦

చ॥ చని మృగయావినోదమును సల్పి నిశీథినివేళ వచ్చుచో
వనరుహపాణిసన్నిధినివాసుని శ్రీతిరుమంగయాళువా
రనియెడుచోరశేఖరుని నశ్వముమీఁదటఁ జేర్చి తస్కరుల్
సని హరిసర్వవస్తుచయసంగ్రహణంబును జేసి తెచ్చినన్ ౧౧౧

తే॥ గీ॥ చామరాదికభూషణజాల మెల్ల
సంగ్రహించుక చోరులు సనినఁ; జక్రి
లచ్చివాకిటిముందర వచ్చి నిల్చి
'తలుపుఁ దెరువు' మటంచును బలుకుటయును. ౧౧౨

సీ॥ "ఇందు రాఁ బని యేమి యీరేయి? మీ రెవ్వ?"
రన; "మీనరూపుఁ డీయనఘుఁ" డనిన;
"మీన మైన జలంబులోనె యుండు" నటన్నఁ;
"గచ్ఛపవేషుఁ డీఘనుఁ" డటన్నఁ;
"గచ్ఛపం బిలకిందఁ గాని యుండ" దటన్నఁ;
"గిరివర్ష్మధరుఁ డైనహరి" యటన్నఁ;
"గిరి విపినంబులోఁ దిరుగు" నంచన; "నర
హరి" యన; "హరి యైన నద్రిగుహనె;

తే॥ గీ॥ వామనుఁడు బిచ్చ మెత్తును; పరశురామ
యడవి కేగును; 'రా' జన నాకసమున;
హాలి మహిఁ దున్ను; బౌద్ధుఁ డసత్యమతవర్తి;
'కలికి' యన్నను జిలుకలకొలికి గాదె". ౧౧౩

తే॥ గీ॥ అనిన "మృగయావిహారి నై యలసినాఁడు
తలుపుఁ దెరువుఁడి; హరియె; మీతలఁపులోని
కోర్కె లీడేర్పు" నన నొక్క కువలయాక్షి
వాకి లెడలించి హరికి నివాళి యిచ్చె. ౧౧౪

కం॥ ఘనమణికాంచనసింహా-
సనమున వరపాంచరాత్రశాస్త్రజ్ఞులు శ్రీ
వనితను హరి నుపవేశన
మొనరిచి హారతుల నిచ్చి రుత్సాహముతోఁ ౧౧౫

తే॥ గీ॥ అంత మఱునాఁట నవభృథం బాచరించి
పుష్పయాగంబు రాతిరి పొసఁగ సల్పి
భూరిదక్షిణ లమితముల్ భూసురులకు
నొసఁగి భూపతి నిజకీర్తి నెసఁగఁ జేసె. ౧౧౬

కం॥ ప్రతివత్సర మిట్టులె శ్రీ
పతికల్యాణోత్సవంబు పార్థివవరుఁ డా
శ్రితవత్సలుండు భక్తిఁ
సతతము నొనరించుచుండు సంయమివర్యా! ౧౧౭

క॥ రామనృపాలునిసోదరి
'రామమ్మ' యటంచుఁ గలదు; రాజితకీర్తి
సోమాంబుజభూవిలస
ద్భామామృతహైమధరవితానముఁ దెగడున్   ౧౧౮

క॥ "అనసూయగుణగణంబుల
ననసూయయె యనఁగ వచ్చు; హరిపదయుగభ
క్తిని నల శబరియె సమ" యం
చనఁ దగురామమ్మతోడ సన్యులు సములే!   ౧౧౯

క॥ తమ్ముఁడగు రామభూవరు
సమ్మానిని చూచి పలికె "నమ్మకడుపునన్
నెమ్మిని మన ముదయించితి;
మిమ్మహి హరిసేవ నెసఁగితి వీవే.   ౧౨౦

ఉ॥ ఘనమగుకీర్తివెన్నెలలు గాయ బుధాళిచకోరపాళి నిన్
వినుతి యొనర్చుచుండఁగను వేమఱు నే విని సంతసించి నీ
వనిమిషనాథతో భవమహార్ణవ మీఁదెద నంచు నున్న దా
నను; హరిసేవ సేయుటకు నాకు నుపాయము సెప్పవే" యనన్ ౧౨౧

వ॥ అనిన రామభూపాలుండు.   ౧౨౨

క॥ "అక్కా! కేశవసేవకు
మిక్కిలి నిఁక నేమి గలదు? మే లగు మతి నీ
విక్కడ హరిసన్నిధిలో
నొక్క మహాగోపురంబు నొనరింపు" మనన్   ౧౨౩

కం॥ శిల్పివరేణ్యుల నప్పుడె
పిల్పించి మహోజ్జ్వలైకపృథుతరఘనరా
ట్కల్పమహాద్వారంబునఁ
గల్పించెను గోపురంబు ఘనతరభక్తిన్ ౧౭౮

సీ॥ "ఆధారరహిత మీయమరాలయ" మటంచు
ధాత వెట్టినపోటిస్తంభ మనఁగ;
"స్వామి నీక్షించఁగాఁ బ్రేమతో నేతెంచి
యలర నిల్చినహిమాచల" మనంగ;
"నమరాశనఘటంబు సమసి జల్లున దిగ
జారెడిఘనసుధాధార" యనఁగ;
"మురహరుభక్తాళిఁ బ్రోవంగ నిడినని
శ్రేయసాయతసనిశ్రేణి" యనఁగ,

తే॥ గీ॥ శుభ్రతానిర్జితోజ్జ్వలాదభ్రశార
దాభ్రవిభ్రాజితాభ్రాపగాభ్రదంతి
శుభ్రవారిజమహితసితాభ్రదీప్తి
గలమహోదగ్రగోపురం బలరుచుండె ౧౭౯

వ॥ అది మరియును దరుణతరణికిరణవిభవవిభాసమానానసమానసాలభంజి
కాపుంజమంజులకరకంజకలితనీరాజనదీపికోజ్జృంభితశాతకుంభగంభీరశుం
భస్తంభవిరాజితంబును; సత్క్షుద్రహార్యక్షతరక్షుమృగఖగజగతీసుహావిచి
త్రవిచిత్రితాపత్రితిభాసమానపత్రితిమావితానఖచితబాహ్యైకదేశంబును;
వదనబింబప్రతిబింబకరవిమలతరముకురబింబస్థగితచతురాస్యాంతర్భిత్తి

కాప్రదేశంబును; దదుపరి సమస్తదిగంతరాళాంతరవికీర్యమాణహారిత
కాంతిచ్ఛటాసముదయసఫీతమరకతవ్రాతపరిచ్ఛన్నవలభిభాగంబును;
నిగనిగ్గాయమాననగారాతినీలోపలజాలరచితసలలితవాతాయనవితా
నంబును; సాంద్రశారదశరచ్చంద్రచంద్రికోపమానవజ్రోపలసంఘటితనిశ్రే
ణీశ్రేణీయుతంబును; సంతతనిరీక్షణజనితవిస్మయానందకందళితబృం
దారకబృందహృదయారవిందాభ్రంకషశిఖరప్రకాశితంబును; సంభృత
గదాదండసిగర్గళబాహార్గళశోభితజయవిజయపాలితబహిర్ద్వారోభయ
ప్రదేశంబును నైనయమ్మహాగోపురద్వారంబున శ్రీమదంజననగాగ్రరం
గస్థుండగు శ్రీమద్వేంకటరమణుండు శ్రీమదలమేల్మంగాఙ్గనాసహి
తంబుగా సకలజనబృందంబులన్ జూడ నిదోద్భవాధిపారూఢుండై
తిరువీదిని వేంచేయుటకు నిర్గమించుసమయంబున; విభీషణగుణమణిగణ
భూషణుం డగుభీషణుం డై నతూముకులపయఃపారావారరాకానిశాక
రుం డగు రామకృష్ణపాలుండు హస్తన్యస్తమంజులచామరప్రశస్తుం డై
పార్శ్వంబునం జనుచుండ; నందిబృందంబులు వందనంబులు సేయుచుండ;
వేత్రధరులు "వేత్రవతీభర్త! రతిస్వామి! బహుపరాకు! హెచ్చరిక!"
యని కైవారంబులు సేయుచు సందడించుమందిని ముందర నదల్చు
చుండ; వారవనితాజనంబులు దమ కిచ్చు మెచ్చులకునై యచ్చరమచ్చె
కంటులరీతి హెచ్చుగాఁ దమకు వచ్చినటుల విచ్చలవిడి నటించుచు,
యువజనంబుల నచ్చికబుచ్చికలు సేయుచుఁ, బురోభాగంబునఁ జను
చుండఁ; జరమభాగంబున నందసునందసనందనబృందారకాచార్యులం
బలె వేదపారాయణంబు సలుపుచు శ్రీవైష్ణవబృందంబులు సనుచుండఁ;
గవిసికరంబు విద్యోతమానగద్యపద్యవచనరచనాచాతుర్యంబులు నెఱ
పుచుండ; నారదతుంబురూపమానగాయకసముదయంబు తానమాన

విధానంబుల గానంబు సేయుచుండఁ; బురజననివహంబులు స్వకీయసతీ యుతంబుగా తెప్పలు విప్పక తప్పక చూచుచు గుంపులుగుంపులై నిలింపులసొంపు దీపింపఁ "దోరం బగుసమ్మహోద్యానగోపురంబుల నిర్మాణం బొనర్చినవా రెవ్వరో!" యనిన; "సకలనృపాలమౌళి యగురామ భూపాలుసహోదరియు, విబుధజనమందిరాళిందసుందరమందారాజరామ మ్మగురామమ్మ" యని యొకరి కొకరు చేతులన్ జూపుచు సని దెంచునపుడు; భేరీధాంధణధంధణాయమానబంధురనినదంబు సుధాంధకరిపరిపంథిరాజలోకంబు విని భయభ్రాంతచిత్తు లగుచు "శక్రయుతంబుగా నవక్రపరాక్రమంబున సక్రోధుం డై చక్రి మనమీఁదఁ జక్రప్రయోగంబు సేయం జనుదెంచెనో!" యని శంకాకలంకసంకలితమానసు లగుచుండ; లెక్క సేయ నెవ్వరికి శక్యంబు గానియమ్మహాసేవావైభవంబు, స్వర్ధామంబురీతి ఖచరాధిపపరివేష్టితంబు నై, గ్రహమండలంబుభాతి బుధశనైశ్చరయుక్తంబు నై, మానసకాసారంబుచెలువునఁ గవివచావైలక్షణ్యంబు నై, బదరికాశ్రమంబుచాడ్పున నరనారాయణప్రకాశితంబు నై, యయోధ్యానగరంబువోలె రామావనీపాలపరిపాలితంబు నై, నాగలోకంబువిధంబునఁ జక్రప్రకాశితంబు నై యుండె; నంత:— ౧౨౬

కం॥ గోపురవరమందిరఘన
గోపురకలశముల ముద్దుఁ గొనుచున్నవి; యా
గోపురశిఖరాగ్రము లవి
గో! పురమునఁ జెలఁగును; గనుఁగొను! మునితిలకా! ౧౨౭

క॥ అని యివ్విధమున నారద
మునిగణచంద్రుఁడు విశేషమోదయుతుం డై,
ఘనతర ఫణిగిరిని శంభుఁడు
వినిపించిన విస్మయమున విని చనె స్వేచ్ఛన్. ౧౨౮

ఫలశ్రుతి

సీ॥ ప్రాచీదిశాధీశ భాసురవిభవంబు,
స్వాహాసతీభర్తృసదృశశుచిత,
ధర్మరాజసమానధర్మగుణావాప్తి,
పుణ్యజనాధిపాగణ్యశౌర్యశ్రీ,
మంభోధిరాజన్యగంభీరభావంబు,
పృషదశ్వసంకాశపృథులబలము,
రాజరాజనిధానరాజమానధనంబు,
నార్యేశ్వరోజ్జ్వలాపార్యకీర్తి,

తే॥గీ॥ శ్రీమదలమేలుమంగాపరిణయ మిలను
వినినచదివినవ్రాసినజనుల కెల్ల
శ్రీనివాసుండు నిచ్చు విస్తీర్ణకరుణ
ననుచు సూతుఁడు శౌనకమునికిఁ జెప్పె. ౧౨౯

ఆశ్వాసాంతము

శా॥ సోమాఽప్తానుజకంఠలుంఠనశితేషుప్రాంచదస్తోకస
ద్ధామానర్ఘ్యమణీగణప్రథితదివ్యప్రాసనసందానితో
ద్దామజ్యోద్భవభూరిశబ్దభయభృత్త్రైలోక్యగర్వారాత్యహిత
స్తోమాంహోయుతహృత్సమూహసురరాట్సంతాప్యంఘ్రి
దివ్యాంబుజా! ౧౩౦

వనమయూరము.

అక్షరసృపోత్సుకకృపాహాస్త్రనగనేత్రా!
శిక్షితవిపక్షసరసీరుహనిభాత్రా!
వృక్షచరదక్షనత! శ్రీకలితగాత్రా!
ఋక్షవిభులక్షణసమీరితకటాత్రా! ౧౩౧

గద్యము

ఇది శ్రీరామచంద్రపదారవిందమకరందరసాస్వాదనతుంది
లేందిందిరాయమానమానసతామసవంశక్షీరపారావార
రాకాసుధాకరరామశాస్త్రిపాలసుపుత్రపవిత్రచరి
త్రాక్షీణాంధ్రగీర్వాణచణరామచంద్రావన్న
పాలవిరచితశ్రీమదలమేలుమంగా
పరిణయంబనుమహాప్రబం
ధంబునందుఁ జతుర్థాశ్వాసము
సర్వంబు సంపూర్ణంబు
ఓం

వాణీ ముద్రణాలయము, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్షిణ.)